


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 145 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : హైదరాబాద్ సోమవారం 6 ఏప్రిల్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 145 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : HYDERABAD MON 6 APRIL 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Hyderabad, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

# వందేళ్లు ఉండేలా.. హైకోర్టు నిర్మాణం

**అన్ని వర్గాల ప్రజలకు.. హైకోర్టు దేవాలయం లాంటిది: సీఎం రేవంత్**






- రాజేంద్రనగర్‌లో తెలంగాణ కొత్త హైకోర్టు... శంకుస్థాపన చేసిన సీజేఐ
- రాజేంద్రనగర్‌లో తెలంగాణ హైకోర్టు జోన్--2 భవనానికి శంకుస్థాపన
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేతుల మీదుగా కార్యక్రమం
- ప్రజాస్వామ్యానికి ప్రతీకగా కొత్త భవనం నిలుస్తుందన్న సీఎం రేవంత్
- 2027 డిసెంబర్ నాటికి నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యం

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జోన్-2 భవన నిర్మాణానికి రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో ఆదివారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హాజరయ్యారు. ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ అంకురార్పణ కార్యక్రమం తెలంగాణ చరిత్రలో ఒక ప్రత్యేకమైన రోజు అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ, ఒక కోర్టు సముదాయాన్ని నిర్మించడం అంటే కులమతాలకు అతీతంగా ప్రజల కోసం ఒక పవిత్ర స్థలాన్ని నిర్మించడమేనని అన్నారు. "ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరులకు చివరి ఆశ, నమ్మకం న్యాయస్థానమే. అటువంటి న్యాయస్థానాన్ని నిర్మించే అవకాశం మా ప్రభుత్వానికి రావడం

- మిగతా2లో




## నాదర్‌గుల్ భూములు.. రేవంత్ అధికారంలోకి వచ్చాకే కబ్జాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక దళితుల భూములను గద్దల్లా తన్నుకుపోతున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. రంగారెడ్డి జిల్లా నాదర్‌గుల్ భూముల స్కామ్‌లో ప్రభుత్వ పెద్దలు భాగస్వాములుగా ఉన్నారని ఆరోపించారు. ఈ భూ కుంభకోణం విలువ సుమారు రూ.7 వేల కోట్లు ఉంటుందని చెప్పారు."వైఎస్ డిక్లేర్ చేసిన ప్రభుత్వ భూములను కేసీఆర్ కాపాడితే.. రేవంత్‌రెడ్డి భక్షిస్తున్నారు. ఈ వివాదాస్పద భూమిని బీఆర్ఎస్ ప్రభుత్వం నిషేధిత జాబితాలో పెట్టింది. మా ప్రభుత్వ నిర్ణయాన్ని హైకోర్టు కూడా సమర్థించింది. ప్రస్తుతం భూభారతిలోనూ ప్రభుత్వ భూములుగానే చూపిస్తోంది. వీటిని కేసీఆర్ హయాంలో ఎవరూ కబ్జా చేయలేదు. రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే కబ్జాలు మొదలయ్యాయి.నాదర్‌గుల్ భూములను కాపాడేందుకు హైడ్రా ఎందుకు రావట్లేదు? లింగమయ్య గుట్ట సహా దాదాపు 100 ఎకరాల్లో గుట్టలు ఉన్నాయి.

- మిగతా2లో




## ఫుట్‌బాల్‌కు కేరాఫ్ హైదరాబాద్ ..

**16 మెడల్స్ సాధించిన చరిత్ర మనది**

**హైదరాబాద్ పెన్ పవర్:**ఒకప్పుడు ఫుట్ బాల్ కు హైదరాబాద్ సెంటర్ గా ఉండేదన్నారు సీఎం రేవంత్ రెడ్డి. 1950 నుంచి 1970 మధ్య కాలంలో హైదరాబాద్ పోలీస్ టీమ్ ఏకంగా 16 మెడల్స్ సాధించిందని ఆయన కొనియాడారు. దేశానికి ఎంతో మంది అగ్రశ్రేణి ప్లేయర్లను అందించిన ఘనత మన నగరానిదేనని స్పష్టం చేశారు. హైదరాబాద్ వేదికగా జరిగిన ఆలిండియా పోలీస్ ఫుట్ బాల్ పోటీలు ముగిశాయి. గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ఈ ముగింపు వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. కాసేపు పోలీసులతో కలిసి ఫుట్ బాల్ ఆడారు . ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. 34 టీమ్స్ పాల్గొన్న ఈ మెగా టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన పోలీస్ శాఖను అభినందిస్తూ,

- మిగతా2లో

## బీఆర్ఎస్‌లోకి వెళ్లే ప్రసక్తే లేదు..

**పిచ్చి ప్రచారాలు మానుకోండి: ఈటల**

**హైదరాబాద్ పెన్ పవర్:** మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. శామీర్‌పేటలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "ఎలాంటి తప్పు చేయకున్నా మెడలు పట్టి బయటకు గెంటేసిన బీఆర్ఎస్ పార్టీలోకి మళ్లీ వెళ్తున్నానని పిచ్చి ప్రచారాలు చేస్తున్న వారికి చెబుతున్నా.. పార్టీలు మారే పరిస్థితి లేదు. పార్టీలు మారడం దుస్తులు మార్చినంత సులభం కాదు.

- మిగతా2లో



## ఫేస్‌బుక్‌లో వలపు వల.. రూ.2.36 కోట్లు కొల్లగొట్టిన కిలాడీ

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ నగరంలోని ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, సైబర్ నేరగాళ్ల మాయాజాలంలో చిక్కుకుని ఏకంగా రూ. 2.36 కోట్లు పోగొట్టుకున్న ఉదంతం వెలుగులోకి వచ్చింది. సైబర్ క్రైమ్ పోలీసుల వివరాల ప్రకారం.. గతేడాది ఆగస్టులో 'కోరా' అనే పేరుతో ఫేస్‌బుక్‌లో పరిచయమైన ఒక గుర్తుతెలియని మహిళ, తాను సింగపూర్‌కు చెందిన వ్యక్తినని, ప్రస్తుతం ముంబయిలో పని చేస్తున్నానని సాఫ్ట్వేర్ వీరభద్రరావుతో స్నేహం కలిపింది.

- మిగతా2లో






## బాసరకు మహర్దశ...

**రూ.225 కోట్లతో జ్ఞాన సరస్వతి ఆలయ పునరుద్ధరణ**

- సోమవారం భూమిపూజ చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- శృంగేరి పీఠాధిపతుల ఆమోదంతో సిద్ధమైన మాస్టర్ ప్లాన్
- ప్రస్తుత విస్తీర్ణం కన్నా మూడు రెట్లు పెరగనున్న ఆలయ ప్రాంగణం
- వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు సౌకర్యాల కల్పనే లక్ష్యం

**హైదరాబాద్ పెన్ పవర్:**దక్షిణ భారతదేశంలో ఏకైక జ్ఞాన సరస్వతి ఆలయంగా ప్రసిద్ధి చెందిన బాసర క్షేత్రం కొత్త శోభను సంతరించుకోనుంది. వేల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ పుణ్యక్షేత్రం పునఃనిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం రూ.225 కోట్లు కేటాయించింది. ఈ బృహత్తర ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం నాడు భూమి పూజ చేసి పనులను లాంఛనంగా ప్రారంభించనున్నారు. శృంగేరి పీఠాధిపతుల మార్గదర్శకత్వంలో, ఆగమశాస్త్ర నియమాలకు అనుగుణంగా ఆలయ పునరుద్ధరణ పనులు చేపట్టనున్నారు.

**శృంగేరి పీఠం మార్గదర్శకత్వంలో పనులు**


వేదవ్యాస మహర్షి స్వయంగా ఇసుకతో సరస్వతి, లక్ష్మి, కాళి అమ్మవార్ల మూర్తులను ప్రతిష్ఠించారని స్థలపురాణం చెబుతోంది. ఇంతటి

- మిగతా2లో

## హర్మూజ్ జలసంధి తెరవకపోతే

**పవర్ ప్లాంట్ డే, బ్రిడ్జ్ డే రెండూ ఒకేసారి చూస్తారు**

## ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్




- హర్మూజ్ జలసంధిపై ఇరాన్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక
- తీవ్ర పరిణామాలు తప్పవంటూ సోషల్ మీడియాలో పోస్ట్
- మరో శాశ్వత యుద్ధంలోకి వెళుతున్నామని గవర్నర్ వెస్ మూర్ ఆందోళన
- ఈ యుద్ధానికి నైతిక సమర్థన లేదన్న ఆర్చ్‌బిషప్ తిమోతి బ్రోగ్లియో
- ట్రంప్ వైఖరిపై అమెరికాలో పెరుగుతున్న వ్యతిరేక స్వరాలు

- మిగతా2లో

## దేశంలోనే సక్సెస్‌ఫుల్ స్టార్టప్ స్టేట్ తెలంగాణ

**హైదరాబాద్ పెన్ పవర్:** స్వతంత్ర భారతదేశంలో అత్యంత విజయవంతమైన స్టార్టప్ స్టేట్ తెలంగాణ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అమెరికా న్యూయార్క్ నగరంలోని ప్రతిష్టాత్మక కొలంబియా బిజినెస్ స్కూల్‌లో నిర్వహించిన 21వ వార్షిక ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్‌కు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పారిశ్రామికవేత్తలు, అంతర్జాతీయ ఇన్వెస్టర్లను ఉద్దేశించి

- మిగతా2లో




## అమెరికా రెస్క్యూ ఆపరేషన్ విఫలం చేశాం... ఓ విమానం, రెండు హెలికాప్టర్లను కూల్చేశాం



- తమ గడ్డపై అమెరికా రెస్క్యూ ఆపరేషన్‌ను విఫలం చేశామన్న ఇరాన్
- ఒక రవాణా విమానం, రెండు హెలికాప్టర్లను కూల్చివేసినట్లు ప్రకటన
- ఈ ఆపరేషన్‌లో ఐదుగురు మరణించినట్లు వెల్లడించిన ఇరాన్ మీడియా
- తప్పిపోయిన పైలట్‌ను విజయవంతంగా రక్షించామన్న అమెరికా

పెన్ పవర్ డెస్క్:తమ భూభాగంలో అమెరికా చేపట్టిన ఓ రెస్క్యూ ఆపరేషన్‌ను విఫలం చేశామని ఇరాన్ ప్రకటించింది. ఈ ఆపరేషన్ సందర్భంగా ఒక సీ-130 రవాణా విమానంతో

- మిగతా2లో

## ఏపీలోని 5 గ్రామాలను తెలంగాణలో కలపండి...

**అమిత్ షాకు మంత్రి తుమ్మల లేఖ**

- భద్రాచలం సమీపంలోని 5 గ్రామాలను తెలంగాణలో కలపాలని వినతి
- పాలనా సౌలభ్యం, గిరిజనుల సమస్యల పరిష్కారానికి ఈ నిర్ణయం అవసరం
- ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే విలీనం బిల్లు పెట్టాలని అభ్యర్థన

- మిగతా2లో



## ఈసారి సరిహద్దుల్లో కాదు.. నేరుగా కోల్‌కతాపైనే అటాక్ చేస్తం

పెన్ పవర్ డెస్క్:ఇస్లామాబాద్: ఇండియాపై నిత్యం విషం చిమ్మే పాకిస్థాన్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ మరోసారి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఈసారి భారత్ తమపై ఏదైనా దాడి చేస్తే

- మిగతా2లో



## ఎడిటర్ వ్యూ

# కుడితిలో పడ్డ ఎలుక ట్రంప్ .. అగ్రరాజ్యమా.. హతవిధీ

ఇరాన్ పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన యుద్ధం ముహూర్తం బాగాలేనట్లుంది. అగ్రరాజ్యమని చెప్పుకునే అమెరికాకు చిన్న దేశమైన ఇరాన్ ను కట్టడి చేసేందుకు ఆరు వారాల సమయం పట్టింది. ఒకవైపు రష్యా కూడా సంవత్సరాల తరబడి ఉక్రెయిన్ పై యుద్ధం కొనసాగిస్తూ ఎంతో నష్టాన్ని చవి చూసింది. ఇప్పుడు ట్రంప్ పరిస్థితి కూడా కుడితిలో పడ్డ ఎలుకలా తయారైంది. యుద్ధం కొనసాగించలేరు. అలాగని ముగించలేరు. ఎందుకంటే ఎక్కువ కాలం యుద్ధాన్ని కొనసాగిస్తే అమెరికాకు భారీ ఆర్థిక నష్టం చేకూరుతుంది.

**సూపర్ పవర్ స్టేటస్ కే మోసం...**

అదే యుద్ధాన్ని ఆపేస్తే దీర్ఘకాలిక ప్రతిపాదికన నష్టం చేకూరుతుంది. సూపర్ పవర్ అనే స్టేటస్ పోతుంది. ఇప్పటికే అగ్రరాజ్యం అంటే అలుసు ఏర్పడింది. ఇప్పటి వరకూ గుప్పెట మూసి ఉన్నట్లున్న పెద్దన్న పరిస్థితి ఇప్పుడు ఓపెన్ అయింది. పెట్రో కొనుగోలు డాలర్ మార్గంలో కాకుండా ఇతర కరెన్సీ ల ద్వారా మొదలయితే దేశం దివాళా తీసే ప్రమాదం ఏర్పడింది. ఇరాన్ అగ్ర నాయకత్వాన్ని మట్టుబెడితే బలహీన పడి లొంగిపోతుందని, ప్రజల్లో తిరుగుబాటు వస్తుందని భావించాడు. కానీ సీన్ రివర్స్ అయింది. నలభై మంది ఇరాన్ అగ్రనేతలను చంపేసినా ఆ దేశం మాత్రం తగ్గడం లేదు. పైగా ఎదురు దాడి చేస్తుంది.

**ట్రంప్ నకు వ్యతిరేకంగా...**

దీంతో ట్రంప్ అటు యుద్ధాన్ని ఆపలేక.. ఇటు కొనసాగించలేక అల్లాడిపోతున్నాడు. మరొకవైపు అమెరికాలో యుద్ధానికి వ్యతిరేకంగా పెద్దయెత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. అమెరికాలో అన్ని ధరలు పెరిగిపోయాయి. ఆర్థికంగా జనం ఇబ్బందులు పడుతున్నారు. ట్రంప్ తగ్గాలనుకున్నా ఇప్పుడు ఆయన చేతుల్లో లేకుండా పోయింది. పెట్రోలు నుంచి అన్ని ధరలు పెరిగిపోవడంతో ప్రజలు ట్రంప్ నాయకత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇరాన్ గల్ఫ్ దేశాలలోని అమెరికన్ స్థావరాలను నాశనం చేస్తోంది .ఇరాన్ లో తిరుగుబాటు వస్తుంది అనుకొంటే అది కాస్త అమెరికా లో వచ్చింది . కోటి మంది దాక ట్రంప్ విధానాలను వ్యతిరేకిస్తూ రోడ్ల పైకి వచ్చారు .

**మిత్ర దేశాలను కూడా తూలనాడుతూ...**

ట్రంప్ తన విశ్వరూపాన్ని ప్రదర్శిస్తున్నాడు. అన్ని దేశాలపై మండిపడుతున్నాడు. ఎన్నో ఏళ్లుగా అమెరికా సింహంపై స్వారీ చేస్తుంది. సింహం నుంచి కిందకు దిగితే అది చంపేస్తుంది.మేక్ అమెరికా గ్రేట్ అగైన్ .. అనేది ట్రంప్ నినాదం. ఆ నినాదం లోనే ఇప్పుడు అమెరికా పరిస్థితి బాగాలేదు అని ధ్వనిస్తుంది . ఏ అమెరికన్ల కోసం ట్రంప్ ఇవన్నీ చేస్తున్నాడో.. వారే ఆతని పై తిరుగుబాటు చెయ్యడం విశేషం. ఇరాన్ లో నేల యుద్ధం చేయడమంటే పద్మ వ్యూహం లోకి వెళ్లడమే .ఆ ప్రయత్నం చేయబోయి వెనక్కు తగ్గాడు. అందుకే హోర్ముజ్ జలసంధిని తెరిపించడం తన పని కాదు .. మీరే చేసుకోండి అని నాటో దేశాలకు చెప్పేశాడు .మిత్ర రాజ్యాలయిన నాటో దేశాలను దూరం చేసుకొన్నాడు. రెండు రోజుల్లో ఏం జరగనుందో... ఊహించుకోవడానికే కష్టంగా మారింది.

## ఈసారి సరిహద్దుల్లో కాదు.. నేరుగా కోల్‌కతాపైనే అటాక్ చేస్తం

- మొదటి పేజి తరువాయి

తమ ప్రతిస్పందన సరిహద్దుల వరకే పరిమితం కాదని.. ఇండియా లోపలికి చొచ్చుకెళ్లి మరీ అటాక్స్ చేస్తామని ప్రగల్భాలు పలికారు. ఇండియా ఏదైనా దుందుడుకు చర్యలకు పాల్పడితే ఈసారి తమ టారట?గ్ట్ కోల్?కతా అవుతుందని మతిలేని మాట్లాడారు. భారతీయుల ఇళ్లలోకి చొరబడి చంపేస్తామని బలుపు కూతలు కూశాడు. ఆర్ఎస్ఎస్ క్యాంప్ లను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తామని హెచ్చరించాడు.

భారత నిర్బంధలో ఉన్న పాకిస్థానీయులతో ఒక 'ఫాల్స్ ఫ్లాగ్' కుట్రకు ఇండియా ప్లాన్ చేస్తోందని నిరాధార ఆరోపణలు చేశాడు. సొంత దేశంలో వారే దాడి చేసుకుని ఆ నిందను ఉగ్రవాదంపై మోపుతారని ఆరోపించాడు. ఖవాజా వ్యాఖ్యలపై ఇండియన్స్ భగ్గుమంటున్నారు. ఇండియాపై దాడి తర్వాత ముందు మీ దేశ ప్రజలకు మూడు పూటలా కడుపు నిండా అన్నం పెట్టడంటూ చురకలంటిస్తున్నారు. మంత్రలకు సరిగ్గా జీతాలు ఇవ్వలేని వారు కూడా యుద్ధాలు చేస్తామంటూ బీరాలు పలుకుతున్నారని సెటైర్లు వేస్తున్నారు. భారత్ చేతిలో ఇప్పటికే ఎన్నోసార్లు చావు దెబ్బతిన్న పాకిస్తాన్?కు బుద్ధి రావడం లేదంటూ విమర్శిస్తున్నారు. ఖవాజా కామెంట్స్ కేవలం వారిలోని భయం, నిస్సహాయతను సూచిస్తోంది. ప్రస్తుతం ఆ దేశం పశ్చిమ సరిహద్దులో ఆఫ్ఘన్ తాలిబన్లతో యుద్ధం చేస్తోంది. దేశంలోనే బలూచిస్థాన్, పంజాబ్, పాక్ ఆక్రమిత కాశ్మీర్లో ప్రజల తిరుగుబాటు తీవ్రస్థాయిలో ఉంది. వీటిని అదుపు చేయలేక, ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కలేక.. ప్రజల దృష్టిని మళ్లించడానికి ఇండియాను బూచిగా చూపిస్తోంది. ఏ దేశమైనా యుద్ధం చేయాలంటే గుండె ధైర్యంతో పాటు ఖజానాలో డబ్బు కూడా ఉండాలి. మరీ ప్రస్తుతం పాకిస్థాన్ సిట్యూవేషన్ చూస్తే కనీసం తన దేశంలోని మంత్రులకే జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉండి భారీ యుద్ధాన్ని ఎలా కొనసాగిస్తుందన్నదే అతిపెద్ద ప్రశ్న.

# ఫుట్‌బాల్‌కు కేరాఫ్ హైదరాబాద్ ..

- మొదటి పేజి తరువాయి

క్రీడాకారులందరికీ తన శుభాకాంక్షలు తెలియజేశారు. తాను ముఖ్యమంత్రి అయిన తర్వాత క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నానని చెప్పారు రేవంత్. ఇందులో భాగంగానే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఒలింపిక్స్‌లో మన దేశం మరిన్ని బంగారు పతకాలు సాధించాల్సిన అవసరం ఉందని ఆయన ఆకాంక్షించారు. ప్రస్తుతం యువత పబ్ కల్చర్, డ్రగ్స్, సైబర్ నేరాల బారిన పడటంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా దేశభక్తికి నిలయమైన పంజాబ్ వంటి రాష్ట్రాల్లో కూడా డ్రగ్స్ కేసులు పెరగడం విచారకరమన్నారు. డ్రగ్స్ మహమ్మారిని అరికట్టి దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత పోలీసులపై, యువతపై ఉందన్నారు.ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీని హైదరాబాద్ తీసుకురావడం ద్వారా పేద విద్యార్థులకు కూడా ఆయనతో ఆడే అరుదైన అవకాశాన్ని తమ ప్రభుత్వం కల్పించిందని సీఎం చెప్పారు. క్రీడల్లో రాణించే వారికి అండగా ఉంటామన్న రేవంత్.... నిఖత్ జరీన్, మహ్మద్ సిరాజ్ వంటి క్రీడాకారులకు గ్రూప్-1 ఉద్యోగాలు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు.

# వందేళ్లు ఉండేలా.. హైకోర్టు నిర్మాణం

- మొదటి పేజి తరువాయి

అదృష్టంగా భావిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు.ఈ కొత్త హైకోర్టు భవనం ప్రజాస్వామ్యానికి ఒక ప్రతీకగా నిలుస్తుందని, న్యాయం కోసం వచ్చే పేదలు, బలహీనులకు భరోసా ఇస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. 2027 డిసెంబర్ నాటికి ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సీఎం స్పష్టం చేశారు.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అలోక్ ఆరాధే, జస్టిస్ ఎస్.వి. భట్టి, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ పి.ఎస్. నరసింహ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఫేస్‌బుక్‌లో వలపు వల.. రూ.2.36 కోట్లు కొల్లగొట్టిన కిలాడీ

- మొదటి పేజి తరువాయి

వీరిద్దరి మధ్య కొద్దిరోజుల పాటు చాటింగ్ చనువు పెరిగిన తర్వాత, ఆమె తన వ్యక్తిగత వివరాలను పంచుకుంటూ ప్రస్తుతం తన తల్లి, సవతి తండ్రితో కలిసి హైదరాబాద్‌లోనే ఉంటున్నట్లు నకిలీ కథ అల్లింది. ఈ క్రమంలో వీరభద్రరావును 'ఫేస్‌బుక్ స్టోర్' అనే ఒక గ్రూప్‌లో యాడ్ చేసి, అందులో తన స్నేహితులంతా పెట్టుబడులు పెట్టి భారీగా లాభాలు గడిస్తున్నారని ఆశ చూపింది. తొలుత ఆయన నిరాకరించినప్పటికీ, నిరంతర లాభాల ఆశ చూపడంతో చివరికి పెట్టుబడి పెట్టేందుకు అంగీకరించాడు.నిందితురాలు తన ఫేస్‌బుక్ స్టోరీ అంటూ ఒక ఇ్రాఖ ఫైల్‌ను పంపింది. సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అయినప్పటికీ, నమ్మకంతో ఆ ఫైల్‌ను డౌన్‌లోడ్ చేయగానే అచ్చం ఫేస్‌బుక్ తరహాలోనే ఉండే ఒక నకిలీ ట్రేడింగ్ యాప్ ఆయన ఫోన్‌లో ఇన్‌స్టాల్ అయ్యింది. దీనికి తోడు, జర్మనీకి చెందిన 'బెల్లా' అనే మరో మహిళా స్నేహితురాలిని పరిచయం చేసి, ఆమె సలహాల మేరకు వ్యాపారం చేయాలని సూచించింది. ఆ నకిలీ యాప్‌లో వస్తువులను కొనుగోలు చేస్తూ, తిరిగి విక్రయిస్తే లాభాలు వస్తాయని నమ్మబలికారు. ఈ క్రమంలో గతేడాది సెప్టెంబర్ 1 నుండి డిసెంబర్ 12 మధ్య కాలంలో బాధితుడు పలు విడతలుగా క్రిప్టో వాలెట్ ద్వారా మొత్తం రూ. 2.36 కోట్లను బదిలీ చేశాడు. ఆ యాప్‌లో లాభాలు వస్తున్నట్లు డిజిటల్ అంకెల్లో చూపించినప్పటికీ, అసలు సొమ్ము విత్‌డ్రా అవలేదు. నిందితురాలు ఎంతకీ ఫోన్ ఎత్తకపోవడంతో చివరికి తాను మోసపోయానని గ్రహించిన వీరభద్రరావు సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా, ఈ సొమ్ము ఇప్పటికే వివిధ విదేశీ ఖాతాలకు, క్రిప్టో కరెన్సీ రూపంలోకి మారిపోయినట్లు ప్రాథమికంగా గుర్తించారు. సాఫ్ట్‌వేర్ రంగంలో అత్యున్నత స్థాయిలో ఉండి కూడా ఇలాంటి ప్రాథమిక సైబర్ మోసాలకు గురవ్వడం అందరినీ షాక్ గురి చేస్తోంది. సోషల్ మీడియాలో వచ్చే గుర్తుతెలియని వ్యక్తుల 'ఫ్రెండ్ రిక్వెస్ట్‌ల' పట్ల, ముఖ్యంగా విదేశీ పేర్లతో వచ్చే పరిచయాల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని సైబర్ పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# దేశంలోనే సక్సెస్‌ఫుల్ స్టార్టప్ స్టేట్ తెలంగాణ

- మొదటి పేజి తరువాయి

తెలంగాణ సాధించిన అద్భుత ప్రగతిని వివరించారు. కేసీఆర్ నాయకత్వంలో పరిపాలన, ఆవిష్కరణలు, ఆర్థిక వృద్ధిలో దేశానికే దిక్సూచిగా నిలిచిందన్నారు. తెలంగాణ ప్రస్థానం అంటే ఆత్మగౌరవం, ఆకాంక్ష, పురోగతికి నిదర్శనమన్నారు. తాము అవకాశాల కోసం ఎదురుచూడలేదని.. వాటిని అందిపుచ్చుకునేందుకు అద్భుతమైన పాలసీలను తయారు చేశామని తెలిపారు. తద్వారా పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని కలిగించి వృద్ధిని సాధించామని పేర్కొన్నారు. 2027లో భారత్ 80వ స్వాతంత్ర్య దినోత్సవానికి సిద్ధమవుతున్న వేళ, కేవలం పదేళ్లలోనే తెలంగాణ సాధించిన ఆర్థిక ప్రగతి గర్వకారణమని అన్నారు.రాష్ట్రాలే దేశాభివృద్ధికి ఇంజన్లు అన్న ప్రాథమిక విషయాన్ని కేంద్రం గుర్తించాలన్నారు. భారతదేశం 28 ఇంజిన్లు కలిగిన ఒక ఫార్ములా 1 రేసింగ్ కార్ లాంటిదన్నారు. 2014 నుండి 2023 మధ్య కాలంలో తెలంగాణ సాంకేతిక రంగం సాధించిన గణాంకాలను కేటీఆర్ వివరించారు. ఐటీ ఎగుమతులు రూ.57వేల కోట్ల నుండి రూ.2.72 లక్షల కోట్లకు పెరిగాయని.. ఐటీ ఉద్యోగాల సంఖ్య 3.23 లక్షల నుండి దాదాపు 10 లక్షలకు చేరుకున్నదని తెలిపారు. ప్రభుత్వ వేగవంతమైన నిర్ణయాలు, పటిష్టమైన ఎకో సిస్టమ్ కారణంగానే హైదరాబాద్ గ్లోబల్ ఐటీ దిగ్గజాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని చెప్పారు.

హైదరాబాద్‌లో అమెజాన్ ప్రపంచంలోనే అతిపెద్ద క్యాంపస్‌ను ఏర్పాటు చేసిందని, గూగుల్, ఆపిల్, మెటా, సేల్స్ ఫోర్స్, ఉబర్, మైక్రాన్ టెక్నాలజీ వంటి సంస్థలు తమ కీలక కార్యకలాపాలను ఇక్కడ నిర్వహిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఆవిష్కరణలకు చిరునామా తెలంగాణ మారిందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ పర్పస్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన 'కాళేశ్వరం' ద్వారా 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతోందని వివరించారు.

# బాసరకు మహర్దశ...రూ.225 కోట్లతో జ్ఞాన సరస్వతి ఆలయ పునరుద్ధరణ

- మొదటి పేజి తరువాయి

ప్రాశస్త్యం ఉన్న ఆలయ అభివృద్ధి పనులను అత్యంత శ్రద్ధతో చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. పునఃనిర్మాణ మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు ముందు అధికారులు శృంగేరి వెళ్లి పీఠాధిపతుల ఆశీస్సులు, అనుమతులు తీసుకున్నారు. గర్భాలయం, రాజగోపురం, మాడ వీధులు, కోనేరు వంటి నిర్మాణాలపై వారి సూచనలను స్వీకరించి, వాటికి అనుగుణంగా ప్రణాళికను ఖరారు చేశారు. సంప్రదాయాలకు, భక్తుల విశ్వాసాలకు ఎలాంటి భంగం కలగకుండా పనులు జరగాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

**మూడు రెట్లు పెరగనున్న ఆలయ విస్తీర్ణం**

ఏటా లక్షలాది మంది చిన్నారులకు అక్షరాభ్యాసం జరిగే ఈ క్షేత్రానికి భక్తుల రద్దీ పెరుగుతోంది. ప్రస్తుత ఆలయం ఇరుకుగా ఉండటంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆలయాన్ని భారీగా విస్తరించనున్నారు. ప్రస్తుతం 20 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఆలయ ప్రాంగణాన్ని ఏకంగా 62 వేల చదరపు అడుగులకు పెంచనున్నారు. అంటే ఆలయం మూడు రెట్లు విశాలం కానుంది. ఇందులో భాగంగా 2 వేల చదరపు అడుగుల గర్భాలయం, అర్ధమండపాన్ని 5 వేల చదరపు అడుగులకు విస్తరిస్తారు.

**శిలామయంగా... సకల సౌకర్యాలతో...**

పునఃనిర్మాణంలో భాగంగా ఆలయంలోని ప్రతి నిర్మాణం శాశ్వతంగా ఉండేలా శిలలతో చేపట్టనున్నారు. ఉత్తర దిక్కున 9 అంతస్తుల రాజగోపురం, మిగిలిన మూడు దిక్కుల్లో 7 అంతస్తుల గోపురాలు నిర్మిస్తారు. ఆలయం చుట్టూ 33 అడుగుల

వెడల్పుతో మాడ వీధులు ఏర్పాటు చేస్తారు. ఈశాన్య దిక్కున పవిత్ర కోనేరు, తూర్పున ఆధ్యాత్మిక శోభతో తోరణాలు నిర్మిస్తారు. దాదాపు 6 వేల మంది భక్తులు వేచి ఉండేలా 70 వేల చదరపు అడుగులలో క్యూ కాంప్లెక్సులు, 200 మంది ఏకకాలంలో ధ్యానం చేసుకునేందుకు ధ్యాన మందిరం, విశాలమైన వంట, భోజనశాలలు, ప్రసాద వితరణ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు.

**పుష్కరాల నాటికి భక్తులకు సౌకర్యాలు**

వచ్చే ఏడాది జూన్‌లో గోదావరి పుష్కరాలు ప్రారంభం కానున్నాయి. ఆ సమయంలో లక్షలాది మంది భక్తులు పుణ్యస్నానాల కోసం బాసరకు తరలివస్తారు. వారిని దృష్టిలో ఉంచుకొని ఈ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. భక్తుల సౌకర్యార్థం దేవాలయం నుంచి మరోవైపు వెళ్లేందుకు అండర్‌పాస్, సోలార్ రూఫ్‌టాప్‌తో కూడిన వాహనాల పార్కింగ్, ఆలయ ప్రాంగణంలో పుష్పవనం, హెల్త్ సెంటర్ వంటివి కూడా ఈ మాస్టర్ ప్లాన్‌లో భాగంగా ఉన్నాయి. ఈ పనులతో బాసర క్షేత్రం దేశంలోనే ఒక అద్భుతమైన పుణ్యక్షేత్రంగా రూపుదిద్దుకోనుంది.

## నాదర్‌గుల్ భూములు.. రేవంత్ అధికారంలోకి వచ్చాకే కబ్జాలు

- మొదటి పేజి తరువాయి

12 ఎకరాలు ఉన్న లింగమయ్య గుట్ట తప్ప మిగతా అన్నీ కాజేశారు. ఈ కుంభకోణంలో సీఎం రేవంత్‌రెడ్డి వాటా ఎంత? పొంగులేటి కుటుంబంపై అధికారులు చర్యలు తీసుకుంటారా? అసెంబ్లీలో వ్యాఖ్యలకు సీఎం కట్టుబడి ఉంటే చర్యలు తీసుకోవాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్‌లోకి వెళ్లే ప్రసక్తే లేదు.. పిచ్చి ప్రచారాలు మానుకోండి: ఈటల

- మొదటి పేజి తరువాయి

నన్ను ఎన్నో అవమానాలకు గురి చేస్తూ రాత్రికి రాత్రే బీఆర్ఎస్ నుంచి బర్తరఫ్ చేశారు. అధికార బలంతో వ్యక్తిగతంగానూ తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. ఇప్పుడేమో ఈటల పార్టీ మారుతున్నారని కరీంనగర్‌లో కొందరు పోస్టర్లు వేయడం.. ఆరోపణలు చేయడం నన్ను బాధించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీలు మారే పరిస్థితి రాదు" అని పేర్కొన్నారు.

## హర్మూజ్ జలసంధి తెరవకపోతే పవర్ ప్లాంట్ డే, బ్రిడ్జ్ డే రెండూ ఒకేసారి చూస్తారు

అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. హర్మూజ్ జలసంధి విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు నేరుగా, కఠినమైన హెచ్చరిక జారీ చేశారు. హర్మూజ్ ను ఇప్పటికైనా తెరవకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని సోషల్ మీడియా వేదికగా హెచ్చరించారు."ఇరాన్‌లో మంగళవారం నాడు పవర్ ప్లాంట్ డే, బ్రిడ్జ్ డే రెండూ ఒకేసారి ఉంటాయి.

అలాంటిది ఎప్పుడూ చూసి ఉండరు" అని ట్రంప్ తన పోస్ట్‌లో రాశారు. "హర్మూజ్ జలసంధిని తెరవండి, లేదంటే తీవ్ర పరిణామాలను ఎదుర్కొంటారు. మీరే చూస్తారు" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే ఇరాన్ కు ట్రంప్ 48 గంటల డెడ్ లైన్ విధించిన సంగతి తెలిసిందే. అయితే, ట్రంప్ దూకుడు వైఖరిపై సొంత దేశంలోనే వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ యుద్ధం వల్ల దేశం మరో సుదీర్ఘకాల సంక్షోభంలోకి జారుకుంటోందని మేరీల్యాండ్ గవర్నర్ వెస్ మూర్ ఆందోళన వ్యక్తం చేశారు. సీబీఎస్ న్యూస్ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, "మనం ప్రమాదకరంగా మరో శాశ్వత యుద్ధంలోకి వెళుతున్నాం. అసలు మన లక్ష్యం ఏంటో, ఏ లక్ష్యం సాధిస్తే విజయం అనాలో ఎవరికీ స్పష్టత లేదు" అని అన్నారు. ఈ యుద్ధం వల్లే గ్యాస్ ధరలు డాలర్‌కు పైగా పెరిగాయని, ఇది ప్రజలపై భారం మోపుతోందని ఆయన తెలిపారు.

మరోవైపు, అమెరికా బలగాలకు సేవలందించే క్యాథలిక్ చాప్లిన్‌ల పర్యవేక్షకుడు, ఆర్చ్‌బిషప్ తిమోతి బ్రోగ్లియో ఈ యుద్ధానికి నైతిక సమర్థన లేదని స్పష్టం చేశారు. "ధర్మబద్ధమైన యుద్ధ సిద్ధాంతం (జస్ట్ వార్ థియరీ) ప్రకారం ఇది సరైంది కాదు. ముప్పు పూర్తిగా ఏర్పడక ముందే మనం స్పందిస్తున్నాం" అని అన్నారు. ఈ ఘర్షణలో అమాయక పౌరులు, సైనికులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యుద్ధానికి మతపరమైన రంగు పులమడం సరికాదని, ఏసు ప్రభువు శాంతి సందేశాన్ని ఇచ్చారని గుర్తుచేశారు.


## ఏపీలోని 5 గ్రామాలను తెలంగాణలో కలపండి...

భద్రాచలం సమీపంలోని ఐదు గ్రామాలను తెలంగాణలో విలీనం చేయాలని కోరుతూ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. పాలనా సౌలభ్యం, స్థానిక గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం ఈ విలీనం అత్యవసరమని ఆయన తన లేఖలో పేర్కొన్నారు.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్-తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న ఈ ఐదు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి తుమ్మల వివరించారు. ఈ గ్రామాలను భద్రాచలంలో విలీనం చేయడం ద్వారా గిరిజనుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ అంశంపై ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే విలీనానికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అమిత్ షాను కోరారు.స్థానిక సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి, సానుకూలంగా స్పందించాలని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## అమెరికా రెస్క్యూ ఆపరేషన్ విఫలం చేశాం... ఓ విమానం, రెండు హెలికాప్టర్లను కూల్చేశాం

- మొదటి పేజి తరువాయి

పాటు రెండు బ్లాక్ హాక్ హెలికాప్టర్లను కూల్చివేసినట్లు ఇరాన్ రివొల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్జీసీ) సంచలన ప్రకటన చేసింది. అమెరికా చేపట్టిన ఈ చర్య పూర్తిగా విఫలమైందని ఇరాన్ సైనిక కమాండ్ పేర్కొంది. ఈ ఆపరేషన్‌లో ఐదుగురు మరణించినట్లు ఇరాన్ మీడియా తెలిపింది.అయితే, ఈ ఆపరేషన్ చరిత్రలోనే అత్యంత సాహసోపేతమైందని, తమ పైలట్‌ను విజయవంతంగా రక్షించుకున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. గత శుక్రవారం ఇరాన్ కూల్చివేసిన తమ ఎఫ్-15ఈ యుద్ధ విమానంలో తప్పిపోయిన రెండో పైలట్‌ను (కల్నల్ ర్యాంక్ అధికారి) సురక్షితంగా కాపాడినట్లు ఆయన వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో ఒక్క అమెరికా సైనికుడు కూడా గాయపడలేదని ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్టులో పేర్కొన్నారు.శుక్రవారం నాడు మధ్య ఇరాన్‌లో అమెరికాకు చెందిన ఎఫ్-15ఈ యుద్ధ విమానం కూలిపోయింది. అందులోని ఇద్దరు పైలట్లలో ఒకరిని వెంటనే రక్షించగా, రెండో పైలట్ కోసం అమెరికా ప్రత్యేక దళాలు భారీ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలోనే అమెరికా విమానాలను కూల్చివేశామని ఇరాన్ చెబుతోంది. ఇస్ఫహాన్ ప్రావిన్స్‌లో శత్రు విమానాలు మంటల్లో కాలిపోతున్నాయని ఇరాన్ అధికార ప్రతినిధి తెలిపారు. ఇజ్రాయెల్‌కు చెందిన ఓ డ్రోన్‌ను కూడా కూల్చివేసినట్లు ఇరాన్ ప్రకటించింది.ఈ పరస్పర విరుద్ధ ప్రకటనలతో అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రస్థాయికి చేరాయి. ఇదే సమయంలో మరో అమెరికా యుద్ధ విమానం ఏ-10ను కూడా కూల్చినట్లు వార్తలు వస్తుండటం గమనార్హం.


మల్లంపేట్ గ్రీన్‌పార్క్ అసోసియేట్‌లో పాత భవనంపై కొత్తగా అదనపు అంతస్తులు..

# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్

- “అధికారులకి తోడుగా చైన్‌మెన్‌లు..! ఉన్నా ఏం ప్రయోజనం..?
- సర్కిల్-59 మొత్తం సిఫార్సుల పేరిట అక్రమ నిర్మాణాలు-అక్రమ షెడ్లు..!
- ‘సిఎంసి’ దుండిగల్ సర్కిల్-59లో అలంకార ప్రాయంగా టౌన్‌ప్లానింగ్ వ్యవస్థ..
- “అధికారుల ఉదాసీనత-చైన్‌మెన్‌ల ఉదారత” వెరసి అక్రమ కట్టడాల పరంపర..!
- “టిఎస్-బిపాస్”-‘టిజి-బిపాస్’ అయింది..! కొత్తగా ‘బిల్డ్‌నవ్’గా మారింది..
- నిర్మాణ చట్టాలు కఠినమైనవే అయినప్పటికీ అధికారుల్లో మార్పు శూన్యం..!
- చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్న దుండిగల్ పట్టణ ప్రణాళిక యంత్రాంగం..!


ఔటర్ రింగ్ రోడ్ పక్కన కేవిఆర్ వ్యాలీలో పాత నిర్మాణంపై అదనపు అంతస్తులు..

# పాత కట్టడాలపై..! కొత్త నిర్మాణాలు..!

- నిబంధనలు లేవు..! నియంత్రణ లేదు..!
- కాసులే లక్ష్యం..? కరెప్షనే ధ్యేయం..?
- నియంతృత్వ విధానాలతో సర్కిల్-59 అధికారులు విధులు..

హైదరాబాద్ మహానగరంలో విలీనమైనా..! అక్రమ కట్టడాల పట్ల అధికారుల తీరు అదేవిధంగా కొనసాగుతోంది.. అక్రమ నిర్మాణాలపై కఠినమైన చట్టాలు- నిబంధనలు ఉన్నప్పటికీ..! అమలు చేయడంలో సంబంధిత పట్టణ ప్రణాళిక అధికారులు విఫలం అవుతున్నారు.. ఆయా విభాగాలకు ‘విజిలెన్స్ వ్యవస్థ’ ఉన్నప్పటికీ ప్రయోజనం శూన్యం.. ‘డబ్బంటే చేదెవరికి’ అన్న నానుడికి ప్రాణం పోస్తున్నారు..! ఈ ‘అవినీతి గజ్జి-తామర’ పలు విభాగాలకు అంటుకుందని తేటతెల్లం చేస్తోంది.. ఒక్కో నిర్మాణానికి చట్టప్రకారం సూచించిన సెట్‌బ్యాకుల నిబంధనలు మొదలుకొని.. నిర్ణీత గజాల స్థలానికి, ఇన్ని అంతస్తులు మాత్రమేనని నిర్ధారించి, ప్రమాదాలు నివారించేందుకు రూపొందించిన నిర్మాణ అనుమతుల చట్టాలు, నిబంధనలను టౌన్‌ప్లానింగ్ అధికారులే కాల రాస్తున్నారు.. కొందరు రాజకీయ నాయకులు, తాము ప్రజా నాయకులమనే ముసుగులో ప్రమాదకర అక్రమ కట్టడాలు మొదలుకొని, ప్రభుత్వ భూమిలో డూప్లెక్స్ నిర్మాణాలకు- పేదల పట్టాల మాటున అక్రమ కట్టడాలకు- పాతిండ్లపై కొత్త నిర్మాణాలకు, అసలు నిబంధనలే పాటించని పలు అక్రమ కట్టడాల వ్యవహారంలో, ఈ నేతలు జోక్యం చేసుకుని సిఫార్సులు చేయడం విమర్శలకు దారితీస్తుంది.. ఈ వ్యవహారంలో నిర్మాణానికి తగ్గట్టుగా, ‘రూ.లక్షలు-కోట్లు’ ఒప్పందం కూడా కుదుర్చుకుని సంబంధిత అధికారులకు హుకుం జారీ చేస్తున్నట్టు విమర్శలు వస్తున్నాయి.. హాస్యాస్పదం ఏమిటంటే, కొందరు ఏ పదవులు లేకుండానే ఈ అధికారమనే ముసుగులో, అధికారులపై పెత్తనం చెలాయిస్తుండటం విడ్డూరం.. మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 5:

-4లో




## జనసంఘ్ నుంచి జాతీయ ఉద్యమం వరకు..
# బీజేపీ 46 ఏళ్ల ప్రయాణం



**హైదరాబాద్ పెన్ పవర్:** బీజేపీ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని జాతీయత, క్రమశిక్షణ, ప్రజల పట్ల నిబద్ధత అనే విలువలతో ముందుకు సాగే ఒక మహత్తర జాతీయ ఉద్యమం అని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్? రావు పేర్కొన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి కార్యకర్త దేశం ముందు - పార్టీ తర్వాత - స్వయం చివర అనే భావంతో, పార్టీ సిద్ధాంతాలను మరింతగా ప్రజలకు చేరువ చేసే సంకల్పంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఆదివారం తమ నివాసం వద్ద పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 45 సంవత్సరాలు పూర్తి చేసుకుని 46 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న పార్టీ ఈ రోజు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా నిలవడం మనందరికీ గర్వకారణంగా ఉందన్నారు. ఒకప్పుడు జనసంఘ్‌గా ప్రారంభమైన ఈ ప్రయాణం, అనంతరం 1980లో ముంబైలో అటల్ బిహారీ వాజపేయి అధ్యక్షతన భారతీయ జనతా పార్టీగా రూపుదిద్దుకుని, తన సిద్ధాంత బలం, క్రమశిక్షణ

-5లో

## తాగునీటి ఇబ్బందులు
# రానివ్వద్దు



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి వనరుల సంరక్షణ, రబీ పంటల రక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. రబీ సీజన్ చివరి దశలో ఉన్న పంటలకు చివరి వరకూ నీరందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆదివారం మంత్రి ఉన్నతాధికారులతో అత్యవసర ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అందుబాటులో ఉన్న నీటిని వినియోగించడంతోపాటు రాష్ట్రంలోని అన్ని ప్రధాన,

-4లో

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
‘ ఐదు రోజులకు ’
‘4 సెం.మీ 4 సెం.మీ’
‘మరిన్ని వివరాలకు సంప్రదించండి ’
93948 55244
షరతులు వర్తిస్తాయి

# కార్మిక సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది



**హైదరాబాద్ పెన్ పవర్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ పేదల పక్షాన నిలుస్తుందని, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలైన కార్మికుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్?వెంకట స్వామి తెలిపారు. గిగ్ వర్కర్లు ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న అగ్రిగేటర్ ఆధారిత ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఆదివారం మంత్రిని గిగ్?వర్కర్లు నివాసంలో కలిసి, రాష్ట్ర అసెంబ్లీలో గిగ్ వర్కర్ల చట్టం ఆమోదించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల జరిగిన బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణ ప్లాట్‌ఫాం ఆధారిత గిగ్ వర్కర్స్ చట్టం - 2026 ఆమోదం పొందింది. ఇది గిగ్ వర్కర్ల హక్కులు, సంక్షేమానికి ఒక చారిత్రాత్మక ముందడుగు అని వర్కర్లు అన్నారు. అనంతరం మంత్రి వివేక్? మాట్లాడుతూ, ఈ చట్టం అమలు, బలోపేతం కోసం రాబోయే రోజుల్లో మరింత కృషి అవసరమని, సమాజంలోని చివరి వ్యక్తి వరకు సంక్షేమ పథకాలు చేరేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ చట్టంతో లక్షలాది కుటుంబాలు లాభపడతాయని, రాబోయే రోజుల్లో మరింత మంది దీనిలో చేరుతారని పేర్కొన్నారు.

# పాత కట్టడాలపై..! కొత్త నిర్మాణాలు..!



మల్లంపేట్‌లో పేకమేడలు.. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలు..


ఈ పేకమేడ అధికారుల అనుమతి లేకుండా సాధ్యమేనా..?



మల్లంపేట్ వార్డు కార్యాలయం ఎదురుగా 100 ఫీట్ల రోడ్డులోనే ఈ నిర్మాణం..


సోమవారం 23 మార్చి 2026 పెన్ పవర్ 5

'మల్లంపేట్'లో..! చర్యలు ఉండవట..? కలెక్షన్‌లేనా..?

కొత్త 'చైన్‌మెన్'లను నియమించినా.. చర్యలు శూన్యం..

మల్లంపేట్‌లో
అక్రమ నిర్మాణాలు పదుల సంఖ్యలో
కొనసాగుతున్నాయని 'పెన్ పవర్' దినపత్రికలో
గత 4 నెలలుగా, వరుస కథనాలు వస్తున్నా, దుండిగల్
సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు మొద్దు నిద్రను వీడటంలేదు..
నూతన చైన్‌మెన్‌ల నియామకం సంగతేమోకానీ.. పాత
చైన్‌మెన్‌ల తోనే, తెరవెనుక లావాదేవీలు నడిపిస్తున్నారని, ఇదంతా
అధికారులు-పాత చైన్‌మెన్‌లు వేసిన స్కెచ్‌లో భాగమేనని ఆరోపణలు
వినిపిస్తున్నాయి.. టౌన్‌ప్లానింగ్ విభాగంపై అవగాహన లేని నలుగురు
నూతన చైన్‌మెన్‌ల నియామకానికి దుండిగల్ డిప్యూటీ కమిషనర్
అధికారిక ఆదేశాలు జారీ చేసినప్పటికీ, సర్కిల్ పరిధిలోని
మల్లంపేట్-బౌరంపేట్ చైన్‌మెన్‌లు విధుల్లో లేకపోవడం,
టౌన్‌ప్లానింగ్ అధికారులు పట్టించుకోక పోవడంపై,
ఉత్తుత్తి నియామకాలేనా అన్న ప్రశ్నలు
తలెత్తుతున్నాయి...

- 3 పేజీ తరువాయి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ సర్కిల్-59 సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్‌ప్లానింగ్ విభాగంలో అధికారులు, ఉన్నతాధికారులకు భయపడతారో లేదో తెలియదు కానీ..! కొందరు అధికార పార్టీ నాయకుల ఫోన్ కాల్ వస్తేనే గజగజ వణికి పోతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.. అదేదో ప్రజలకు మేలు చేయడానికి అనుకుంటే పొరపాటే అవుతుంది.. ప్రమాదకర అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా చూడటానికట..! ఒక్కోసారి ఆ నేతల మాటవినని అక్రమ నిర్మాణ దారులు, తమను ప్రసన్నం చేసుకోకపోయినా సరే, అధికారులతో నోటీసులు, సీజింగ్‌లు, చిన్నపాటి బెదిరింపుల కూల్చివేతలకు ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం.. దుండిగల్-నిజాంపేట్‌లో ఇదే ఒత్తిడి చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.. మల్లంపేట్‌లో ఓ వెంచర్‌లలో ఆక్రమణకు గురైన, ప్రభుత్వ భూమికి తప్పుడు పర్మిషన్‌లు ఇప్పించడానికి రూ.లక్షలు-కోట్లు ఒప్పంద ఒడంబడికలు కూడా జరిగినట్లు, ఈ మధ్యనే వెలుగులోకి వచ్చిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.. ఈ కబ్జా వ్యవహారంలో రెవెన్యూ- మున్సిపల్ అధికారుల పాత్ర ఉన్నట్టు వినికిడి..వెంచర్‌లో అదనంగా ఆక్రమించిన అసైన్డ్ భూమి పట్ల స్థానికులు ఫిర్యాదు చేసినా రెవెన్యూ నిర్లక్ష్యం వెనుక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. అందుకే అనాలోచితంగా ఎన్‌ఓసిల పేరుతో, పర్మిషన్‌లు కూడా మంజూరు అయినట్టు స్థానికుల వాదన.. కబ్జాదారులకు అండగా ఉన్న అధికారపార్టీ నాయకుని సమీప బంధువు, సదరు స్థానిక వ్యక్తులను ఫోన్‌లు చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు..

## అధికారులు ఫోన్‌లు ఎత్తరు.. చైన్‌మెన్‌లు విధుల్లో ఉండరు..!

టౌన్‌ప్లానింగ్ విభాగంలో అధికారుల నుండి చైన్‌మెన్ వరకు బరితెగించి విధులు నిర్వర్తిస్తున్నారు.. అక్రమ నిర్మాణాలపై వివరణకు ఫోన్‌లు చేసినా ఏసిపి, టిపిఎస్, చైన్‌మెన్ స్పందించే పరిస్థితి లేదు.. ఇలా ఫోన్‌లు ఎత్తకుండా, అక్రమ నిర్మాణాలు పూర్తి చేయడానికి అధికారులు పరోక్షంగా సాయపడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.. మరోవైపు నూతన చైన్‌మెన్‌ల నియామకం కూడా ఉత్తుత్తిదేనని స్పష్టతను ఇస్తున్నారు.. మల్లంపేట్- బౌరంపేట్ గ్రామాలకు నియమించిన ఇద్దరు బాలకృష్ణ, భానుచందర్ ఇద్దరిలో ఒకరు ఐదు రోజులు లీవ్‌పై వెళ్ళినట్లు చెబుతుండగా.. మరొకరు ఆస్తి పన్ను వసూళ్ళకు డ్యూటీ వేశారని, ఇంతవరకు తనకు చైన్‌మెన్ విధులు అప్పగించలేదని స్వయంగా ఆ ఇద్దరు చైన్‌మెన్‌లే చెప్పడం గమనార్హం.. ఇదంతా అక్రమ నిర్మాణాలపై ప్రశ్నించే వారికోసం అధికారులు ఆడుతున్న గేమ్ అంటూ పలువురు ఆరోపిస్తున్నారు..


పెన్ పవర్


పెన్ పవర్

దుండిగల్ సర్కిల్‌లో... 'గ్రామపంచాయతీ' నిర్మాణాలా..?

## పాత నిర్మాణాలపై.. కొత్తగా అదనపు అంతస్తులు..

దుండిగల్ సర్కిల్ సిఎంసి పరిధిలోని మల్లంపేట్‌లో ఓవైపు అక్రమ నిర్మాణాలు పుట్టగొడుల్లా వెలుస్తుండగా..! గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణం ఉన్న రెండు పాత నిర్మాణాలపైన "2-3-4 అదనపు అంతస్తుల" నిర్మాణాలు యధేచ్ఛగా కొనసాగుతున్నాయని దుండిగల్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా చర్యల్లేవు.. ఇక నూతన చైన్‌మెన్‌ల నియామకం అదోరకంగా ఉంది.. దుండిగల్ పట్టణ ప్రణాళిక విభాగం తీరు దున్నపోతు మీద వర్షం పడిన చందంగా తయారైందని, సర్వత్రా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. మల్లంపేట్ ఔటర్ రింగ్ రోడ్డు పక్కనే మూడు నెలలుగా పాత కట్టడంపై కొత్తగా 4 అదనపు అంతస్తులు నిర్మిస్తుంటే సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం అనుమానాలను రేకెత్తిస్తుంది.. మల్లంపేట్ గ్రీన్‌పార్క్ అసోసియేట్ వెంచర్‌లోను పాఠశాల నిర్వహిస్తున్న పాత భవనంపై కొత్తగా 3 అదనపు అంతస్తులు నిర్మాణం కూడా అధికారుల కనుసన్నల్లోనే కొనసాగుతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి..

# తాగునీటి ఇబ్బందులు రానివ్వద్దు

-3 పేజీ తరువాయి

మధ్య తరహా ప్రాజెక్టులు, చెరువుల్లో సమగ్ర డీసిల్టేషన్, డీసెడిమెంటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. లభ్యమయ్యే నీటిని సమర్థంగా వినియోగించడంలో చీఫ్ ఇంజినీర్లు బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆదేశించారు. నిల్వ ఉన్న పంటలు ఎండిపోకుండా కాపాడటం, తాగునీటి అవసరాలకు తగిన నిల్వలను సంరక్షించడం రెండు ప్రధాన ప్రాధాన్యతలుగా తీసుకోవాలని పేర్కొన్నారు. అధికారులు స్వయంగా ముందుండి పరిస్థితులను అంచనా వేసి తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. నాగార్జునసాగర్ ఎడమ కాల్వ పరిధిలోని 6.30 లక్షల ఎకరాల ఆయకట్టులో ఇప్పటికే రబీ సీజన్‌లో పంటలకు సాగునీరు అందించామని అధికారులు తెలిపారు. కోతలు పూర్తయిన ప్రాంతాలను మినహాయించి ఇంకా తడి అవసరమైన పంటలకు తప్పనిసరిగా నీరు అందించాలని మంత్రి ఆదేశించారు. కాల్వలు మూసే ముందు తాగునీటి అవసరాల కోసం చెరువులు, ట్యాంకులు పూర్తిగా నింపాలని అధికారులను ఆదేశించారు.

### జూరాల ప్రాజెక్టు మరమ్మతులకు వేగం

జూరాల ప్రాజెక్టు మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 1.66 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, నారాయణపూర్ నుంచి పునరుత్పత్తి నీటిగా 0.5 టీఎంసీలు చేరే అవకాశం ఉన్నదని అధికారులు తెలిపారు. ప్రవాహాలు ఆలస్యమైతే 0.5 టీఎంసీల లోటు ఏర్పడే అవకాశం ఉన్నదని చెప్పారు. గతేడాది కర్ణాటక నుంచి ఒక టీఎంసీ నీటిని సమీకరించిన విషయాన్ని అధికారులు గుర్తుచేశారు. జూరాల వంతెన నిర్మాణ స్థలాన్ని ఖరారు చేయాలని మంత్రి ఆదేశించారు. వంతెనతోపాటు చిన్న బ్యారేజ్ నిర్మాణానికి అనుకూలంగా సమావేశంలో అభిప్రాయం వ్యక్తమైంది. మరోవైపు.. రాష్ట్రంలోని అన్ని నీటి వనరుల్లో డీసిల్టేషన్ చేపట్టాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. చెరువులు, ప్రాజెక్టులపై ప్రాథమిక సాధ్యత నివేదికలు వెంటనే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దేశవ్యాప్తంగా అనేక ప్రాజెక్టుల్లో 30-40 శాతం వరకు మట్టి పేరుకుపోయినట్లు సర్వేలు చెబుతున్నాయని, నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు శాస్త్రీయ పద్ధతిలో డీసిల్టేషన్ చేయాలని మంత్రి పేర్కొన్నారు. అలాగే.. పెద్ద పంప్‌హౌస్‌లను నిరంతరంగా నడపాలని, తరచూ ఆన్-ఆఫ్ చేయడం వల్ల యంత్రాలకు నష్టం కలిగే అవకాశం ఉన్నదని మంత్రి తెలిపారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణపై సీడబ్ల్యూపీఆర్ఎస్ నిర్వహిస్తున్న అధ్యయనాల పురోగతిని మంత్రి సమీక్షించారు. ఈ సమావేశంలో సాగునీటి శాఖ కార్యదర్శి ఈ. శ్రీధర్, టన్నెల్ ఇంజినీరింగ్ నిపుణుడు కల్నల్ పరిక్షిత్ మెహ్రా, ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ఇంజనీర్ ఇన్ చీఫ్ రమేష్ బాబు, వివిధ ప్రాజెక్టుల చీఫ్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

# జనసంఘ్ నుంచి జాతీయ ఉద్యమం వరకు..
# బీజేపీ 46 ఏళ్ల ప్రయాణం

-3 పేజి తరువాయి
గల కార్యకర్తల శ్రమ, జాతీయ సేవ పట్ల అచంచల నిబద్ధతతో అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిందన్నారు. విశాలమైన సభ్యత్వ బలం, దాదాపు 21 రాష్ట్రాల్లో ప్రభుత్వాలతో భారతీయ రాజకీయాల్లో శక్తివంతమైన శక్తిగా అవతరించిందన్నారు. ఈ అభివృద్ధి పార్టీపై, దాని నాయకత్వంపై దేశ ప్రజలు ఉంచిన విశ్వాసం, నమ్మకాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. భారతీయ జనతా పార్టీ కేవలం ఒక రాజకీయ సంస్థ మాత్రమే కాదని, దేశ భవిష్యత్తును మలిచే ఒక శక్తివంతమైన జాతీయ ఉద్యమంగా నిలిచిందన్నారు.


**భారత్‌కు నిజమైన ఆర్థిక మార్పు**

వాజపేయి, మోడీ దేశ ప్రధానమంత్రులైన తర్వాతనే భారత్ నిజమైన ఆర్థిక మార్పును, అభివృద్ధి కొత్త యుగాన్ని చూడడం ప్రారంభించింది. వారి నాయకత్వం దేశానికి కొత్త దిశను చూపి, అభివృద్ధిని వేగవంతం చేసి, మరింత బలమైన, ఆత్మనిర్భరమైన, అభివృద్ధి చెందిన భారత నిర్మాణానికి పునాది వేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ భారత్ అభివృద్ధిని నిజమైన అర్థంలో ఆలోచించలేదని, అవినీతినే పాలనగా మార్చుకుంది. దీనికి విరుద్ధంగా మోడీ నాయకత్వంలోని ప్రభుత్వం ఒక్క అవినీతి మచ్చ కూడా లేకుండా ప్రజలకు అవినీతి రహిత పాలనను అందిస్తోందని అన్నారు.

**పార్టీ బలం కార్యకర్తల్లో ఉంది**

పార్టీ బలం కేవలం నాయకత్వంలోనే కాదని, క్రమశిక్షణతో, అంకితభావంతో, అనేక సవాళ్లు, కష్టాలను ఎదుర్కొంటూ నిరంతరం శ్రమిస్తున్న కార్యకర్తల్లో ఉందని చెప్పారు. అలాంటి కార్యకర్తల పట్ల ఈ పార్టీ ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని, పార్టీ ఈ స్థాయిలో నిలవడానికి వారి కష్టం, త్యాగం, అచంచల నిబద్ధతే

కారణమని మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని అన్నారు. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ సిద్ధాంతాలను, డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ త్యాగాలను, కాశ్మీర్ కోసం ఆయన చేసిన త్యాగాన్ని మనం స్మరించుకుని ప్రేరణ పొందాలన్నారు. ఈ మహనీయుల ఆలోచనలు, త్యాగాలే భారతీయ జనతా పార్టీ సిద్ధాంత పునాదులు.. అవి ప్రతి కార్యక్రమంలో, ప్రతి కార్యకర్తకు స్ఫూర్తిగా నిలవాలని సూచించారు. తెలంగాణలో మరింత అంకితభావంతో పనిచేసి పార్టీని అధికార దిశగా తీసుకెళ్లాలని కోరారు.




## మ్యాచ్‌కి ముందు ఉప్పల్ స్టేడియం వద్ద గందరగోళం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026లో భాగంగా ఉప్పల్ రాజీవ్ గాంధీ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్, లక్నో సూపర్ జెయింట్స్ మ్యాచ్‌కు విధించిన కఠిన ఆంక్షలు అభిమానులను తీవ్ర గందరగోళానికి గురి చేశాయి. పర్సులు, స్మార్ట్ వాచ్‌లు, బ్లూటూత్ డివైజ్‌లను అనుమతించకపోవడంతో ఆదివారం మ్యాచ్‌ను చూడడానికి వచ్చిన అభిమానులు తీవ్ర ఆసహనం వ్యక్తం చేశారు. దీంతో కాసేపు గందరగోళ వాతావరణం నెలకొంది.కాగా, ఉప్పల్ స్టేడియంలో సెల్ఫీ స్టిక్స్, ఇయర్‌బడ్స్, పవర్ బ్యాంకులు, లాప్‌టాప్‌లు, కెమెరాలు, వాటర్ బాటిళ్లు, బయటి ఆహారం, సిగరెట్లు, హెల్మెట్ తదితర వస్తువులపై పోలీసులు నిషేధం విధించిన విషయం తెలిసిందే. వాటిని తీసుకొస్తే లోపలికి అనుమతి లేదని ముందే స్పష్టం చేశారు. ఇక స్టేడియం వద్ద రాచకొండ పోలీసులు 2,000 మంది సిబ్బందితో పటిష్ట భద్రత, 430 సీసీటీవీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు.

## ఘనంగా డా.జగ్జివన్ రావు జన్మదిన వేడుకలు



**హైదరాబాద్ పెన్ పవర్:** మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ జగ్జీవన్ రావు 119 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది జగ్జీవరావు చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సూరారం రాజు సిపి మద్దకుడు మండల కార్యదర్శి బుర్ర అనిల్ కుమార్ మాట్లాడుతూ అన్నగారిన వర్గాల ఆశ జ్యోతి పేద ప్రజల పెల్లిది ప్రముఖ రాజకీయవేత కేంద్ర మాజీ మంత్రివర్యులు జగ్జీవన్ రావు గారి జయంతి కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయం అని కొనియాడారు దళితుల అభ్యున్నతి కోసం ప్రాణ త్యాగాలను సైతం లెక్కచేయకుండా అణగారిన వర్గాల కోసం శ్రమించి విద్య రాజకీయపరంగా అనేక అవకాశాలు కల్పించుకొని ప్రజల కోసం కొట్లాడిన ఘనత జగ్జివన్ రావు ది అన్ని అన్నారు. పార్టీలకతీతంగా రాజకీయాల కచ్చితంగా ఏప్రిల్ నెల మొత్తం మహనీయుల మాసం కాబట్టి అందరూ మహనీయుల జయంతి కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునివడం జరిగింది.ఈ కార్యక్రమంలో యం. ఆర్ పి యస్ నాయకులు పనుమటి సతీష్,బాలెంల నరేష్,డప్పు మల్లేష్,బాలెంల మధు,అఖిల్,బాలెంల బాబు,మందుల అవిలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు..



**పాలకుర్తి ఏప్రిల్ 05 పెన్ పవర్:** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారిని ప్రత్యేకంగా దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి, రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, శ్రేయస్సు మరియు ప్రాంత అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు..ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారిని అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతించి, వేదమంత్రాల నాదాల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే గారికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు..

# ఘనంగా సర్వోత్తంరెడ్డి జన్మదిన వేడుకలు

**హైదరాబాద్ పెన్ పవర్:** అడ్డగూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి తనయుడు ఏఐసీసీ సభ్యులు సర్వోతం రెడ్డి పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గూడెపు నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టపాకాయలు కాల్చి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కడారి రమేష్, గూడెపు పాండు, మారిశెట్టి మల్లేష్, ఏనుగుతుల నాగరాజు, పూలపల్లి రాజశేఖర్ రెడ్డి,మందుల వెంకటేష్, చుక్క యాదగిరి, గూడెపు వెంకన్న, పయ్యావుల సాయికుమార్, గూడెపు సంధ్య, సులోచన, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు.....




**హైదరాబాద్ పెన్ పవర్:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని గాజులరామారం చౌరస్తాలో బాబు జగ్జీవన్ రావ్ జన్మదిన వేడుక సందర్భంగా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఫాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్ గాజులు రామారావు చౌరస్తాలో బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలను వేసి తరువాత తను మాట్లాడుతూ

బాబు జగ్జీవన్ రావు స్వాత్రంత్ర సమర యోధుడు, సంఘ సంస్కార్త, రాజకీయావేత జగ్జీవన్ రావు అని కొనియాడారు. కనుక అయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని వారు గుర్తు చేశారు. తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, డి ఐ లక్ష్మణ్, శివయ్య, ప్రసాద్, దేవునిసతయ్య, కిష్టయ్య, నిరుడి పెంటయ్య, రంజాన్ సమ్మయ్య, గౌస్, తదితర నాయకులు పాల్గొన్నారు,

# డా. బాబు జగ్జీవన్ రామ్ గారికి భారతరత్న ఇవ్వాలి



**హైదరాబాద్ పెన్ పవర్:** కాకతీయ యూనివర్సిటీ దూరవిద్య ప్రాంగణం వద్ద మీఖీ కేయూ అధ్యక్షులు కుమ్మరి శ్రీనాథ్ మాదిగ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ గారి 119వ జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా..గోవింద్ నరేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర బిక్షపతి మాదిగలు హాజరై మాట్లాడుతూ భారత ఉప ప్రధానమంత్రి, స్వాతంత్ర సమరయోధుడు, ఆధునిక భారతదేశ

నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన రాజకీయ దురంధరుడు, సుదీర్ఘకాలం పార్లమెంట్లో సభ్యుడిగా దేశ ప్రజలకు విశేషమైన సేవలు అందించిన యోధులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారికి భారతరత్నం కేంద్ర ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి మాదిగ, మీఖీ సీనియర్ నాయకులు మంద భాస్కర్ మాదిగ, డా..వడ్డేపల్లి మధుకర్ మాదిగ మీఖీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముక్కెర ముఖేష్ మాదిగ , మారపల్లి రాణా ప్రతాప్ మాదిగ,తిలక్ మాదిగ , కాకతీయ యూనివర్సిటీ అధ్యాపకులు డా.సత్య జూల, డా. నాగేశ్వరరావు గారు పాల్గొన్నారు..

## తొలి ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కేసీఆర్ గారి గజ్వేల్ క్యాంపు కార్యాలయంపై దాడిని ఖండిస్తు

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ గారు మాట్లాడుతూ... అధికార పక్షంమే ప్రభుత్వ కార్యాలయాలపై దాడిని ప్రజాస్వామ్యంపై దాడిగా పరిగణిస్తున్నాంతెలంగాణలో పక్క రాష్ట్ర తరహా ఫ్యాక్షన్ రాజకీయాలకు, దాడులకు కాంగ్రెస్ పాల్పడుతోంది, తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమ సమయంలో సైతం ఈ తరహా దాడులను చూశాం... నాడు సరైన రీతిలో సమాధానం చెప్పాం. రానున్న రోజుల్లో సైతం సరైన బుద్ధి చెబుతాం. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజలు నిలదీస్తుంటే... దిక్కుతోచని స్థితిలో కాంగ్రెస్ ఇలాంటి దాడులకు తెగబడుతోందిహామీల అమలు మరచి దాడులకు తెగబడుతూ... డైవర్షన్, కరప్షన్ పాలిటిక్స్ చేస్తోందిశాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ...తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సీఎం అనే స్థాయిని మర్చిపోయి కల్లు తాగిన కోతిలా ప్రవర్తిస్తున్నారుతెలంగాణ భవిష్యత్ ని అగమ్యగోచరంగా చేస్తున్న అర్భకుడు రేవంత్ రెడ్డి రేవంత్ రెడ్డి కేరళలో పినరై విజయన్ గారిపైన మాట్లాడుతున్నాడు.. జాతీయ రాజకీయాల్లో ముఖ్య నేతగా ఉన్న విజయన్ గారిపై మాట్లాడే స్థాయి రేవంత్ కి లేదుకేరళలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. నేను ఫ్లయిట్ ఏర్పాటు చేస్తాను.., మా తెలంగాణా కి వచ్చి 6 గ్యారెంటీల అమలు చూడమంటున్నాడు... రేవంత్ రెడ్డి 6 గ్యారెంటీలు అమలు చేశానని చూపిస్తే నేను హనుమకొండ చౌరస్తాలో ఉరి వేసుకుంటానుశాసన మండలిలో... గవర్నర్ ప్రసంగం, బడ్జెట్ మీద చర్చ, పద్దులపై చర్చలు అత్యంత ప్రధాన అంశాలు..ఆ అంశాల మీద చర్చ సమయంలో రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్ళాడుశాసనసభ, శాసనమండలిలో సభ్యుల అడిగిన ప్రశ్నలకు సమాధానాలే కరువయ్యాయి.సభను సక్రమంగా నిర్వహించలేదుకాళేశ్వరం ప్రాజెక్టు కట్టక ముందు, కట్టిన తర్వాత రాష్ట్రంలో పంటల దిగుబడి ఎలా వుందో అందరికీ తెలుసు... కానీ కేంద్ర మంత్రి పార్లమెంటు లో మాట్లాడుతూ కాళేశ్వరం, లక్ష కోట్లు నీళ్ల పాలు అయ్యాయని, నెగటివ్ కామెంట్స్ చేసాడు... ఆ కేంద్ర మంత్రికి తన శాఖపై అవగాహన లేదుకనీసం అవగాహన లేకుండా మాట్లాడాడు. 2014కు ముందు తెలంగాణ వరి ఉత్పత్తిలో ఎక్కడ ఉండే, 2023 నాటికి దేశంలోనే నంబర్ 1 అయ్యింది కారణం కాళేశ్వరం కాదా..ఇప్పుడు తెలంగాణ రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నవి నిజం కాదా..నిన్న గజ్వేల్ క్యాంపు కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము.. రాహుల్ గాంధీ ఆఫీస్ లో మోడీ ఫోటో పెడుతున్నారా అని కాంగ్రెస్ వారిని అడుగుతున్నానుకడియం శ్రీ హరి ఏ పార్టీ యో, ఘన్‌పూర్ ప్రజల చేత రెఫరెండం పెట్టించాలి... శ్రీహరి చిల్లరగా వ్యవహరిస్తున్నారు మిగిత పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యే విషయంలో ఇలానే రెఫరెండం నిర్వహించాలనేది నా అభిప్రాయంమేడారం లో గాయపడి గార్డియన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నయువన్ అనే చిన్నారి ని మేము నిన్న పరామర్శించాము.. సీఎం తో సహా అందరూ మేడారం లో వాటాల కోసం మాత్రమే క్యాంపు పెట్టారు2 టన్నుల రాయి యువన్ కాలుపై పడడం వల్ల అతని కాలుని తీసివేశారు... నాసిరకం పనులు మేడారంలో జరిగాయి.. తక్షణం ఈ ఘటనపై విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలికాంగ్రెస్ పాలన ప్రజాపాలన కాదు...ఇది ప్రజా పీడన లా ఉన్నదిమొగళ్లపల్లి మండలం కొక్కిశాలలో క్రేను బావిలో పడి ముగ్గురు చనిపోయారు... ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు ఒక్కరు కూడా బాధిత కుటుంబాలను పరామర్శించలేదు... భూగర్భ జలాలు ఆడుగంటడం వల్ల వారు పూడిక తీత పనులు చేశారుకారణం కాళేశ్వరాన్ని ఎండగొట్టడమే... ఇప్పుడు కరెంట్ కోతలు, రైతుబంధు ఎగవేతలు జరుగుతున్నాయి.రాష్ట్రంలో అనేక హాస్టళ్లలో కల్తీ భోజనము వల్ల విద్యార్థుల ఆరోగ్యం చెడిపోతుంది, గతంలో సీఎం మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని హాస్టళ్ల నిర్వహణ బాధ్యత తీసుకోమన్నారు. రెండు రోజులు హడావిడి చేశారు. కానీ హాస్టళ్లలో విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్న ఘటనలు రోజురోజుకు ఎక్కువ అవుతున్నాయి.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్.. 119వ జయంతి వేడుకలు..

## సూరారం కాలనీలో ఎమ్మార్పీఎస్, ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, ఏప్రిల్ 5:** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని సూరారం కాలనీలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అండ్ బాబు జగ్జీవన్ రామ్ ఓపెన్ గార్డెన్‌లో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్, ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించారు.. కార్యక్రమానికి హాజరైన పలువురు నాయకులు, ఆ మహనీయులకు పూలమాలలు సమర్పించి, వారి స్ఫూర్తిదాయక జీవితాన్ని కొనియాడారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేశారు. మహనీయుల జయంతి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ వేడుకలో స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, మీన్న జాతుల ఆశాజ్యోతి అయిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలను స్మరించుకున్నారు. వక్తలు మాట్లాడుతూ ఆయన ఆలోచనా విధానం, సామాజిక సమానత్వంపై చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషిని కొనసాగించాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందని స్పష్టం చేశారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి పార్టీ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుడు రాస మల్ల యాదగిరి, దళిత నాయకులు కాటం దేవయ్య, బూరురవి, జానకి రామయ్య, ప్రసాద్ బాబు, కల్మూరి కుర్మయ్య, మట్ట నరసింహులు, గడ్డం కురుమయ్య, సంఘీ మహేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బీజేపీ నాయకులు బైండ్ల రాము, కంది శ్రీరాములు, మహేష్, నాగేశ్వరరావు, రాము తదితరులు హాజరై మహనీయుడికి నివాళులర్పించారు.



సూరారం కాలనీలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ లకు నివాళులు..

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూజగ్జీవన్ రామ్



**గార్ల, పెన్ పవర్, ఏప్రిల్ 5:** స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త , భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాక అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ గౌడ్ అన్నారు భారతదేశ ఉప ప్రధాని మాజీ కేంద్ర మంత్రివర్యులు ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖండ భారతంలో అలుపెరుగని స్వాతంత్ర పోరాటం చేసిన గొప్ప మహనీయుడని దళిత వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కోళ కుమార్ గౌడ్ యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ యాకుబ్ పాషా ప్రముఖ స్వచ్ఛంద సేవకులు మాలోత్ శాంతికుమార్ సీనియర్ నాయకులు బాబు లాల్ నాయక్ బడావత్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్‌లో మహనీయుడికి ఘనంగా నివాళులు..

## డా.బాబుజగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు..

## పూలమాలు- నివాళులు సమర్పించి ఆయనను స్మరించకున్న ఎమ్మెల్యే..





**కూకట్‌పల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 5:** తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. నర్సాపూర్ చౌరస్తాలోని డా. బాబు జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బాలానగర్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డితో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, డా. బాబు జగ్జీవన్ రామ్ దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహానేత అని కొనియాడారు. సమానత్వ సమాజం కోసం ఆయన చేసిన సేవలు తరతరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి చింతా నర్సింగ్ రావు, కోశాధికారి సుంకే దీప్తి, సలహాదారులు మల్లిగారి లక్ష్మీనారాయణ, జేరిపోతుల రవీందర్ రావు, అశోక్ చిత్తారి, ఉపాధ్యక్షుడు మోతె బాలరాజు, మహంకాళి సూర్యనారాయణ, ఎడ్ల ప్రభాకర్, కనకం రవి, అమర్ నాథ్, హెచ్ఎల్ అశోక్, అదిముల్ల రాము, రమేష్, సత్యనారాయణ, మధు, బాబా అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలపై హైకోర్టు తీర్పు సరికాదు



**గార్ల , పెన్ పవర్,ఏప్రిల్ 5:** ఫీజు బకాయిలపై హైకోర్టు ఇచ్చిన తీర్పు సరికాదని, ఈ నిర్ణయం వల్ల పేద,మధ్యతరగతి విద్యార్థుల చదువులకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాళోత్ శాంతికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రభుత్వం ఇచ్చిన హామీలను నమ్ముకుని వేలాది మంది విద్యార్థులు కళాశాలల్లో చేరారని, ఇప్పుడు ఫీజు బకాయిల పేరుతో విద్యార్థులను పరీక్షలకు అనుమతించకపోవడం, సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వంటి చర్యలు వారి భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేద కుటుంబాల విద్యార్థులు అప్పులు చేసి చదువులు కొనసాగిస్తున్నారని, ఈ తీర్పు వల్ల వారు చదువు మధ్యలోనే ఆగిపోయే పరిస్థితి ఏర్పడుతోందన్నారు విద్య అనేది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు ఆ హక్కును పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వ విధానాలపై ఆధారపడి కళాశాలల్లో చేరిన విద్యార్థులకు ఇప్పుడు అన్యాయం జరగకూడదని, వారి చదువులు నిరంతరంగా కొనసాగేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అలాగే ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలను తక్షణమే విడుదల చేసి విద్యార్థులపై ఆర్థిక భారం తగ్గించాలని ఆయన కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, అవసరమైతే విద్యార్థి సంఘాలు ప్రజాస్వామ్య పద్ధతుల్లో తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాయని ఆయన హెచ్చరించారు.

# ఫొటో జర్నలిజం ప్రజాస్వామ్యానికి కళ్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** జర్నలిజం ఒక మహావృక్షమైతే అందులో ఫొటో జర్నలిస్ట్‌లు ప్రాణం లాంటి వారని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. ఫొటో జర్నలిజం ప్రజాస్వామ్యానికి కళ్ల లాంటిదని, దీనిని అందరూ కాపాడుకోవాలని సూచించారు. ఆదివారం రాష్ట్ర ఫొటో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 23వ ఉత్తమ ఫొటో జర్న లిస్ట్- 2025 అవార్డుల ప్రధానోత్సవ' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రిపోర్టర్ కలం పెడితే, ఫొటో జర్నలిస్టు కళను బందిస్తారన్నారు. తాను 1964లో ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నప్పటి నుంచి ఫొటో జర్నలిస్టులతో అనుబంధం ఉందన్నారు. ప్రపంచంలో భాషాలు ఎన్నైనా ఉండొచ్చు కానీ, ఏ భాషతో సంబంధం లేకుండా ఉండేది కేవలం ఫొటోగ్రఫీ మాత్రమేనని గుర్తు చేశారు. వంద మాటల పెట్టు ఒక ఫొటో రూపం అని అభివర్ణించారు.

ఒక వ్యాసం చెప్పలేని భావాన్ని ఒక ఫొటో చెబుతుందన్నారు. అనంతరం మీడియా అకాడమీ చైర్మన్?శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. గతంతో పోల్చితే ప్రస్తుత జర్నలిజంలో చాలా మార్పులు వచ్చాయన్నారు. ప్రస్తుత ఏఐ టెక్నాలజీ అన్ని రంగాలకు చాలా ఉపయోగకరంగా మారిందని, ముఖ్యంగా వైద్య రంగంలో చాలా మార్పులు తీసుకొచ్చిందని తెలిపారు. ఫొటో జర్నలిస్ట్ కూడా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని, ప్రస్తుత ఏఐ రంగంలో ఎలా ముందుకెళ్లాలో చర్చించుకుందామని సూచించారు. ఈకార్యక్రమంలో ఐజెయు స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డి, ఐజెయు జాతీయ ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, ,టియుడబ్లుజె అధ్యక్షులు కె.విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రాం నారాయణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు ఫొటోగ్రఫీలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఫొటోజర్నలిస్టుల ప్రథమ బహుమతిని ఇందు శ్రీనివాస్(ఈనాడు, నిజామాబాద్), రెండవ బహుమతి ఎ.క్రిష్ణ (హాన్స్ ఇండియా, హైదరాబాద్), తృతీయ బహుమతి జి.బాలస్వామి (సాక్షి,హైదరాబాద్)లకు బహుమతులు అందజేశారు. మరో పది మంది ఫొటో జర్నలిస్టులు ఎన్.రాజేష్ (సాక్షి,హైదరాబాద్),జి.శ్రీనివాస్ (నమస్తే తెలంగాణ, హైదరాబాద్), ఎ.జాన్ (సాక్షి,హైదరాబాద్),ఆర్.రాజు(సాక్షి,ఖమ్మం),పి.వాసప్రసాద్(సాక్షి,వరంగల్), ఎం.శ్రీనివాస్(ది హన్స్ ఇండియా,నల్లగొండ), జి.వేణుగోపాల్(సాక్షి,జనగాం),ఎం.అనిల్ కుమార్ (ఆంధ్రజ్యోతి, హైదరాబాద్), వీరగోని.రాజనికాంత్ గౌడ్(నమస్తే తెలంగాణ,హైదరాబాద్), ఎ.జ్వల కోటేశ్వర్ రావు (ఆంధ్రజ్యోతి, హైదరాబాద్), అందజేశారు.

# ఉప్పల్‌లో 3 కి.మీ మేర స్తంభించిన ట్రాఫిక్.. మెట్రో స్టేషన్, బస్టాప్‌ల వద్ద రద్దీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్ ముగియడంతో పరిసర ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మ్యాచ్ అనంతరం అభిమానులు ఒక్కసారిగా బయటకు రావడంతో నాగోల్ నుంచి హబ్సిగూడ వెళ్లే మార్గంలో దాదాపు 3 కిలోమీటర్ల మేర వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. తిరుగు ప్రయాణం కోసం జనం పోటెత్తడంతో మెట్రో స్టేషన్లు, బస్టాప్‌ల వద్ద తీవ్ర రద్దీ నెలకొంది.

**లక్నో ఉత్కంఠ విజయం..**

మరోవైపు, ఈ హోరాహోరీ పోరులో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై లక్నో సూపర్ జెయింట్స్ ఉత్కంఠ విజయం సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డి రాణించడంతో లక్నో ముందు 157 పరుగుల లక్ష్యం నమోదైంది. ఛేదనలో మార్క్రమ్ పోరాట పటిమ కనబర్చగా, లక్నో కెప్టెన్ రిషబ్ పంత్ ఒత్తిడిని అధిగమించి తన అద్భుత ఇన్నింగ్స్‌తో జట్టును విజయతీరాలకు చేర్చాడు. హైదరాబాద్ బౌలర్లు లక్నో బ్యాటర్లను కట్టడి చేయడంలో విఫలమవడంతో సొంతగడ్డపై, సొంత ప్రేక్షకుల మధ్య సన్‌రైజర్స్‌కు నిరాశే మిగిలింది.

# ఫ్లిప్‌కార్ట్ నుంచి ఫోన్‌పే వరకు... స్టార్టప్ మాఫియా సక్సెస్ స్టోరీ




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచ కార్పొరేట్ రంగంలో వేగంగా ఎదుగుతున్న ఆసక్తికరమైన ధోరణి 'స్టార్టప్ మాఫియా'. పేరు వింటే అండర్‌వర్ల్డ్ గ్యాంగ్‌లా అనిపించినా.. ఇది పూర్తిగా విభిన్నం. ఒకే సంస్థలో కలిసి పనిచేసిన ఉద్యోగులు, ఆ సంస్థను వదిలి తర్వాత తమ స్వంత స్టార్టప్స్‌ను ప్రారంభించి పరస్పరం సహకరించుకునే నెట్‌వర్క్‌కే ఈ పేరు. ఐడియాలే ఆయుధాలుగా నెట్‌వర్క్‌లే బలంగా ఇవి కార్పొరేట్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్నాయి.

భారతదేశంలో ఈ సంస్కృతికి బీజం వేసింది ఫ్లిప్‌కార్ట్. అమెజాన్‌లో పనిచేసిన సచిన్ బన్సల్, బిన్నీ బన్సల్ స్థాపించిన ఈ సంస్థ కేవలం ఈ-కామర్స్ దిగ్గజంగానే కాకుండా 'స్టార్టప్ స్కూల్'గా మారింది. ఇక్కడ పనిచేసిన అనేక మంది ఉద్యోగులు తర్వాత మింత్రా, ఉడాన్, గ్రో వంటి ప్రముఖ సంస్థలను ప్రారంభించారు. ఫ్లిప్‌కార్ట్ పూర్వ ఉద్యోగులను 'ఫ్లిప్‌స్టర్స్'గా పిలుస్తారు. అలాగే పేటీఎం కూడా స్టార్టప్ మాఫియాలో కీలక పాత్ర పోషించింది. విజయ్ శేఖర్ శర్మ నేతృత్వంలోని ఈ సంస్థ నుంచి వచ్చిన మాజీ ఉద్యోగులు ఇండియాగోల్డ్, పాకెట్ ఎఫ్‌ఎం వంటి సంస్థలను స్థాపించారు. ఇదే ధోరణి ఓయో, ఓలా, జొమాటో, స్విగ్గీ వంటి కంపెనీల్లోనూ కనిపించింది. ఈ సంస్థల నుంచి వచ్చిన వందలాది మంది కొత్త వ్యాపారాలకు శ్రీకారం చుట్టారు. ఇటీవల కాలంలో 'స్టార్టప్ మాఫియా 3.0' మరింత వేగంగా విస్తరిస్తోంది. రేజర్‌పే, మీషో, క్రెడ్, ఫోన్‌పే వంటి సంస్థలు ఉద్యోగులను ఆంత్రప్రెన్యూర్లుగా తయారు చేసే ఫ్యాక్టరీలుగా మారాయి. ఓపెన్ కల్చర్, స్వేచ్ఛా ఆలోచనలు, విఫలతలను అంగీకరించే ధోరణి.. ఇవి ఈ సంస్థల ప్రధాన బలాలు. ఫలితంగా, ఉద్యోగులు తక్కువ కాలంలోనే తమ స్వంత సంస్థలను ప్రారంభిస్తున్నారు.

అమెరికాలో ఈ సంస్కృతి 'పేపాల్ మాఫియా'తో మొదలైంది. పీటర్ థీల్, ఎలన్ మస్క్ వంటి ప్రముఖులు ఇందులో భాగమయ్యారు. వారి నుంచి ప్రేరణ పొందిన గూగుల్, ఫేస్‌బుక్, ఆపిల్ వంటి కంపెనీలూ తమ తమ మాఫియాలను నిర్మించుకున్నాయి. స్టార్టప్ మాఫియా విజయానికి ప్రధాన కారణం పరస్పర సహకారం. మాజీ సహచరులు ఇన్వెస్టర్లు, మెంటర్లు, భాగస్వాములుగా మారి కొత్త వ్యాపారాలను ముందుకు తీసుకెళ్తారు. అయితే ప్రతి ప్రయాణం విజయవంతం అవుతుందనే గ్యారెంటీ లేదు. మార్కెట్ పోటీ, వ్యూహపరమైన తప్పిదాలు కొందరికి చేదు అనుభవాలనూ మిగులుస్తాయి. అయినా సరే స్టార్టప్ మాఫియా సంస్కృతి యువతలో ఆంత్రప్రెన్యూర్షిప్‌కు కొత్త ఊపునిస్తోంది. ఉద్యోగం కంటే యజమాన్యం వైపు అడుగులు వేయాలనుకునే వారికి ఇది ప్రేరణగా నిలుస్తోంది. భవిష్యత్తులో ఈ నెట్‌వర్క్‌లు మరింత విస్తరించి, కొత్త ఆవిష్కరణలకు మార్గం సుగమం చేయడం ఖాయం.

# ప్రతి దళిత కుటుంబానికి గౌరవం.. ప్రతి యువకుడికి అవకాశం: మంత్రి లక్ష్మణ్ కుమార్



**హైదరాబాద్ పెన్ పవర్:** భారతదేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు కేవలం స్మరణకే పరిమితం కాకుండా, దళిత ఆత్మగౌరవ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లే సంకల్ప దినంగా మార్చాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. సమానత్వం, న్యాయం, స్వాభిమానం అనే మహనీయుడు చూపిన మార్గంలో తెలంగాణ ప్రభుత్వం నడుస్తోందని ఆయన స్పష్టం చేశారు. జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకల సందర్భంగా ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, అధికారంలో ఉన్నప్పటికీ అణగారిన వర్గాల పక్షాన నిలబడిన అరుదైన నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన కొనియాడారు. దళితులు, పేద, అణగారిన వర్గాలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ నిలుస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించడం దళితుల పట్ల ఉన్న గౌరవానికి నిదర్శనమని అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్ పరిసరాల్లో రూ.100 కోట్లతో 10 అంతస్తుల అంబేద్కర్ టవర్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. కాచిగూడలోని నింబోలిఅడ్డలో రూ. 30 కోట్లతో బాబు జగ్జీవన్ రామ్ భవన్ ను నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు.

### దళిత విద్యార్థులకు మద్దతు

దళిత విద్యార్థులకు ఉన్నత విద్యలో బలమైన మద్దతు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఐఏఎస్, ఐపీఎస్, గ్రూప్-1, 2, 3, 4 వంటి పోటీ పరీక్షల కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలను త్వరలో ప్రారంభించనున్నట్లుగా మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రకటించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పన పై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. గ్రామ స్థాయిలో దళితుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తూ, మహిళల సాధికారతకు ప్రాధాన్యం ఇస్తున్నామని, ప్రతి దళిత కుటుంబానికి గౌరవం, ప్రతి యువకుడికి అవకాశం కల్పించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. జగ్జీవన్ రామ్ కలల భారతాన్ని తెలంగాణలో సాకారం చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ దత్తాత్రేయ, మంత్రులు వివేక్ వెంకటస్వామి, దామోదర రాజనర్సింహ, ఎంపీలు మల్లు రవి, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, కౌన్సిల్ ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మందుల సామెల్, నాగరాజు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రొ. కాసీం, జేబీ రాజు, మేడి పాపయ్య, ఉత్సవ కమిటీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు బాబు జగ్జీవన్ రామ్ కు ఘనంగా నివాళులర్పించారు.

# ఎప్‌సెట్‌కు షాక్.. గతేడాది కంటే ఈసారి తక్కువ అప్లికేషన్లు

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలోని ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ద టీజీ ఎప్‌సెట్-2026 దరఖాస్తుల ప్రక్రియకు సంబంధించి ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా దరఖాస్తు చేసుకునేందుకు ఇచ్చిన గడువు ఈ నెల 4 న ముగిసింది. దీంతో గత ఏడాది ఇంజనీరింగ్ విభాగానికి 2.20 లక్షలు, అగ్రికల్చర్ కు దాదాపు 87 వేలు కాగా, మొత్తం 3.07 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఏడాది ఇంజనీరింగ్ కోసం 2,03,167 మంది, అగ్రికల్చర్, ఫార్మసీ కోసం 86,523 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇంజనీరింగ్ అండ్ అగ్రికల్చర్, ఫార్మసీ కోసం రెండూ కలిపి 284 మంది దరఖాస్తులు సమర్పించారు.

### తగ్గిన దరఖాస్తుల సంఖ్య

గతేడాదితో పోలిస్తే ఈసారి ఎప్‌సెట్‌కు దరఖాస్తుల సంఖ్య స్వల్పంగా తగ్గడం గమనార్హం. గత సంవత్సరం మొత్తం 3.07 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, ఈ ఏడాది ఇప్పటివరకు రెండు విభాగాల్లో ఇంజినీరింగ్ అండ్ అగ్రికల్చర్ ,ఫార్మసీ కలిపి మొత్తం 2,89,974 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. అంటే గతేడాది కంటే ఇప్పటివరకు సుమారు 17 వేల దరఖాస్తులు తక్కువగా నమోదయ్యాయి. మే 2 వరకు రూ. 5 వేల ఆలస్య రుసుముతో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. కానీ కొన్నేళ్ల గణాంకాలను పరిశీలిస్తే 6 వేల మంది వరకే దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో ప్రైవేటు, డీమ్డ్ యూనివర్శిటీలు పెరగడంతో పాటు ఇతర రాష్ట్రాల్లోని ప్రైవేట్ యూనివర్శిటీలు ఇప్పటి నుండే విద్యార్థులను సంప్రదించడం, వాటిల్లో పెద్ద మొత్తంలో సీట్లు ఉండడంతో కొందరు ఎప్ సెట్ కు దరఖాస్తు చేయడం లేదని అధికారులు భావిస్తున్నారు.

### ఆలస్య రుసుముతో ఇంకా అవకాశం

సాధారణ గడువు ముగిసినప్పటికీ, అభ్యర్థులు ఇంకా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. అయితే, రూ. 5 వేల ఆలస్య రుసుముతో మే 2వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. విద్యార్థులు తమ దరఖాస్తులలో తప్పులను సరిదిద్దుకోవడానికి ఏప్రిల్ 6 నుంచి 8వ తేదీ వరకు ఎడిట్ విండో అందుబాటులో ఉంటుంది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మే 4, 5 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాలకు, మే 9 నుంచి 11 వరకు ఇంజినీరింగ్ విభాగాలకు ఆన్‌లైన్ పరీక్షలు జరగనున్నాయి.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# కారుణ్య నియామకం తెలంగాణ హై కోర్టు స్పష్టమైన మార్గదర్శకాలు..



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రభుత్వ ఉద్యోగి మరణించినప్పుడు ఆ కుటుంబానికి అండగా నిలవాల్సిన 'కారుణ్య నియామకం' విషయంలో తెలంగాణ హైకోర్టు స్పష్టమైన సూచనలు చేసింది. చాలా మంది ఏళ్ల తరబడి దరఖాస్తులు పెండింగ్‌లో పెడుతూ, పదేళ్ల తర్వాత కూడా ఉద్యోగం కావాలని కోరుతుండడంతో న్యాయస్థానం ఈ విషయంలో స్పష్టమైన గడువు, నిబంధనలను ఖరారు చేసింది. ఉద్యోగి మరణించిన ఏడాదిలోపే దరఖాస్తు చేసుకోవాలని, లేదంటే ప్రభుత్వం ఆ విన్నపాన్ని ఆమోదించాల్సిన అవసరం లేదని హైకోర్టు తేల్చి చెప్పింది.

### ఏడాది డెడ్ లైన్

కారుణ్య నియామకం అనేది ఒక హక్కు కాదు, అది కేవలం ఒక 'ఆర్థిక వెసులుబాటు' మాత్రమేనని కోర్టు గుర్తు చేసింది. ఉద్యోగి మరణించిన వెంటనే ఆ కుటుంబం ఎదుర్కొనే ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించడమే దీని ముఖ్య ఉద్దేశం. అందుకే మరణించిన ఏడాది కాలంలోపే సంబంధిత వారసులు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఏడాది దాటిన తర్వాత చేసే దరఖాస్తులను ప్రభుత్వం తిరస్కరించవచ్చు. పదేళ్ల తర్వాత లేదంటే పిల్లలు పెద్దయ్యాక ఉద్యోగం అడగడం కారుణ్య నియామక నిబంధనలకు విరుద్ధమని ధర్మాసనం స్పష్టం చేసింది.

### ఆర్థిక స్థితిగతులే ప్రామాణికం

ఉద్యోగి కుటుంబం నిజంగా సంక్షోభంలో ఉంటేనే ఈ నియామకం వర్తిస్తుంది. మరణించిన ఉద్యోగి భార్య లేదంటే భర్త ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటే, ఆ కుటుంబంలోని పిల్లలకు లేదా ఇతర సభ్యులకు కారుణ్య నియామకం వర్తించదని ధర్మాసనం స్పష్టం చేసింది. సదరు కుటుంబం ఆర్థికంగా నిలకడగా ఉన్నా, ఇతర ఆదాయ మార్గాలు ఉన్నా ఈ కోటా కింద ఉద్యోగం ఇవ్వాల్సిన అవసరం లేదని న్యాయస్థానం వివరించింది. ఈ నియామకం కేవలం ఆ కుటుంబం ఆకలితో అలమటించకుండా చూసేందుకే తప్ప, వారసత్వంగా వచ్చే ఉద్యోగం కాదని కోర్టు ఘాటైన వ్యాఖ్యలు చేసింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పు సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన వివిధ తీర్పులకు అనుగుణంగా ఉంది. ఆర్టికల్ 14, 16 సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగాలు నోటిఫికేషన్ ద్వారా, మెరిట్ ఆధారంగా భర్తీ చేయాలి. కారుణ్య నియామకం అనేది వీటికి ఒక మినహాయింపు మాత్రమే. ఈ మినహాయింపును దుర్వినియోగం చేయకూడదని, అర్హత లేని వారికి ఈ ఉద్యోగాలు ఇస్తే అది రాజ్యాంగ విరుద్ధమని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

### కుటుంబాలపై ప్రభావం

ఈ తీర్పు వల్ల భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలు మరింత అప్రమత్తంగా ఉండాలి. ఏదైనా విషాదం జరిగినప్పుడు బాధలో ఉండి దరఖాస్తు వాయిదా వేయకూడదు. నిర్ణీత గడువులోగా పత్రాలను సమర్పించాలి. కుటుంబ సభ్యులందరి అంగీకారంతో, సరైన వారసుడిని ఎంపిక చేసుకొని దరఖాస్తు చేసుకోవడం ద్వారా అనవసరమైన కోర్టు వివాదాలను నివారించవచ్చు.

కారుణ్య నియామకం అనేది ఒక సామాజిక భద్రతా కవచం. హైకోర్టు తీర్పు ద్వారా అర్హులైన వారికే, అది కూడా సకాలంలో ఉద్యోగం అందేలా చూసే అవకాశం కలిగింది. ప్రభుత్వ ఉద్యోగం లేని, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఈ తీర్పు ఒక రకమైన రక్షణ కల్పిస్తుంది. అనర్హులు ఈ పథకాన్ని వాడుకోకుండా అడ్డుకట్ట వేయడంలో ఇది ఒక మైలురాయిగా నిలుస్తుంది.

# అమెరికా సైనిక కదలికలపై.. ఆ దేశం నిఘా.. ఇరాన్ కు చేరవేసేది ఆ దేశమేనా?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఒకవైపు ప్రపంచ దేశాల ముందు శాంతిని బోధిస్తున్నట్లు కనిపిస్తున్నా, మరోవైపు చైనా తన ఏఐ (ఌ×), సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అమెరికా సైన్యంపై నిఘా పెట్టడం అంతర్జాతీయ భద్రతకు కొత్త సవాలుగా మారింది. ఏప్రిల్, 2026 నాటి తాజా నివేదికల ప్రకారం, పశ్చిమాసియాలో ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం (ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ) తీవ్రతరమైన వేళ, చైనా టెక్ కంపెనీలు అమెరికా సైనిక కదలికలను ఖచ్చితత్వంతో ట్రాక్ చేస్తున్నాయి.

### బహిరంగ సమాచారమే ఆయుధం

చైనా కంపెనీలు ఎటువంటి రహస్య గూఢచారి వ్యవస్థలను కాకుండా, అందుబాటులోని సమాచారాన్నే ఏఐ ద్వారా విశ్లేషిస్తున్నాయి. ఉపగ్రహ చిత్రాలు, ఫ్లైట్ ట్రాకర్లు, నౌకా రవాణా సమాచారాన్ని కృత్రిమ మేధస్సుతో అనుసంధానం చేస్తున్నారు. చైనాకు చెందిన 'జిలిన్' శాటిలైట్ కన్సల్టేషన్ నుంచి భారీగా చిత్రాలను కొనుగోలు చేస్తూ, అమెరికా విమానవాహక నౌకలు, యుద్ధ విమానాలు ఉండే స్థానాలను ఎప్పటికప్పుడు గుర్తిస్తున్నవారు. వాటి గమన తీరును సున్నితంగా పర్యవేక్షిస్తున్నారు. ఏఐ కళ్ల ముందు అదృశ్య విమానాలకు కూడా చోటు లేదు' అని చైనా కంపెనీలు పేర్కొనడం గమనార్హం. అమెరికాకు చెందిన బీ-2 స్టీల్త్ బాంబర్ల మధ్య జరిగిన కమ్యూనికేషన్ కూడా పసిగట్టామని వారు చెప్తుండడం అమెరికాకు కలవరం కలిగిస్తోంది.

### ఇరాన్ కు రహస్య సాయం

బహిరంగంగా తటస్థంగా ఉంటున్నట్లు నటిస్తున్నా, చైనా తన మిత్రదేశమైన ఇరాన్ కు కీలక సమాచారాన్ని చేరవేస్తోంది. అమెరికా సైనిక స్థావరాలు, ఆయుధాల మోహరింపు గురించి చైనా కంపెనీలు సేకరించిన సమాచారం ఇరాన్ తన రక్షణను పటిష్టం చేసుకోవడానికి ఉపయోగపడుతోంది. కేవలం సమాచారమే కాకుండా, మిస్సైల్ విడిభాగాలు, చిప్ మేకింగ్ టూల్స్, రాకెట్ ఇంధనానికి ఉపయోగించే 'సోడియం పర్క్లోరేట్'ను కూడా చైనా ఇరాన్ కు సరఫరా చేస్తున్నట్లు అంతర్జాతీయ సమాజం ఎదుట గుసగుసలాడుతుంది.

### ముప్పు ముంగిట ప్రపంచం!

చైనా ప్రైవేట్ కంపెనీలు ఇలాంటి నిఘా టూల్స్‌ను బహిరంగంగా మార్కెటింగ్ చేయడంపై వాషింగ్టన్ స్పందించింది. చైనాలోని ప్రైవేట్ కంపెనీలు ఆ దేశ సైన్యంతో లోతైన సంబంధాలు కలిగి ఉండటమే ఈ ముప్పునకు కారణం. ఒకప్పుడు ప్రభుత్వాలకు మాత్రమే సాధ్యమైన ఈ స్థాయి నిఘా, ఇప్పుడు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లడం వల్ల భవిష్యత్తులో సైనిక కార్యకలాపాలను రహస్యంగా ఉంచడం అసాధ్యంగా మారనుంది.

### గూఢచర్యానికి కొత్త చిరునామా!


గతంలో ఒక దేశపు సైనిక కదలికలను తెలుసుకోవాలంటే గూఢచారులు లేదంటే అత్యంత ఖరీదైన సైనిక ఉపగ్రహాలు అవసరమయ్యేవి. కానీ ఇప్పుడు ఫ్లైట్ రాడార్ వంటి పబ్లిక్ యాప్స్, వాణిజ్య ఉపగ్రహాల డేటాను ఏఐ ద్వారా విశ్లేషిస్తున్నాయి. దీనివల్ల అమెరికాకు చెందిన అత్యంత రహస్యమైన 'స్టీల్త్' యుద్ధ విమానాలు ఎక్కడ ఉన్నాయి.., విమానవాహక నౌకలు ఏ దిశలో కదులుతున్నాయి.., అనే సమాచారం చిటికెలో చైనా సైన్యానికి చేరుతోంది. ప్రైవేట్ రంగంలో జియోస్పేషియల్ విశ్లేషణ సామర్థ్యం పెరగడం వల్ల భవిష్యత్తులో ఏ దేశమూ తన సైనిక వ్యూహాలను పూర్తిగా రహస్యంగా ఉంచడం అసాధ్యంగా మారనుంది.

### ప్రపంచ దేశాలకు హెచ్చరిక

ఈ ఏఐ నిఘా టూల్స్‌ను చైనా కంపెనీలు బహిరంగంగా మార్కెటింగ్ చేయడం వల్ల కేవలం అమెరికాకే కాకుండా, భారత్ వంటి ఇతర దేశాలకు ముప్పు పొంచి ఉంది. ఏఐ రాకతో ఒకప్పుడు కేవలం ప్రభుత్వాలకే పరిమితమైన నిఘా సామర్థ్యం ఇప్పుడు ప్రైవేటు వ్యక్తులు, సంస్థలకు అందుబాటులోకి వచ్చింది. ఇది ఉగ్రవాద సంస్థలు లేదంటే శత్రు దేశాల చేతుల్లోకి వెళ్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పశ్చిమాసియా యుద్ధంలో ఇరాన్‌కు ఇలాంటి సాంకేతిక సాయం అందడం వల్ల యుద్ధ గమనం మారే అవకాశం ఉందని, ఈ డిజిటల్ యుద్ధ తంత్రాన్ని ఎదుర్కోవడానికి ప్రపంచ దేశాలు కొత్త రక్షణ కవచాలను నిర్మించుకోవాల్సిన అవసరం ఉంది.

ప్రస్తుత పరిస్థితుల్లో యుద్ధం కేవలం సరిహద్దుల్లోనే కాదు, డేటా మరియు ఏఐ ల్యాబ్స్‌లో కూడా జరుగుతోంది. చైనా చేస్తున్న ఈ ఏఐ నిఘా వల్ల అమెరికా తన సైనిక వ్యూహాలను మార్చుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ఓపెన్ సోర్స్ సమాచారాన్ని ఏఐ ఎంత శక్తివంతమైన ఆయుధంగా మార్చగలదో ఈ పరిణామాలు నిరూపిస్తున్నాయి. ఇది కేవలం అమెరికాకే కాదు, రేపు భారత్ వంటి ఇతర దేశాల భద్రతపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది.

# ఎమ్మెల్యేలూ... ఇక, ఫుల్ టైమ్ 'బిజినెస్'.. !



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరి.. 23 నెలలు అవుతున్నాయి. ఇప్పటి వరకు ఎమ్మెల్యేలు, ఎంపీ లు ఏం చేశారంటే.. సొంత వ్యాపారాలు.. వ్యవహారాల్లోనే మునిగి తేలుతున్నారని.. సాక్షాత్తూ.. సీఎం చంద్ర బాబే తరచుగా చెబుతున్నారు. వారిని పనితీరు మార్చుకోవాలని కూడా ఆయన అంటున్నారు. ప్రజలకు చేరువ అవ్వాలని.. ప్రజల చుట్టూ తిరిగితేనే.. వచ్చే ఎన్నికల్లో టికెట్లు వస్తాయని కూడా తేల్చేస్తున్నారు. అయినప్పటికీ.. చాలా వరకునాయకులు ఏదో ముక్తసరిగా, కంటితుడుపుగానే వ్యవహరిస్తున్నారు. ఈ పరి ణామం ఇలా సాగుతుంటే.. ఇప్పుడు మరింతగా వారికి ఫ్రీడమ్ వచ్చింది. ఇప్పుడు నియోజకవర్గాల్లో తిరిగినా.. ప్రయోజనం లేదని ఒకరిద్దరు నాయకులు వ్యాఖ్యానించడం గమనార్హం. వచ్చే ఎన్నికల నాటికి.. నియోజకవర్గాల ముఖ చిత్రం పూర్తిగా మారనుంది. విభజన చట్టంలో పేర్కొన్నట్టుగా కొత్త నియోజకవర్గాలు 50 కాకుండా.. ఏకంగా 88 పెరగనున్నాయి. అంటే.. ఇప్పుడున్న ఏ నియోజకవర్గమైనా.. అలానే ఉంటుందన్న గ్యారెంటీ లేదు. ఇక, మండలాల విభ జన కూడా జరగనుంది. దీనికితోడు.. మహిళా రిజర్వేషన్, వారికి కేటాయించే ప్రత్యేక నియోజకవర్గాలు వంటివి కూడా.. తెరమీదికి వచ్చాయి.

అంటే.. ఒక రకంగా ఇప్పుడు ఉన్న ఏ అసెంబ్లీ, ఏ పార్లమెంటు నియోజకవర్గం కూడా వచ్చే ఎన్నికల నాటికి యథాతథంగా ఉండే అవకాశం లేదు. ఖచ్చితంగా మార్పు లు జరగనున్నాయి. జనరల్ నియోజకవర్గాల్లో ఎస్సీ స్థానాలు వచ్చినా ఆశ్చర్యం లేదు. లేదా మహిళలకు కేటాయించినా.. ఆశ్చర్యం లేదు. ఈ పరిణామం ఇప్పుడు సిట్టింగు ఎమ్మెల్యేలకు అందివచ్చిన వరంగా మారింది. వారు చక్కగా ఎంజాయ్ చేసేందుకు మంచి అవకాశం లభించింది. --ఇప్పుడే నియోజకవర్గంలో పర్యటించి ఏం చేస్తాం. వచ్చే ఎన్నికల నాటికి రాజెవరో..రెడ్డెవరో.. అసలు నియోజకవర్గం ఉంటుందో ఉండదో-- అనే టాక్ బలంగా వినిపిస్తోంది.

ఫలితంగా.. వారు మరింత ఎక్కువగా తమ వ్యాపారాలు వ్యవహారాలు చేసుకునేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇప్పటి నుంచి నియోజకవర్గంలో తిరిగినా ప్రయోజనం లేదని భావిస్తున్నవారే ఎక్కువగా కనిపిస్తున్నారు. తాము కష్టపడి ప్రజల మధ్యకువెళ్లినా.. వచ్చే ఎన్నికల నాటికి పరిస్థితి మారే అవకాశం ఉంటుందన్న చర్చ జోరుగా సాగుతోంది. సో.. మొత్తంగా పునర్విభజన నాయకులకు కలిసివచ్చేలా చేసింది.

# రాజీవా-రమేషా.. జోగి కుంటుంబంలో టికెట్ పోరు.. !



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ నాయకుడు, ఫైర్ బ్రాండ్ నేత, మాజీ మంత్రి జోగి రమేష్.. కుటుంబంలో రాజకీయ వివాదం ముసురుకుందా? టికెట్ కోసం తండ్రీ కొడుకులు.. వాదులాడుకుంటున్నారా? అంటే.. అవుననే అంటున్నారు వైసీపీ నాయకులు. ఇది కొంత చిత్రంగానే ఉన్నా.. వాస్తవమని తెలుస్తోంది. జోగి రమేష్ వచ్చే ఎన్నికల్లో మైలవరం నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని భావించారు. వాస్తవానికి ఆయన తనకు కలిసి వచ్చిన నియోజకవర్గంగా చెబుతున్నారు.గత 2019 ఎన్నికల్లో పెడన నుంచి పోటీ చేసిన జోగి.. విజయం దక్కించుకున్నారు. తర్వాత.. ఎన్నికల్లో ఆయన మైలవరం నుంచి పోటీ చేశారు. అయితే.. ఆ ఎన్నికల్లో ఆయన ఓడిపోయారు. ప్రస్తుతం వివిధ కేసుల్లో ఆయన చిక్కుకున్న విషయం తెలిసిందే. నకిలీ మద్యం నుంచి అగ్రిగోల్డ్ భూముల వరకు కూడా పలు కేసుల్లో ఆయన ఉన్నారు. ప్రస్తుతం బెయిల్‌పై ఉన్న ఆయన.. వచ్చే ఎన్నికలపై దృష్టి పెట్టారు.అయితే.. గత ఎన్నికల్లోనే తన కుమారుడిని బరిలోకి తీసుకురావాలని అనుకున్నప్పటికీ.. జగన్ అవకాశం ఇవ్వలేదు. దీంతో రమేష్ పోటీ చేశారు. కానీ, వచ్చే ఎన్నికల్లో కూడా ఇదే ఫార్ములా అవలంభిస్తామని ఇటీవల పార్టీ అధినేత చెప్పుకొచ్చారు. అయితే.. ఈ ఫార్ములా ఒక్క జోగికేనా.. మిగిలిన వారికి కూడానా అనేది తెలియాల్సి ఉంది. దీంతో వచ్చే ఎన్నికల్లో ఒక టికెట్టే లభిస్తే.. అది తనకేనని రాజీవ్ పట్టుబడుతున్నారని సమాచారం.అది కూడా మైలవరం అయితే.. తన గెలుపు పక్కా అని రాజీవ్ అంచనా వేసుకుంటున్నారు. కానీ, రమేష్ మాత్రం.. ఈ ఒక్కసారికి తనే పోటీ చేస్తానని.. రెండో టికెట్ ఇస్తే.. నువ్వ పోటీ చేయాలని కుమారుడికి తే ల్చి చెప్పినట్టు సమాచారం. ఈ వ్యవహారంపై ఇంట్లో పెద్ద రచ్చ సాగిందని పార్టీలో గుసగుస వినిపిస్తోంది. అయితే.. దీని వెనుక ఏదైనా వ్యూహం ఉందా? అనే అంశంకూడా చర్చకు దారి తీసింది. ఇంట్లో గొడవ పడితే.. అది వైసీపీ అధినేతకు చేరి.. తమ కుటుంబాన్ని ఓదార్చేందుకు.. సానుభూతి చూపించేందుకు రెండు టికెట్లు ఇచ్చినా ఇచ్చే అవకాశం ఉందన్న వ్యూహంతోనే జోగి ఆయన కుమారుడు ఈ విధమైన రగడకు తెరదీశారన్న చర్చ కూడా సాగుతోంది.

# కుమారుల చేతిలో తండ్రి హతం.. వివాహేతర సంబంధమే కారణం..



**హైదరాబాద్ పెన్ పవర్:** కుటుంబ గౌరవం మరియు నైతికత పేరుతో సొంత తండ్రి ప్రాణాలనే తీయడం అనేది అత్యంత విషాదకరమైన, దిగ్భ్రాంతికలిగించే విషయం. జయశంకర్ భూపాలపల్లి జిల్లా, రేగొండ మండలం, రేపాక గ్రామంలో జరిగిన ఈ ఘటన, క్షణికావేశం ఒక కుటుంబాన్ని ఎలా చిన్నాభిన్నం చేస్తుందో నిరూపిస్తోంది. తండ్రి ప్రవర్తనపై అసంతృప్తి ఉన్నప్పటికీ, చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని హత్యకు పాల్పడడం వల్ల ఇప్పుడు ఆ కుమారులు తమ జీవితాలను అంధకారంలోకి నెట్టుకున్నారు. ఈ దారుణ ఘటన, దాని వెనుక ఉన్న సామాజిక కోణాలపై విశ్లేషిస్తే..

**హైదరాబాద్ నుండి రేపాకకు..**

ఈ వివాదం కుటుంబ సభ్యుల మధ్య ఉన్న దూరం, మనస్పర్థల వల్ల మొదలైంది. మృతుడు చేరాలు రేపాక గ్రామంలో ఒంటరిగా నివసిస్తుండగా, అతని భార్య హైదరాబాద్‌లో కుమారుల వద్ద ఉంటోంది. తండ్రి మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడనే విషయం కుమారులకు తెలిసింది. ఇది వారిలో ఆగ్రహాన్ని కలిగించింది. గ్రామానికి వచ్చిన కుమారులు, తన తండ్రి ఆ మహిళతో కలిసి ఉండడాన్ని గమనించి ఒక్కసారిగా దాడి చేశారు.

కుమారులు చేసిన దాడిలో చేరాలుతో పాటు ఆ మహిళ కూడా తీవ్రంగా గాయపడింది. తీవ్ర గాయాలైన వారిని వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి చేరాలు మరణించాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న రేగొండ పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించారు. నిందితులైన కుమారుల కోసం గాలింపు చేపట్టారు.

ఇలాంటి ఘటనలు సమాజంలో పెరుగుతున్న అసహనాన్ని సూచిస్తున్నాయి. తండ్రి ప్రవర్తన తప్పు అనిపించినప్పుడు పెద్దల ద్వారా లేదా చట్టపరంగా పరిష్కరించుకోవాలే తప్ప, ప్రాణాలు తీయడం వల్ల పరిష్కారం కాదు.. అది పరిష్కారం కకపోగా.. అతి పెద్ద సమస్యకు దారితీస్తుంది. ఈ హత్య వల్ల తండ్రి ప్రాణాలు కోల్పోగా, కుమారులు జైలుకు వెళ్లారు. మళ్లీ తల్లి ఒంటరిగా మిగిలిపోయింది. ఇలాంటి ఘాతుకాల వల్ల ఆ కుటుంబంలోని మహిళలు (తల్లి, కోడళ్లు) పిల్లలు అనాథలుగా మారిపోతారు. గ్రామీణ ప్రాంతాల్లో 'పరువు' కోసం చేసే ఇలాంటి దాడులు మనుషుల మధ్య సంబంధాలను రక్తసిక్తం చేస్తున్నాయి.

**మారుతున్న సామాజిక విలువలు**

తండ్రి ప్రవర్తన సమాజంలో తమకు తలవంపులు తెస్తుందనే ఆవేదనతో కుమారులు ఈ దారుణానికి ఒడిగట్టారా లేక తల్లికి అన్యాయం జరుగుతుందని ఒడిగట్టారా? అయితే, ఒక తప్పును సరిదిద్దడానికి మరో పెద్ద తప్పు (హత్య) చేయడం వల్ల సమస్య పరిష్కారం కాలేదు సరికదా.. రెట్టింపు పెరిగింది. దీనివల్ల ఆ కుటుంబంలోని వారు వివక్షను ఎదుర్కోవాల్సి వస్తుంది. పరువు కోసం ప్రాణాలు తీయడం మనుషుల్లో పెరుగుతున్న అసహనానికి నిదర్శనం.

**నిందితుల పరిస్థితి!**

ప్రస్తుతం రేగొండ పోలీసులు హత్య కేసు కింద నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితులైన కుమారులు తండ్రిని చంపినట్లు రుజువైతే, వారికి జీవిత ఖైదు లేదంటే కఠిన కారాగార శిక్ష పడే అవకాశం ఉంది. ఒకవైపు తండ్రి మరణం, మరోవైపు కుమారులు జైలు పాలవ్వడం వల్ల ఆ కుటుంబం ఆర్థికంగా, మానసికగా పూర్తిగా కుప్పకూలుతుంది. ఆవేశం వచ్చినప్పుడు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం వల్ల కలిగే నష్టం ఎంత తీవ్రంగా ఉంటుందో నిరూపితమైంది. వివాహేతర సంబంధాలు కుటుంబాల్లో చిచ్చు పెడుతున్న మాట వాస్తవమే.., కానీ దానికి హత్యే పరిష్కారం కాదు. భూపాలపల్లి జిల్లాలో జరిగిన ఈ ఘటన ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తోంది. కన్న తండ్రిని చంపిన కుమారులు ఇప్పుడు చట్టం ఎదుట నేరస్తులుగా నిలబడాల్సి ఉంటుంది. సమాజంలో వారి గౌరవం కూడా దెబ్బతింటుంది. తండ్రి తప్పుడు చేశాడా? లేదా? అన్న విషయాలు చాలా మందికి తెలియకపోవచ్చు.. కానీ వీరు ఒకరిని చంపి జైలుకు వెళ్లొచ్చారన్న విషయం మాత్రం అందరికీ తెలుస్తుంది. సమాజంలో నైతిక విలువలతో పాటు, సహనం, చట్టం పట్ల గౌరవం పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# తమిళ సమరంలో జనసేనాని ఎంట్రీ



**హైదరాబాద్ పెన్ పవర్:** తమిళనాడు ఎన్నికలు ఒక కీలక దశకు చేరుకున్నాయి. ఈ నెల 23వ అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించనున్నారు. దానికి నలభై ఎనిమిది గంటల ముందు అంటే 21న సాయంత్రం నాలుగు గంటలతో ప్రచారానికి పరిసమాప్తం అవుతుంది. గట్టిగా చూస్తే పదిహేను రోజుల సమయం లేదు. ఇక దక్షిణాదిన పెద్ద రాష్ట్రం అయిన తమిళనాడుకు 234 సీట్లు ఉన్నాయి. భౌగోళికంగా పెద్ద ప్రాంతం కావడంతో పాటు అనేక ప్రాంతాలు పరిస్థితులు రాజకీయ స్వరూప స్వభావాలలో తేడా ఉంటుంది. అలాగే సామాజిక సమీకరణలు కూడా భిన్నంగా ఒక్కోచోట ఒక్కోలా ఉంటాయి.

**భీకరమైన పోరు :**

ఇక తమిళనాడులో 2026 అసెంబ్లీ ఎన్నికలు ఒక ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ఈ ఎన్నికలలో భీకరమైన పోరు సాగనుంది. అధికార డీఎంకే బలంగా ఉంది. అనేక ఇతర పార్టీలను కలుపుకుని మరీ పటిష్టం అయింది. ఇక ప్రతిపక్ష అన్నా డీఎంకే సంగతి చూస్తే కనుక గ్రామీణ ప్రాంతాలలో మొదటి నుంచి బలం ఉంది. నాయకత్వంతో సంబంధం లేకుండా క్యాడర్ అటు డీఎంకేకు ఇటు అన్నా డీఎంకేకు మధ్య చీలిపోయారు. దాంతో ఈ రెండు పార్టీలకే చెరో నలభై ఓటు షేర్ కచ్చితంగా ఉన్న స్థితి కనిపిస్తోంది. ఈ మధ్యలో కొత్త పార్టీగా తమిళ దళపతి విజయ్ స్థాపించిన టీవీకే ఉంది. ఆ పార్టీకి విజయ్ సూపర్ స్టారిజమే ప్రధాన బలం. అంతే కాదు ఆయన చెబుతున్న ద్రవిడ వాదం మరో అనుకూల అంశం కానుంది. యువతతో పాటు జెడ్ జెన్ ఎక్కువగా విజయ్ పార్టీ వైపు ఉన్నారని అంచనాలు ఉన్నాయి.

**సీన్ లోకి పవన్ :**

ఇల త్రిముఖ పోరుగా ఉన్న తమిళనాడు సీమలోని ఎన్నికల సీన్ లోకి ఏపీ ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎంట్రీ ఇస్తున్నారు. ఆయన ఎన్డీయేలో ముఖ్య భాగస్వామిగా ఉన్నారు. దాంతో ఏపీ పొరుగున ఉన్న తమిళనాడులో పవన్ ద్వారా ప్రచారం చేయించి లాభపడాలని ఎన్డీయే జాతీయ స్థాయి పెద్దలు నిర్ణయించడంతో పవన్ ప్రచారానికి వెళ్తున్నారు. ఆయన ఏప్రిల్ 6న తమిళనాడులోని తెలుగు వారు ఎక్కువగా నివసించే ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం చేస్తారు అని అంటున్నారు. ఆయన ప్రచారం నాగర్ కోయిల్ నియోజకవర్గంలో సాగుతుందని చెబుతున్నారు. బీజేపీ అభ్యర్థి ఎం ఆర్ గాంధీ తరఫున పవన్ ప్రచారం చేస్తారు. పవన్ కి సినీ క్రేజ్ తో పాటు పొలిటికల్ గా ఉన్న ఇమేజ్ తో బీజేపీకి ఎన్డీయేకి లబ్ది చేకూరుతుందని భావిస్తున్నారు. దాంతో పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారంలో ఏ రకమైన సంచలనాలు నమోదు అవుతాయో చూడాల్సి ఉంది.

**మరో విడత సైతం :**

తమిళనాడులో పవన్ కళ్యాణ్ ప్రచారం లో తొలి విడతగా దీనిని చెబుతున్నారు. ఇంకా ఎన్నికల ప్రచారానికి మరి కొన్ని రోజులు ఉన్నందున మలి విడత ప్రచారానికి కూడా ఆయన రావచ్చు అని అంటున్నారు. బీజేపీ అభ్యర్థులు పోటీ చేస్తున్న ప్రాంతాలలో పవన్ ప్రచారం చేస్తారు అని అంటున్నారు. అదే సమయంలో అన్నా డీఎంకే తో కూడిన కూటమి అభ్యర్థుల కోసం బహిరంగ సభలలో కూడా పాల్గొనే వీలు ఉందని అంటున్నారు. మొత్తానికి తమిళనాడు రాజకీయం అంటే సినీ గ్లామర్ విత్ పొలిటికల్ స్టైల్. పవన్ కళ్యాణ్ ఏపీలో ఈ రెండింటినీ మిక్స్ చేసి విజయం అందుకున్నారు. ఆయన గతంలో ఎక్కడ ప్రచారం చేసినా విజయాలే నమోదు అయ్యాయి దాంతో ఈసారి కూడా ఎన్ డీయేకు ఆయన భారీ లాభం చేకూరుస్తారా అన్న చర్చ సాగుతోంది అంతే కాదు ఆయన ఎన్నికల ప్రచారంలో ఏ అంశాలను ముందుకు తీసుకుని వస్తారు అన్నది కూడా ఇంకో చర్చగా ఉంది.

# బరువు తగ్గించే సూపర్ మెడిసిన్.. కానీ హెల్త్‌పై భారీ ప్రభావం ఉందా?




**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ రోజుల్లో బరువు తగ్గడం అనేది ఒక పెద్ద సవాలుగా మారింది. వ్యాయామం చేసే ఓపిక, డైటింగ్ చేసే టైం లేక చాలామంది షార్ట్ కట్స్ వెతుక్కుంటున్నారు. ఈ క్రమంలోనే 'మౌంజారో' వంటి ఇంజెక్షన్లు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. మూడు నెలల్లో 10 కిలోల బరువు తగ్గొచ్చన్న ప్రచారంతో యువత, ముఖ్యంగా పెళ్లికి సిద్ధమయ్యే వధువులు వీటి వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే, అందం కోసం పడుతున్న ఈ ఆరాటం ప్రాణాల మీదకు తెస్తోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ..

**షార్ట్ కట్ వెయిట్ లాస్.. అసలు నిజం ఏంటి?:**

మౌంజారో ఇంజెక్షన్ అనేది నిజానికి టైప్-2 డయాబెటిస్ ఉన్న రోగుల కోసం తయారు చేసిన మందు. ఇది రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడానికి వాడతారు. అయితే, ఇది ఆకలిని తగ్గించి బరువు తగ్గడానికి కూడా తోడ్పడుతుందని తెలియడంతో, ఇప్పుడు బరువు తగ్గాలనుకునే వారు దీనిని ఒక మ్యాజిక్ డ్రగ్‌లా వాడుతున్నారు. ఇక కేవలం ఫ్యాన్సీ దుస్తుల్లో సన్నగా కనిపించాలని, ఫోటోలకు స్లిమ్‌గా ఫోజులివ్వాలని డాక్టర్ల సలహా లేకుండానే వీటిని తీసుకుంటున్నారు. కానీ ఇది మ్యాజిక్ కాదు, శరీర సహజ ప్రక్రియలను మార్చే ఒక మెడికల్ డ్రగ్ అని గుర్తించాలి.

**ప్రాణాల మీదకు తెస్తున్న వెడ్డింగ్ ప్యాకేజీలు:**

ప్రస్తుతం కొన్ని క్లినిక్‌లు లాభాల కోసం 'వెడ్డింగ్ వెయిట్ లాస్ ప్యాకేజీల' పేరుతో ఈ ఇంజెక్షన్లను విచ్చలవిడిగా ప్రోత్సహిస్తున్నాయి. పెళ్లికి నెల రోజుల ముందు జిమ్‌కు వెళ్లే టైం లేని వారికి ఇదొక వరమని నమ్మిస్తున్నారు. ముంబైలో ఒక యువతి ఇలాగే ఇంజెక్షన్ తీసుకుని 10 కిలోలు తగ్గింది కానీ, ఆ తర్వాత తీవ్రమైన హార్మోన్ల అసమతుల్యత, విపరీతమైన నీరసంతో తన పెళ్లి ఆనందాన్ని కూడా కోల్పోయింది. డాక్టర్ల పర్యవేక్షణ లేకుండా ఇలాంటి షార్ట్ కట్స్ తీసుకోవడం వల్ల శరీరం లోపల పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉంది.

**ఆకర్షణీయమైన ప్రకటనలు.. చేదు నిజాలు:**

యూట్యూబర్లు తమ అనుభవాలను చెబుతూ ఈ ఇంజెక్షన్ల వల్ల అద్భుతాలు జరుగుతాయని ప్రచారం చేస్తున్నారు. అయితే, వారు కేవలం బరువు తగ్గడం గురించే చెబుతారు కానీ, ఆ తర్వాత వచ్చే సైడ్ ఎఫెక్ట్స్ గురించి దాటవేస్తారు. ఇక ఈ మందులు ఆకలిని చంపేయడం వల్ల శరీరానికి అందాల్సిన పోషకాలు అందవు. ఫలితంగా జుట్టు రాలడం, చర్మం వాడిపోవడం, మూడ్ స్వింగ్స్ వంటి సమస్యలు ఎదురవుతాయి. ఇన్స్టంట్‌గా బరువు తగ్గడం అనేది చూడటానికి బాగున్నా, అది ఆరోగ్యానికి ఒక పెద్ద డిజాస్టర్ అని వైద్యులు స్పష్టం చేస్తున్నారు.

**శాశ్వత మార్పు కావాలంటే సహజ మార్గమే మేలు:**

బరువు తగ్గడం అనేది ఒక క్రమశిక్షణతో కూడిన ప్రక్రియ. ఇంజెక్షన్లతో పది కిలోలు తగ్గడం అనేది తాత్కాలికమే. ఆ మందు వాడటం ఆపేయగానే మళ్లీ బరువు పెరగడమే కాకుండా, మెటబాలిజం కూడా దెబ్బతింటుంది. నిజంగా ఫిట్‌గా ఉండాలనుకుంటే పోషకాహారం, సరైన వ్యాయామం మాత్రమే సరైన మార్గాలు. కేవలం ఒక రోజు పెళ్లి వేడుకలో బాగుండాలని జీవితకాలం అనారోగ్యంతో బాధపడటం అవివేకం. వైద్యుల పర్యవేక్షణ లేకుండా ఇలాంటి మందులు వాడటం అంటే మన చేతులతో మనమే ఆరోగ్యాన్ని పాడు చేసుకోవడమే.అందం కంటే ఆరోగ్యమే ముఖ్యం. ఇన్స్టంట్ బరువు కోసం షార్ట్ కట్స్ వెతికితే అవి షార్ట్ సర్క్యూట్‌లా మన జీవితాన్నే ఇబ్బందుల్లో పడేస్తాయి. కాబట్టి ప్రచారాలను నమ్మి మోసపోకుండా, సహజ పద్ధతుల్లో బరువు తగ్గడానికే ప్రాధాన్యత ఇవ్వండి. పది కిలోల వెయిట్ లాస్ కంటే, పది కాలాల పాటు ఆరోగ్యంగా ఉండటమే కదా అసలైన సక్సెస్!

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# ఆకివీడులో హై అలర్ట్.. భారీగా పోలీసులు.. అసలు ఏం జరుగుతోంది..



**హైదరాబాద్ పెన్ పవర్:** పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు పట్టణంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గత కొన్ని రోజులుగా ఓ ఆలయానికి సంబంధించిన వివాదం తీవ్ర రూపం దాల్చిన నేపథ్యంలో పరిస్థితి రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే సోషల్ మీడియాలో "చలో ఆకివీడు" అంటూ తెలియని వ్యక్తులు పిలుపునివ్వడం మరింత కలకలం రేపింది. ఈ పిలుపు వెనుక ఎవరు ఉన్నారన్నది ఇంకా స్పష్టత రాకపోవడంతో అనేక ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి. ఆలయ వివాదం మత సంబంధిత అంశంగా ఉండటం వల్ల ఎక్కడైనా ఉద్రిక్తతలు చెలరేగే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆకివీడు పట్టణంలో భారీగా పోలీసులు మోహరించారు. ఇప్పటికే పట్టణంలో 144 సెక్షన్ అమల్లో ఉండగా ఎలాంటి గుంపులు చేరకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ప్రధాన కూడళ్ల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఈ వివాదానికి ఆరంభం శ్రీరామనవమి రోజున చోటుచేసుకున్న ఘటన. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు ఆకివీడులోని ఓ రామాలయానికి వెళ్లి శ్రీరాముడి విగ్రహానికి పూలమాలలు అర్పించేందుకు ప్రయత్నించారు. అయితే అప్పటికే ఆలయానికి సంబంధించిన వివాదం కొనసాగుతుండటంతో స్థానికులలో కొందరు ఆయనను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఈ ఘటన క్రమంగా ఉద్రిక్తతలకు దారి తీసింది. ఈ సమయంలో కొందరు వ్యక్తులు మేకులు, ఇతర ఆయుధాలతో దాడికి యత్నించగా, కూటమి నేతలు గాయపడ్డారు. ఈ దాడి రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న నాయకుడిపై దాడి జరగడం పట్ల అన్ని వర్గాల నుంచి ఖండనలు వెల్లువెత్తాయి. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న పోలీసులు, వెంటనే చర్యలు చేపట్టి 21 మందిపై కేసులు నమోదు చేసి అరెస్టులు చేశారు. ఇప్పటికే పరిస్థితి సున్నితంగా ఉండటంతో, ఆకివీడులో పోలీసులు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ఇదే సమయంలో సోషల్ మీడియాలో వచ్చిన "చలో ఆకివీడు" పిలుపు మరింత ఆందోళన కలిగిస్తోంది. ఈ పిలుపు ఎవరి నుంచి వచ్చిందన్నది తెలియకపోయినా దాని ప్రభావం ఎలా ఉంటుందోనన్న ఆందోళన అధికారుల్లో కనిపిస్తోంది. అయితే డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు నుంచి ఎటువంటి పిలుపు రాలేదని, ఆయన ఎలాంటి ప్రకటన చేయలేదని స్పష్టం అయింది. అలాగే ఏ రాజకీయ లేదా సామాజిక సంస్థలు కూడా అధికారికంగా ఈ పిలుపును ప్రకటించలేదు. అయినప్పటికీ ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా డీఎస్పీ రఘువీర్ విష్ణు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆకివీడు పూర్తిగా పోలీసుల నియంత్రణలో ఉంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఈ పరిణామాల మధ్య స్థానిక ప్రజల్లో ఆందోళన, ఉత్కంఠ నెలకొన్నాయి. పరిస్థితులు ఎటు దారితీస్తాయోనన్న టెన్షన్ మధ్య, పోలీసులు శాంతి భద్రతలను కాపాడేందుకు కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తున్నారు.

# విదేశాలకు వెళ్తే.. అర్చకత్వం కుదరదు..

## ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సంచలన తీర్పు..




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆలయ మర్యాదలు, ఆగమ శాస్త్ర నిబంధనల విషయంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పు ఇప్పుడు భక్తి, ధార్మిక వర్గాల్లో అతిపెద్ద చర్చకు దారితీస్తోంది. విదేశాలకు వెళ్లి వచ్చిన అర్చకులను ఆలయ గర్భాలయాల్లోకి అనుమతించవద్దనే శృంగేరి శారదా పీఠం మార్గదర్శకాలు, దేవాదాయ శాఖ పాత సర్క్యులర్‌ను అమలు చేయాలని జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ఆదేశించడం గమనార్హం. కేవలం విదేశీయానమే కాకుండా, ఒక అర్చకుడికి ఉండాల్సిన ఆధ్యాత్మిక క్రమశిక్షణపై ఈ తీర్పు స్పష్టతనిచ్చిందని చర్చ జరుగుతోంది. ఈ వివాదం వెనుక ఉన్న నేపథ్యం, కోర్టు పేర్కొన్న నిబంధనల గురించి తెలుసుకుందాం..

### గర్భాలయ ప్రవేశానికి అడ్డంకి!

హిందూ ధర్మశాస్త్రాల ప్రకారం.., గర్భాలయంలో పూజలు నిర్వహించే అర్చకులకు కొన్ని ప్రత్యేక నియమాలు ఉంటాయి. విదేశాలకు వెళ్లిన అర్చకులు తిరిగి వచ్చాక ప్రధాన గర్భాలయంలోకి ప్రవేశించి పూజలు చేయడానికి వీల్లేదు. ఒకవేళ తప్పనిసరి పరిస్థితుల్లో విదేశాలకు వెళ్లినా, తిరిగి వచ్చాక వారిని కేవలం ఆలయ ప్రాంగణం వెలుపల జరిగే వ్రతాలు, కల్యాణాలు లేదంటే ఇతర పూజలకు మాత్రమే అనుమతిస్తారు. కానీ 'మూలవిరాట్టు' ఉన్న గర్భాలయంలోకి అనుమతి ఉండదు.

### శృంగేరి పీఠం 'ప్రామాణిక'మా!

శృంగేరి శారదా పీఠం జగద్గురువులు శ్రీ భారతీ తీర్థ మహాస్వామి 2024, డిసెంబర్‌లో విడుదల చేసిన 'ప్రామాణిక' ఈ తీర్పులో కీలకంగా మారింది. గర్భాలయంలో పూజలు చేసే అర్హత ఉండాలంటే రోజుకు మూడు సార్లు (త్రికాల) సంధ్యావందనం చేయాలి, గురు ఉపదేశ మంత్ర జపం, వేద అధ్యయనం తప్పనిసరిగా పాటించాలి. శాస్త్రోక్తమైన ఆహార నియమాలు పాటించడమే కాకుండా, సంప్రదాయానికి విరుద్ధంగా ముఖ క్షవరం చేసుకోవడం లేదా జుట్టు కత్తిరించుకోవడం వంటివి చేసిన వారు గర్భాలయ అర్చకత్వానికి అనర్హులుగా ఆ ప్రామాణికంలో ఉన్నాయి. విదేశాలకు వెళ్లినప్పుడు ఆహార నియమాలు, అనుష్ఠానాలు తప్పే అవకాశం ఉన్నందున, వారిని గర్భాలయ పూజల నుంచి దూరంగా ఉంచాలని ఈ నియమావళి చెబుతోంది.

### కేసు పూర్వాపరాలు..

విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి చెందిన సుబ్రహ్మణ్యం సోమయాజి దాఖలు చేసిన పిటిషన్ విచారిస్తూ కోర్టు ఈ ఉత్తర్వులు ఇచ్చింది. 2010, నవంబర్ 10న దేవాదాయ శాఖ జారీ చేసిన సర్క్యులర్‌ను ఇప్పటి వరకు సరిగ్గా అమలు చేయడం లేదని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇకపై ఈ నిబంధనలను ఉల్లంఘించకుండా చూడాల్సిన బాధ్యత దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి మరియు కమిషనర్‌పై ఉంటుందని స్పష్టం చేసింది. దేవాదాయ శాఖ తరపు న్యాయవాది కూడా ఈ నిబంధనలను పాటిస్తామని కోర్టుకు హామీ ఇచ్చారు. అయితే ఈ తీర్పుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఆలయాలు అంటే కేవలం భవనాలు కావు.. అవి శక్తి కేంద్రాలు.. అక్కడ పూజలు చేసే వారు అత్యంత పవిత్రంగా ఉండాలని భక్తులు కోరుకోవడం సహజం. ఈ తీర్పు ఆగమ శాస్త్రాల గౌరవాన్ని కాపాడుతుందని ధార్మిక వేత్తలు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచం ఒక గ్లోబల్ విలేజ్‌గా మారిన తరుణంలో, తమ పిల్లల వద్దకో లేదా ఇతర ధార్మిక కార్యక్రమాలకో విదేశాలకు వెళ్లే అర్చకుల పరిస్థితి ఏంటనే ప్రశ్న కూడా తలెత్తుతోంది. అయితే, వృత్తి కంటే 'ధర్మం', 'నియమం' ముఖ్యమని పీఠాధిపతులు స్పష్టం చేస్తున్నారు.కోర్టు తీర్పు, శృంగేరి పీఠం మార్గదర్శకాలు అర్చకత్వంలో ఉండాల్సిన ఆధ్యాత్మిక లోతును గుర్తు చేస్తున్నాయి. గర్భాలయం అనేది అత్యంత పవిత్రమైనది, అక్కడ పనిచేసే వారు లోక వ్యవహారాలకు అతీతంగా, కఠిన నియమాలను పాటించాలనేది ఈ తీర్పు సారాంశం. దీనివల్ల రాబోయే రోజుల్లో పెద్ద దేవాలయాల్లో అర్చకుల నియామకాలు మరియు వారి జీవనశైలిలో మార్పులు వచ్చే అవకాశం ఉంది.

# డేటా వాడంలో ప్రపంచంలో నె. 2 భారత్.. నోకియా సర్వేలో ఆసక్తికర విషయాలు..




**హైదరాబాద్ పెన్ పవర్:** ఒకప్పుడు కేవలం ఫోన్ కాల్స్, మెసేజ్‌కే పరిమితమైన మన మొబైల్ వాడకం, ఇప్పుడు డేటాతోనే ప్రపంచాన్ని చుట్టేస్తోంది. నోకియా తన 13వ వార్షిక మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ ఇండెక్స్ లో వెల్లడించిన గణాంకాలు చూస్తుంటే భారతీయులు డేటా వాడకంలో ప్రపంచానికే పాఠాలు చెబుతున్నారని అనిపించకమానదు. సగటున ఒక భారతీయుడు నెలకు 31 జీబీ కంటే ఎక్కువ డేటాను ఖర్చు చేస్తున్నారంటే, మన డిజిటల్ విప్లవం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. 5జీ సేవల విస్తరణ, చవకైన స్మార్ట్‌ఫోన్ల లభ్యతపై నోకియా నివేదికలోని ఆసక్తికరమైన అంశాలు కనిపించాయి.

### 31 జీబీ మార్కు దాటేశాం..

భారత్‌లో నెలవారీ డేటా వినియోగం ఐదేళ్లలో కనీవినీ ఎరుగని రీతిలో పెరిగింది. 2024లో సగటున 27.5 జీబీగా ఉన్న డేటా వినియోగం, 2025లో 31 జీబీ దాటిపోయింది. ఐదేళ్లలో 18 శాతం సమ్మిళిత వార్షిక వృద్ధి రేటును సూచిస్తోంది. దేశంలో మొత్తం మొబైల్ డేటా రద్దీ నెలకు 27 ఎక్సాబైట్స్ దాటిపోయింది. అంటే భారతీయులు ఇంటర్నెట్‌లో గడుపుతున్న సమయం, చూస్తున్న వీడియోల సంఖ్య విపరీతంగా పెరిగిపోయిందని అర్థం.

### ప్రపంచంలోనే రెండో స్థానం!

5జీ సేవల రాకతో డేటా వేగం పెరగడమే కాకుండా, వినియోగం కూడా ఊహించని రీతిలో పెరిగింది. 5జీ వినియోగదార్ల సంఖ్యలోనూ, 5జీ డేటా వినియోగంలోనూ భారత్ ప్రపంచంలోనే రెండో స్థానంలో నిలవడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. మొత్తం మొబైల్ డేటా రద్దీలో 5జీ వాటా దాదాపు 47 శాతానికి చేరుకుంది. 5జీ డేటా రద్దీ ఏడాదిలోనే 70 శాతం పెరిగి 12.9 ఎక్సాబైట్స్‌కు చేరడం విశేషం. ఇళ్లలో వైఫై లాగా వాడే 5జీ ఎఫ్‌డబ్ల్యూఏ వినియోగం ఏటా రెట్టింపుగా పెరుగుతోంది. మొత్తం 5జీ డేటాలో దీని వాటా 25 శాతం దాటేసింది.

### స్మార్ట్‌ఫోన్ల విప్లవం!

డేటా వాడకంలో మెట్రో నగరాలు ఇంకా అగ్రస్థానంలోనే కొనసాగుతున్నాయి. దేశంలోని మొత్తం మొబైల్ డేటా రద్దీలో 58 శాతం వాటా మెట్రో నగరాల నుంచే వస్తోంది. 100 డాలర్ల (సుమారు రూ. 8,500) లోపు లభించే 5జీ ఫోన్ల అమ్మకాలు పదింతలు పెరిగాయి. గతేడాది విడుదలైన స్మార్ట్‌ఫోన్లలో 90 శాతానికి పైగా 5జీ సపోర్ట్ చేసేవే కావడం గమనార్హం. దేశంలో ప్రస్తుతం 38.3 కోట్ల మంది 5జీ సేవలను నిరాటంకంగా వినియోగిస్తున్నారు.

### 100 కోట్ల మైలురాయి!

భారత్‌లో డేటా వినియోగం ఇక్కడితో ఆగేలా లేదు.., నోకియా నివేదిక ప్రకారం భవిష్యత్తు మరింత డిజిటల్‌గా ఉండబోతోందని తెలుస్తోంది. దేశంలో 5జీ వినియోగదార్ల సంఖ్య 100 కోట్లు దాటుతుందని అంచనా వేస్తున్నారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగం పెరగడం, ఆన్‌లైన్ గేమింగ్, స్ట్రీమింగ్ సేవలు విస్తరించడం వల్ల డేటా అవసరాలు మరింత ఎక్కువగా పెరుగుతాయి. నెలకు 31 జీబీ డేటా అంటే అది కేవలం వినోదం కోసమే కాదు.., విద్య, వైద్యం, బ్యాంకింగ్, వ్యాపారాలు అన్నీ ఇప్పుడు అరచేతిలోకి వచ్చేశాయని అర్థం. భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద డేటా వినియోగదారుగా ఎదగడం మన టెక్నాలజీ అభివృద్ధికి నిదర్శనం. అయితే, ఇంత డేటా వాడుతున్న క్రమంలో మన సైబర్ భద్రతపై కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఈ ఒక్క ఇంజక్షన్ తో బీపీ మాయం.. మార్కెట్ లోకి ఎప్పుడస్తుందంటే.?



**హైదరాబాద్ పెన్ పవర్:** బీపీ (బ్లడ్ ప్రెషర్-రక్తపోటు) కనిపించని శత్రువు. లక్షణాలు కనిపించకుండా మనిషిని మరణించే వరకు తీసుకు వెళ్లే శత్రువు. బీపీ వచ్చిందంటే చాలు ప్రతి రోజు ఒక మాత్ర వేసకోవాల్సిందే. ప్రతి రోజూ మాత్ర వేసుకోవడం, వయసు పెరిగేకొద్దీ మాత్రల సంఖ్య కూడా పెరగడం అనేది మందికి పెద్ద తలనొప్పి. కానీ, ఇప్పుడు వినిపిస్తున్న ఈ 'ఏడాదికి రెండు ఇంజక్షన్లు' వార్త వైద్య రంగంలో విప్లవాత్మక మార్పునకు నాంది పలుకబోతోంది. ప్రఖ్యాత వైద్య పత్రిక 'ది లాన్సెట్' ప్రచురించిన పరిశోధనల ప్రకారం.., భవిష్యత్తులో అధిక రక్తపోటు బాధితులు మాత్రలు వేసుకోవడం వల్ల కలిగే విసుగు నుంచి విముక్తి పొందవచ్చు.

### బీపీ బాధితుల్లో 25 శాతం మాత్రమే సేఫ్..!

భారతదేశంలో రక్తపోటు సమస్య ఒక నిశ్శబ్ద హంతకిలా మారుతోంది. సుమారు 30% మంది పెద్దలు బీపీతో బాధపడుతున్నారు. ఇందులో 50% మందికి అసలు తమకు ఆ సమస్య ఉన్నట్లు కూడా తెలియదు. వంద మంది బాధితుల్లో కేవలం 25 మందికే మాత్రమే మందులు క్రమం తప్పకుండా వాడుతూ బీపీని నియంత్రణలో ఉంచుకుంటున్నారు. మిగిలిన వారు గుండెపోటు, పక్షవాతం, కిడ్నీ, తదితర సమస్యల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.

### 'జిలెబెసిరాన్' మ్యాజిక్!

ప్రస్తుతం ఫేజ్ 3 క్లినికల్ ట్రయల్స్ దశలో ఉన్న ఈ కొత్త మందు, శరీరంలోని హార్మోన్ల వ్యవస్థపై నేరుగా పనిచేస్తుంది. స్మాల్ ఇంటర్‌ఫీరింగ్ ఆర్ఎన్ఏ (ఎంఱ=చీూ) ఈ టెక్నాలజీ ద్వారా 'జిలెబెసిరాన్' అనే ఔషధం కాలేయంలో తయారయ్యే 'ఆంజియోటెన్సినోజెన్' అనే ప్రోటీన్‌ను తగ్గిస్తుంది. ఒక్క ఇంజిక్షన్ తీసుకుంటే సుమారు 6 నెలల పాటు రక్తపోటు నియంత్రణలో ఉంటుందని పరిశోధనలు చెబుతున్నాయి. అంటే ఏడాదికి కేవలం 2 డోసులు చాలు. సంప్రదాయ మాత్రలలా కాకుండా.. ఇది రక్తపోటుకు కారణమయ్యే జీవసంబంధిత మార్గాలను లక్ష్యంగా చేసుకొని పనిచేస్తుంది.

### మన జీవన శైలే హైబీపీకి కారణం..

మందులు ఒకవైపు ఉన్నా, అసలు బీపీ ఎందుకు పెరుగుతుందో తెలుసుకోవడం ముఖ్యం. మనం తీసుకునే ఆహారం నుంచి దీనికి కట్టడది చేయాలి. అధిక ఉప్పు వినియోగం, ప్రాసెస్డ్ ఫుడ్ తీసుకోవడం అస్సలు చేయవద్దు. ఎప్పుడూ కూర్చొని పని చేయడం కాకుండా.. అప్పుడప్పుడు చిన్న చిన్న వ్యాయామాలు చేయాలి. ఇక ప్రతి రోజు ఉదయం ఖచ్చితంగా అరగంట నుంచి గంట పాటు వ్యాయామం చేయాలి. ఊబకాయం రాకుండా చూసుకోవడం అత్యంత ముఖ్యం. ఇక వ్యసాలైన ధూమపానం, మద్యంకు దూరంగా ఉండాలి. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పెరుగుతున్న ఆందోళన, ఒత్తిడిని జయించేందుకు ఆధ్యాత్మికం, వినోదం వైపు దృష్టి సారించాలి.

### మాత్రల వాడకంలో ఇబ్బందులతో ఈ ఇంజక్షన్!

ప్రస్తుతం వాడుతున్న ఏసీఈ ఇనిహిబిటర్స్, బీటా బ్లాకర్స్ వంటి మందులతో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. రోజువారీ పనుల్లో పడి మాత్ర వేసుకోవడం మర్చిపోతుంటారు. ఒక్కో సమయంలో ఒక్క రోజు మాత్ర వేసుకోకున్నా.. బీపీ పెరిగి అనర్థానికి దారి తీస్తుంది. కాబట్టి ఒక్క సారి వైద్యులు బీపీ మాత్రలు రెగ్యులర్ గా వాడాలని సూచిస్తే వేసుకోవాల్సిందే. ఎక్కువ కాలం, ఎక్కువ సంఖ్యలో మాత్రలు మింగాల్సి రావడం వల్ల రోగుల్లో కలిగే విసుగు కలుగుతుంది. దీనికి తోడు కొన్ని కొన్ని సైడ్ ఎఫెక్ట్ చేసే ఛాన్స్ లేకపోలేదు. డాక్టర్లను సంప్రదించడంలో నిర్లక్ష్యం చేయడం వల్ల బీపీ అకస్మాత్తుగా పెరిగి ప్రమాదాలకు దారితీయడం.

ఈ చికిత్సా విధానం ఇంకా ప్రయోగాత్మక దశలోనే ఉంది. 40 ఏళ్ల నుంచి 80 ఏళ్ల మధ్య వయస్కుల్లో దీని ప్రభావం ఎలా ఉంటుందో పూర్తి స్థాయిలో తేలాల్సి ఉంది. ఈ ఇంజక్షన్ మార్కెట్లోకి వస్తే, ముఖ్యంగా మందులు సరిగ్గా వాడలేని వారికి ఇది ఒక గొప్ప వరం అవుతుంది. అప్పటి వరకు ఉప్పు తగ్గించి, క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న మందులను వాడటమే శ్రేయస్కరం.

# ఉప్పల్‌లో లోపల మ్యాచ్.. బయట అభిమానుల ఆగ్రహం!



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్.ఆర్.హెచ్) మ్యాచ్ సందర్భంగా అనూహ్య పరిస్థితులు నెలకొన్నాయి. ఒక వైపు స్టేడియంలో మ్యాచ్ సందడి కొనసాగుతుండగా మరో వైపు బయట అభిమానులు తీవ్ర అసంతృప్తితో నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. కారణం స్టేడియంలోకి అనుమతించే వస్తువులపై అమలు చేస్తున్న కఠిన నియమాలు. హైదరాబాద్ నగర పోలీసుల భద్రతా చర్యలు ఎప్పటినుంచో కఠినంగానే ఉంటాయి. ముఖ్యంగా ఉప్పల్ స్టేడియంలో జరిగే ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో భద్రతా నియంత్రణలు మరింత కఠినంగా అమలు చేస్తారు. అయితే ఈసారి పరిస్థితి కొంచెం భిన్నంగా మారింది. ఇప్పటికే ఇయర్‌ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు వంటి వస్తువులను అనుమతించకుండా పోలీసులు ఆంక్షలు విధిస్తుండగా, తాజాగా వాలెట్‌లను కూడా అనుమతించబోమని ప్రకటించడం అభిమానుల్లో ఆగ్రహానికి దారితీసింది. మ్యాచ్ ప్రారంభానికి కేవలం కొద్ది నిమిషాల ముందు స్టేడియం వద్దకు చేరుకున్న అనేక మంది అభిమానులను వాలెట్‌లతో వచ్చిన కారణంగా భద్రతా సిబ్బంది నిలిపివేశారు. ఈ నిర్ణయం ముందుగా ఎక్కడా ప్రకటించలేదని ఎలాంటి సమాచారం ఇవ్వలేదని అభిమానులు వాదిస్తున్నారు. "వాలెట్ లేకుండా ఎలా వస్తాం? డబ్బు, కార్డులు ఎక్కడ పెట్టుకోవాలి?" అంటూ ప్రశ్నిస్తున్నారు. ఈ అకస్మాత్తు నిర్ణయం వల్ల స్టేడియం బయట గందరగోళ పరిస్థితి నెలకొంది. టికెట్లు ఉన్నప్పటికీ లోపలికి వెళ్లలేకపోయిన అభిమానులు నిరసనకు దిగారు. కొందరు పోలీసులతో వాగ్వాదానికి కూడా దిగినట్లు సమాచారం. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి అదనపు పోలీసు బలగాలను రంగంలోకి దించారు. ఇదే సమయంలో భద్రతా అధికారుల నిర్ణయాన్ని పూర్తిగా తప్పు పట్టలేమనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. భారీ జనసందోహం, భద్రతా ముప్పులు వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని కఠిన నియమాలు అమలు చేయడం తప్పనిసరి అని అధికారులు భావిస్తున్నారు. అయినప్పటికీ,

ముందస్తు సమాచారం ఇవ్వకపోవడం వల్లే ఈ సమస్య తీవ్రరూపం దాల్చిందని స్పష్టంగా కనిపిస్తోంది. గతంలో కూడా ఉప్పల్ స్టేడియంలో భద్రతా ఏర్పాట్లపై విమర్శలు వచ్చాయి. కానీ ఈసారి వాలెట్‌ల నిషేధం కొత్త వివాదానికి తెరలేపింది. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే స్పష్టమైన మార్గదర్శకాలు, ముందస్తు ప్రకటనలు చేయాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం పరిస్థితి ఎలా పరిష్కారమవుతుందో చూడాలి. అభిమానుల అసంతృప్తిని తగ్గించేలా అధికారులు చర్యలు తీసుకుంటారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది.

# గ్లోబల్ ఏఐ కంపెనీలతో టీసీఎస్, విప్రో, ఇన్ఫీ జట్టు.. జనరేటివ్ ఏఐలో విస్తరించడంపై ఫోకస్

ఇండియన్ ఐటీ కంపెనీలు టీసీఎస్, విప్రో, ఇన్ఫోసిస్ జనరేటివ్ ఏఐ రంగంలో కూడా విస్తరించాలని ప్లాన్ చేస్తున్నాయి. ఇందుకోసం గ్లోబల్ ఏఐ కంపెనీలు ఓపెన్ ఏఐ, మైక్రోసాఫ్ట్, ఆంత్రోపిక్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి.




న్యూఢిల్లీ: ఇప్పటికే సాఫ్ట్‌వేర్ సర్వీసెస్‌లో లీడర్లుగా కొనసాగుతున్న ఇండియన్ ఐటీ కంపెపెనీలు టీసీఎస్, విప్రో, ఇన్ఫోసిస్.. జనరేటివ్ ఏఐ రంగంలో కూడా విస్తరించాలని ప్లాన్ చేస్తున్నాయి. ఇందుకోసం గ్లోబల్ ఏఐ కంపెనీలు ఓపెన్‌ఏఐ, మైక్రోసాఫ్ట్, ఆంత్రోపిక్‌తో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. వీటి టెక్నాలజీని భారత క్లయింట్ల అవసరాలకు అనుగుణంగా కస్టమైజ్ చేయాలని చూస్తున్నాయి.

**టీసీఎస్ :** ఓపెన్‌ఏఐతో టై అప్ అయ్యింది. ఏఐ -రెడీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్‌ను అభివృద్ధి చేస్తోంది. ఓపెన్‌ఏఐకి చెందిన చాట్? జీపీటీ మోడల్స్‌ను బ్యాంకింగ్, హెల్త్‌కేర్, రిటైల్, మాన్యుఫాక్చరింగ్ సెక్టార్లలోని తమ క్లయింట్లకు అనుగుణంగా కస్టమైజ్ చేసి, సొల్యూషన్లు అందిస్తోంది. టీసీఎస్ క్లయింట్ల బేస్ పెద్దది. ఓపెన్‌ఏఐకి జనరేటివ్ ఏఐలో అనుభవం ఉంది. ఈ రెండు కంపెనీలు కలిసి అడ్వాన్స్?డ్? ఏఐ సొల్యూషన్లను డెవలప్ చేయడంపై ఫోకస్ పెట్టాయి. గ్లోబల్ ఏఐ సర్వీసెస్ లీడర్‌గా ఎదగడంలో టీసీఎస్‌కు ఈ భాగస్వామ్యం సాయపడుతుందని అంచనా.

**విప్రో:** మైక్రోసాఫ్ట్‌తో మూడేళ్ల ఒప్పందం కుదుర్చుకుంది. దీని కింద 50 వేల కోపైలట్ లైసెన్సులను కొనుగోలు చేయనుంది. కంపెనీ ఉద్యోగులు తమ రోజువారి పనుల్లో మైక్రోసాఫ్ట్ కోపైలట్‌ను వాడుకోవడానికి వీలుంటుంది. వర్డ్, ఎక్సెల్, పవర్‌పాయింట్, టీమ్స్, ఔట్‌లుక్ వంటి మైక్రోసాఫ్ట్ 365 యాప్స్‌లో కోపైలట్ ఏఐ అసిస్టెంట్ కలిసి ఉంది. ఇది ఉద్యోగుల రోజువారీ పనులను ఆటోమేట్ చేస్తుంది. ఈ భాగస్వామ్యం వలన విప్రో ఉద్యోగుల ఉత్పాదకత 30-40శాతం పెరగొచ్చని అంచనా. ఇది క్లయింట్ ప్రాజెక్టులను వేగంగా డెలివర్ చేయడంలో సహాయపడుతుంది.

**ఇన్ఫోసిస్:** ఆంత్రోపిక్‌తో భాగస్వామ్యం చేసుకుంది. దీని ద్వారా క్లోడ్ ఏఐను తన టోపజ్ ఏఐ ప్లాట్‌ఫాంలో ఇంటిగ్రేట్ చేయనుంది. మొదట టెలికాం రంగంలో ప్రారంభించి, తర్వాత ఫైనాన్షియల్ సర్వీసెస్, మాన్యుఫాక్చరింగ్ రంగాల్లోని క్లయింట్లకు మెరుగైన సర్వీస్‌లను అందించాలని కంపెనీ చూస్తోంది.

# 2030 నాటికి రూ.12లక్షల కోట్లకు ఫార్మా పరిశ్రమ



ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, వాణిజ్య సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ భారత ఫార్మా రంగం ఎగుమతుల్లో వృద్ధి సాధిస్తూనే ఉంది. 2025-26 ఆర్థిక సంవత్సరం ఫిబ్రవరి నాటికి ఫార్మా ఎగుమతులు రూ.2.62 లక్షల కోట్లు (28.29 బిలియన్ డాలర్లు)గాను, దేశీయ ఫార్మా పరిశ్రమ మొత్తం విలువ రూ.5.56 లక్షల కోట్లు (60 బిలియన్ డాలర్లు)గా ఉండగా.. 2030 నాటికి ఎగుమతులు రూ.6.02 లక్షల కోట్లు (65 బి.డాలర్లు), ఫార్మా పరిశ్రమ విలువ రూ.12.05 లక్షల కోట్ల(130 బి.డాలర్ల)కు చేరుతుందని ఫార్మాస్యూటికల్ ఎక్స్‌పోర్ట్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఫార్మెగ్జిల్) వెల్లడించింది. శనివారం హైదరాబాద్‌లో కేంద్ర వాణిజ్య శాఖ, ఫార్మెగ్జిల్ సంయుక్త ఆధ్వర్యంలో 'చింతన్ శివిర్: స్కేలింగ్ అప్ ఫార్మా ఎక్స్‌పోర్ట్స్' సదస్సు జరిగింది. ఫార్మా పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి ఏం చేయాలి? అనే పలు అంశాలపై ఇందులో చర్చలు జరిగాయి.

**వినూత్న ఔషధాలపై దృష్టి**

ప్రపంచ ఆరోగ్య రంగంలో భారత్ అనగానే అత్యధిక పరిమాణంలో, తక్కువ ధరకే మందులు అందించే దేశంగా గుర్తింపు ఉందని, ఇప్పుడు ఆ ముద్రను చెరిపేసి, కొత్త శిఖరాలకు చేరాల్సిన తరుణం వచ్చిందని కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేష్ అగర్వాల్ అన్నారు. నాణ్యమైన ఔషధాల ఉత్పత్తితో, విలువ ఆధారిత పరిశ్రమగా ఎదగాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మార్కెట్‌లో మన మందులు నాణ్యతకు మారుపేరుగా నిలిచినప్పుడే దీర్ఘకాలంలో మనం బలంగా నిలబడగలమన్నారు. 'ఇప్పటివరకూ జనరిక్ మందుల తయారీలోనే నాయకత్వ స్థానంలో ఉన్నాం. బయోలాజిక్స్, బయోసిమిలర్స్, వినూత్న ఔషధాల ఆవిష్కరణపైనా ఫార్మా సంస్థలు దృష్టి సారించాలి. మందుల తయారీకి అవసరమైన ముడి పదార్థాల (ఏపీఐ) కోసం చైనాలాంటి ఇతర దేశాలపై ఆధారపడటాన్ని క్రమంగా తగ్గించుకొని, ఎగుమతులు-దిగుమతుల సరఫరా వ్యవస్థను పటిష్టం చేసుకొని స్వయం సమృద్ధి సాధించాలి' అని తెలిపారు.

**ఆటంకం కలగనీయం..**

'పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల వల్ల ఇంధన సరఫరాపై కొంత తాత్కాలిక ప్రభావం కనిపిస్తోంది. కానీ, విపత్కర పరిస్థితులను తట్టుకుని నిలబడే సత్తా భారత పరిశ్రమకు ఉంది. యుద్ధం వల్ల సామాన్యులు వాడే మందుల ధరలు పెరిగినట్లు ప్రస్తుతానికి మా దృష్టికి రాలేదు. ఒకవేళ అలాంటి సవాళ్లు ఎదురైతే ప్రభుత్వం దానిపై తగిన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉంది. ఎలాంటి పరిస్థితుల్లోనైనా మందుల సరఫరాకు ఎక్కడా ఆటంకం కలగకుండా చూస్తాం' అని ఆయన పేర్కొన్నారు. మన ఎగుమతుల్లో 60 శాతానికి పైగా అమెరికా వంటి కఠిన నియంత్రణలుండే మార్కెట్లకే వెళ్తున్నాయని, నాణ్యతా ప్రమాణాలను అందుకోవడంలో చిన్న, మధ్య తరహా సంస్థలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. భారత్ 200 దేశాలకు ఎగుమతులు చేస్తున్నప్పటికీ, మరింత విస్తరించేందుకు అవకాశాలున్నాయని పేర్కొన్నారు. సమావేశంలో ఫార్మా ఎగుమతిదారులతో మాట్లాడిన ఆయన, వారి ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

**5.6 శాతం వృద్ధి**

గత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి నాటికి ఫార్మా ఎగుమతులు 5.6 శాతం వృద్ధి చెందాయని ఫార్మెగ్జిల్ డైరెక్టర్ జనరల్ కె.రాజా భాను తెలిపారు. ఫార్ములేషన్స్, బయోలాజిక్స్, వ్యాక్సిన్లు, ఆయుష్ ఉత్పత్తులు ఈ వృద్ధికి ఊతమిచ్చాయని పేర్కొన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రపంచ వ్యాప్తంగా ధరల ఒత్తిడి, వాణిజ్య అస్థిరతలు ఉన్నప్పటికీ, ఎగుమతులు 9.4 శాతం వృద్ధి చెందాయని గుర్తు చేశారు. మెరుగైన విధానాల రూపకల్పన, విదేశీ పెట్టుబడుల పెంపు, సరికొత్త మార్కెట్ల అన్వేషణ ద్వారా 2030 నాటికి రూ.6.02 లక్షల కోట్ల ఎగుమతులను సాధించడమే ఫార్మెగ్జిల్ లక్ష్యమన్నారు. మన మొత్తం ఎగుమతుల్లో అత్యధికంగా అమెరికాకు 34 శాతం, ఐరోపాకు 19 శాతం మందులు వెళ్తున్నాయని వివరించారు.

**టారిఫ్ సమస్యలతో..**

2025లో అమెరికాలో తలెత్తిన టారిఫ్ సమస్యల కారణంగా, అక్కడ ముందు జాగ్రత్తగా రూ.14,838 కోట్ల విలువైన మందులను సాధారణం కంటే ముందుగానే కొనుగోలు చేశారని ఫార్మెగ్జిల్ ఛైర్మన్ నమిత్ జోషి తెలిపారు. ఆ ముందస్తు కొనుగోళ్ల ప్రభావం 2025-26 గణాంకాలను ప్రభావితం చేసే అవకాశం ఉందన్నారు. అయినప్పటికీ, 2024-25 స్థాయిలోనే 2025-26 ఆర్థిక సంవత్సరం ఫలితాలు ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మార్చి నెలకు సంబంధించిన పూర్తి సమాచారం వచ్చాకే ఎగుమతుల తుది లెక్కలు స్పష్టమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో.. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల విభాగం సంయుక్త కార్యదర్శి మోహిత్ యాదవ్, రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ ఫార్మా విభాగం సంయుక్త కార్యదర్శి టీఎల్ సత్యప్రకాష్, ఐఫెక్స్-2026 ఛైర్మన్ నిపున్ జైన్, ఫార్మెగ్జిల్ గౌరవ సలహాదారు ఏవీపీఎస్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఫుడ్ టెన్షన్.. ఈ వేసవిలో మామిడి పండ్లు ఆరోగ్యమేనా?

వేసవి కాలం వచ్చిందంటే చాలు.. అందరికీ ముందుగా గుర్తొచ్చేది తియ్యని మామిడి పండ్లు. కానీ, ఈ ఏడాది హైదరాబాద్ మార్కెట్లలో మామిడి పండ్ల కొనుగోలుపై జనం ఆందోళన చెందుతున్నారు. పండ్లను త్వరగా పండించడానికి వ్యాపారులు వాడుతున్న ప్రమాదకర రసాయనాల వల్ల ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉందని వార్తలువినిపిస్తున్నాయి. ముఖ్యంగా క్యాల్షియం కార్బైడ్ వాడకంపై నిపుణులు హెచ్చరిస్తున్నారు. మరి ఈ వేసవిలో మనం తినే మామిడి పండ్లు ఎంతవరకు సేఫ్ ఆ వివరాలు చూద్దాం..

**క్యాల్షియం కార్బైడ్‌తో అసలైన ముప్పు:**

మామిడి పండ్లు సహజంగా పండాలంటే సమయం పడుతుంది. కానీ, మార్కెట్లోకి అందరికంటే ముందుగా పండ్లను తెచ్చి లాభాలు గడించాలని కొంతమంది వ్యాపారులు క్యాల్షియం కార్బైడ్ అనే రసాయనాన్ని వాడుతున్నారు. ఇక ఇది పండ్లను బయటకు చాలా అందంగా, పచ్చగా కనిపించేలా చేస్తుంది. కానీ, లోపల మాత్రం అవి విషపూరితంగా మారుతున్నాయి. ఈ రసాయనం వల్ల పండ్లలోని సహజమైన రుచి, పోషకాలు నశించిపోతాయి. ఇక పండ్లు కొనేటప్పుడు అవి మరీ పసుపు పచ్చగా మెరిసిపోతుంటే కాస్త జాగ్రత్తగా ఉండటం మంచిది.

**ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం:**

ఈ రసాయనాలతో పండిన పండ్లను తింటే వెంటనే వాంతులు, కడుపునొప్పి, తల తిరగడం వంటి సమస్యలు రావచ్చు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు వీటిని తింటే పరిస్థితి మరింత విషమించే ప్రమాదం ఉంది. ఇక దీర్ఘకాలంలో ఇలాంటి కల్తీ ఆహారం తీసుకోవడం వల్ల కిడ్నీలు, కాలేయంపై ప్రభావం పడుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పండ్లను ఆరోగ్యకరమైన ఆహారంగా భావించి తినే సామాన్యులకు, ఇలాంటి రసాయనాలు ప్రాణాంతకంగా మారుతున్నాయి.

**అధికారులు మేల్కోవాల్సిన సమయం:**




హైదరాబాద్‌లోని వివిధ మార్కెట్లలో ఇప్పటికే ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేపడుతున్నారు. అయితే, కేవలం ఒకట్రెండు సార్లు తనిఖీలు చేస్తే సరిపోదని, సీజన్ మొత్తం నిరంతరం నిఘా ఉంచాలని ప్రజలు కోరుతున్నారు. ఇక నిబంధనలు అతిక్రమించి హానికరమైన రసాయనాలు వాడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. మార్కెట్లకు వచ్చే పండ్ల నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షించడం ద్వారానే ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇవ్వగలం. ఆహార భద్రత అనేది ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు.

**మనం తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**

మార్కెట్‌లో పండ్లు కొనేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించడం అవసరం. పండు మొత్తం ఒకే రంగులో ఉండి, మరీ ఆకర్షణీయంగా ఉంటే అది రసాయనాలతో పండిందేమో అని అనుమానించాలి. సహజంగా పండిన పండ్లు అక్కడక్కడా కొంచెం పచ్చగా, కొంచెం పసుపుగా ఉంటాయి. పండ్లు తెచ్చిన తర్వాత వాటిని కనీసం అరగంట పాటు నీళ్లలో నానబెట్టి, బాగా కడిగిన తర్వాతే తినాలి. వీలైతే విశ్వసనీయమైన రైతుల వద్ద లేదా ఆర్గానిక్ స్టోర్లలో పండ్లను కొనుగోలు చేయడం ఉత్తమం. ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు.. అందుకే కేవలం రంగును చూసి పండ్లను కొని మోసపోకండి. మనం కొంచెం జాగ్రత్తగా ఉంటే, మన కుటుంబాన్ని ఈ రసాయన ముప్పు నుంచి కాపాడుకోవచ్చు. అధికారులు, వ్యాపారులు, ప్రజలు.. అందరూ బాధ్యతగా ఉంటేనే ఈ వేసవిలో తియ్యని మామిడి పండ్లను నిశ్చింతగా ఆస్వాదించగలం..

# గల్ఫ్ దేశాల నుంచి భారత్‌కు మరిన్ని విమాన సర్వీసులు



గల్ఫ్ ప్రాంతం నుంచి భారత్‌కు విమాన సర్వీసుల పరిస్థితి మెరుగుపడుతోంది. ఆదివారం ఒక్కరోజే యూఏఈ నుంచి 90 ప్రత్యేక విమానాలు భారత్‌కు చేరుకోనున్నాయని అధికారిక ప్రకటన వెల్లడించింది. సౌదీ అరేబియా, ఒమన్ నుంచి కూడా విమానాలు నడుస్తున్నాయి. ఖతార్ గగనతలం పాక్షికంగా తెరుచుకోవడంతో, అక్కడి నుంచి 8 నుంచి 10 విమానాలు వచ్చే అవకాశం ఉంది. కువైట్, బహ్రెయిన్ దేశాల్లో గగనతలాలను మూసివేసినప్పటికీ, సౌదీ అరేబియాలోని దమ్మామ్ మీదుగా ప్రయాణ సౌకర్యాలు కల్పిస్తున్నారు. అదేవిధంగా, ఇజ్రాయెల్ నుంచి ఈజిప్ట్, జోర్డాన్ మీదుగా, ఇరాక్ నుంచి జోర్డాన్, సౌదీ అరేబియా మీదుగా భారతీయులను తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇరాన్ నుంచి ప్రయాణాలను అర్మేనియా, అజర్‌బైజాన్ ద్వారా సులభతరం చేస్తున్నారు.

ఇటీవల ఒమన్ తీరంలో నౌకపై జరిగిన దాడిలో మరణించిన భారత నావికుడి పార్థివదేహాన్ని స్వదేశానికి తీసుకొచ్చారు. ఆయన కుటుంబానికి అవసరమైన అన్ని సహాయాలను అందిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. మరోవైపు, ఇరాన్‌లో చిక్కుకుపోయిన 345 మంది భారత జాలర్లు శనివారం సురక్షితంగా చెన్నైకి చేరుకున్నారు. గల్ఫ్, పశ్చిమాసియాలో మారుతున్న పరిస్థితులను విదేశాంగ మంత్రిత్వ శాఖ నిశితంగా గమనిస్తోంది. భారతీయుల భద్రత, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టం చేసింది. ఇందుకోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను, 24 గంటల హెల్ప్‌లైన్లను నిర్వహిస్తున్నారు. అక్కడి భారత రాయబార కార్యాలయాలు స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ విద్యార్థులు, నౌక సిబ్బందికి కూడా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు విదేశాంగ శాఖ పేర్కొంది.

# పొద్దుతిరుగుడు పువ్వు నూనె విక్రయాలు 10% తగ్గొచ్చు



ముంబయి: పశ్చిమాసియా ఉద్రికత్తల పరిణామాల ఫలితంగా మన దేశంలో శుద్ధి చేసిన (రిఫైన్డ్) పొద్దుతిరుగుడు పువ్వు (సన్‌ఫ్లవర్) నూనె విక్రయాల పరిమాణం ఈ ఆర్థిక సంవత్సరం (2026-27)లో 10% తగ్గే అవకాశం ఉందని క్రిసిల్ రేటింగ్స్ అంచనా వేసింది. సరఫరా అంతరాయాలకు తోడు, పెరుగుతున్న ధరల నేపథ్యంలో, చౌకైన ప్రత్యామ్నాయ నూనెల వైపు వినియోగదార్లు మారుతుండటంతో.. గిరాకీ తగ్గి విక్రయాల పరిమాణం తగ్గుతుందని పేర్కొంది. సంస్థ నివేదిక ప్రకారం.. మనదేశంలో వార్షిక వంట నూనె వినియోగం 25-26 మిలియన్ టన్నులు కాగా, శుద్ధి చేసిన పొద్దుతిరుగుడు పువ్వు నూనె వాటా ఇందులో 12-14 శాతంగా ఉంది. మనదేశానికి రష్యా, ఉక్రెయిన్, అర్జెంటైనా నుంచి ఈ నూనె ఎక్కువగా దిగుమతి అవుతోంది.

పశ్చిమాసియా ఉద్రిక్తతలకు ముందు, ఈ ముడినూనె 12 నెలల సగటు దిగుమతి ధర టన్నుకు 1,275 డాలర్లు కాగా ప్రస్తుతం 1,420-1,440 డాలర్లకు పెరిగింది.

డాలర్‌తో పోలిస్తే బలహీనపడుతున్న రూపాయి, అధిక రవాణా ఖర్చులు మన దేశంలో ముడి పొద్దుతిరుగుడు పువ్వు నూనె దిగుమతి వ్యయాన్ని మరింత పెంచుతున్నాయి. దీంతో నూనె ధరలు పెరిగాయి. దీంతో వినియోగదార్లు ప్రత్యామ్నాయాల వైపు చూస్తున్నారు.

పొద్దుతిరుగుడు పువ్వు ముడి నూనె ధర పెరగడం వల్ల, శుద్ధి చేసిన పొద్దుతిరుగుడు పువ్వు నూనె చిల్లర ధరలు కూడా పెరిగాయి. 2026 జనవరిలో లీటరు రూ.150 ఉండగా, ప్రస్తుతం ఈ నూనె లీటరుకు రూ.170-175గా ఉంది.

ప్రస్తుతం పొద్దుతిరుగుడు పువ్వు నూనెతో పోలిస్తే బియ్యపు తవుడు, సోయాబీన్ నూనెలు లీటరుకు రూ.10-20 తక్కువకే లభిస్తున్నందున, ఈ ప్రత్యామ్నాయాల వైపు కొందరు మొగ్గు చూపే అవకాశం కనిపిస్తోంది.

## రూ.1.5 లక్షల కోట్లకు వీసీ పెట్టుబడులు

దిల్లీ: ప్రైవేట్ క్యాపిటల్ మార్కెట్లలో ప్రపంచవ్యాప్తంగా మందగమనం ఉన్నప్పటికీ, భారత్‌లో వెంచర్ క్యాపిటల్ (వీసీ) పెట్టుబడులు 2025లో 16 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.1.5 లక్షల కోట్ల)కు పెరిగాయి. ఇవి వరుసగా రెండో ఏడాదీ వృద్ధిని నమోదు చేశాయని అంతర్జాతీయ కన్సల్టెన్సీ సంస్థ బైన్ అండ్ కంపెనీ వెల్లడించింది. బైన్ అండ్ కంపెనీ, ఇండియన్ వెంచర్ అండ్ ఆల్టర్నేట్ క్యాపిటల్ అసోసియేషన్ (ఐవీసీఏ) సంయుక్తంగా 'ఇండియా వెంచర్ క్యాపిటల్ రిపోర్ట్ 2026'ను విడుదల చేశాయి. దీని ప్రకారం మొత్తం లావాదేవీలు ఏడాది ప్రాతిపదికన 18% పెరిగాయి. వివిధ దశల్లో జరిగిన మొత్తం లావాదేవీల సంఖ్య 1300 దాటాయి. ప్రపంచవ్యాప్తంగా స్థూల ఆర్థిక సవాళ్లు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కఠినమైన నగదు లభ్యత పరిస్థితులు ఉన్నప్పటికీ ఈ వృద్ధి నమోదైంది. 50 మిలియన్ డాలర్ల కంటే తక్కువ విలువ కలిగిన లావాదేవీల్లో బలమైన వృద్ధి ఇందుకు దోహదపడింది. పెద్ద లావాదేవీలు కూడా వేగం పుంజుకున్నాయి. 250 మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విలువ కలిగిన లావాదేవీల సంఖ్య నాలుగు నుంచి రెట్టింపై 8కి చేరింది. అనవసర విస్తరణ కంటే.. వ్యాపార నాణ్యత, లాభదాయకతకు ప్రాధాన్యత ఇచ్చే కంపెనీలకే పెట్టుబడిదారులు మొగ్గుచూపారు.

కన్జ్యూమర్ టెక్ ఫండింగ్ కొంత తగ్గినా, 2023తో పోలిస్తే ఏడాది ప్రాతిపదికన 25% వృద్ధి దీర్ఘకాలిక స్థిరత్వం కనిపించింది. ఫిన్‌టెక్ రంగం అద్భుత పనితీరుతో పెట్టుబడుల రికవరీలో కీలక పాత్ర పోషించింది. ఫిన్‌టెక్ లావాదేవీల విలువ ఏడాది ప్రాతిపదికన 2.22 రెట్లు పెరిగాయి. విలువలో చెల్లింపుల విభాగం అతిపెద్ద వాటా కలిగి ఉండగా, డిజిటల్ వినియోగం పెరగడం వల్ల 'వెల్త్‌టెక్' విభాగంలో లావాదేవీల విలువ అయిదు రెట్లు అధికమైంది. సాఫ్ట్‌వేర్, సాఫ్ట్‌వేర్ యాజ్ ఏ సర్వీస్‌లలో పెట్టుబడులు 1.5 రెట్లు పెరిగాయి. బ్యాంకింగ్, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో కృత్రిమ మేధ (ఏఐ), జనరేటివ్ ఏఐ ఆధారిత బీ2బీ కంపెనీలు మంచి ఆదరణ దక్కించుకున్నాయి.

2023 తర్వాత భారత వీసీ వ్యవస్థ మళ్లీ వృద్ధి పథంలోకి వచ్చిందని, ఈ సారి స్పష్టమైన పరిణతి కనిపిస్తోందని బైన్ అండ్ కంపెనీ అసోసియేట్ పార్టనర్ ఆదిత్య మురళీధర్ తెలిపారు.

## సమ్మర్‌లో వీటిని తింటే డీహైడ్రేషన్ ముప్పు!



వేసవి కాలం వచ్చిందంటే చాలు ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవాలని అందరూ చెబుతుంటారు. అయితే మనం రోజూ తినే కొన్ని రకాల భారతీయ వంటకాలు మనకు తెలియకుండానే శరీరంలోని నీటి శాతాన్ని తగ్గించి డీహైడ్రేషన్‌కు గురిచేస్తాయని తెలుసా? రుచి కోసం మనం ఆశగా తినే పచ్చళ్లు, మసాలా దట్టించిన వంటకాలు ఎండల సమయంలో శరీరానికి హాని చేయవచ్చు. భారతీయ భోజనంలో పచ్చళ్ల లేనిదే ముద్ద దిగదు, కానీ వీటిలో ఉండే సోడియం కంటెంట్ శరీరంలో నీటిని నిల్వ ఉంచేలా చేసి తరచుగా మూత్ర విసర్జనకు దారితీస్తుంది. దీనివల్ల అంతర్గతంగా నీటి నష్టం జరిగి వేసవిలో త్వరగా అలసిపోయేలా చేస్తుంది. అలాగే కారం ఎక్కువగా ఉండే మసాలా కూరలు శరీర ఉష్ణోగ్రతను పెంచి విపరీతంగా చెమట పట్టేలా చేస్తాయి. దీనివల్ల శరీరంలోని ద్రవాలు వేగంగా హరించుకుపోతాయి. డీప్ ఫ్రై చేసిన స్నాక్స్, చాట్స్ లో నూనె, ఉప్పు పాళ్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియను నెమ్మదింపజేసి శరీరంలోని ఎలక్ట్రోలైట్స్ సమతుల్యతను దెబ్బతీస్తాయి. మసాలా పాపడ్, ప్యాక్ చేసిన నమ్ కీన్స్ లో కూడా ప్రిజర్వేటివ్స్, ఉప్పు ఎక్కువగా ఉండటం వల్ల అవి శరీరంలోని నీటి శాతాన్ని తగ్గించి విపరీతమైన దాహాన్ని కలిగిస్తాయి. ఇవి తిన్నప్పుడు వెంటనే శక్తి వచ్చినట్లు అనిపించినా, కొద్దిసేపటికే డీహైడ్రేషన్ వల్ల నీరసం వచ్చే ప్రమాదం ఉంది. చాలామంది ఎండలో కూడా వేడివేడిగా ఛాయ్ లేదా కోల్డ్ కాఫీ వంటి కెఫీన్ పానీయాలు తాగుతుంటారు. కెఫీన్ మూత్ర విసర్జనను పెంచి శరీరంలోని ద్రవాలను బయటకు పంపిస్తుంది. ఇక భారీగా మసాలాలు, నూనె వేసి వండిన నాన్ వెజ్ వంటకాలు కూడా వేసవిలో మంచివి కావు. ఇవి శరీరంలో వేడిని పుట్టించి దాహాన్ని పెంచుతాయి. కాబట్టి ఈ ఎండల సమయంలో వీలైనంత వరకు చలువ చేసే పదార్థాలను తీసుకుంటూ, ఈ ఎనిమిది రకాల ఆహారాలకు దూరంగా ఉండటం శ్రేయస్కరం. అప్పుడే ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండవచ్చు.

## ఎండాకాలం అమృతం యాలకులు



మన వంటింట్లో ఉండే పోపుల పెట్టె ఒక మినీ హాస్పిటల్ అని మీకు తెలుసా..? అందులోనూ తన సువాసనతో వంటకాల రుచిని పెంచే యాలకులు కేవలం మసాలా దినుసు మాత్రమే కాదు.. అది ఒక అద్భుతమైన ఔషధం. ముఖ్యంగా మండుతున్న ఎండల నుండి శరీరాన్ని కాపాడుకోవడానికి, నోటి పూతలను తగ్గించుకోవడానికి ఈ చిన్న గింజ ఎలా సహాయపడుతుందో తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. భారతీయ వంటగదిలో మసాలా దినుసులకు ప్రత్యేక స్థానం ఉంది. అందులోనూ తన అద్భుతమైన సువాసనతో మసాలాల రాణిగా పిలిచే యాలకులు ప్రతి ఇంట్లోనూ దర్శనమిస్తాయి. పాయసం నుండి బిర్యానీ వరకు రుచిని పెంచడమే కాకుండా యాలకులు మన శరీరానికి ఒక శక్తివంతమైన ఔషధంగా పనిచేస్తాయి. ముఖ్యంగా ఎండలు మండిపోయే ఈ కాలంలో ప్రతిరోజూ ఒక యాలకును నమలడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. యాలకులకు శరీరాన్ని చల్లబరిచే అద్భుతమైన గుణం ఉంది. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు లేదా వడదెబ్బ తగలకుండా ఉండాలంటే, ఒక యాలకును నోట్లో వేసుకుని ఆ రసాన్ని నెమ్మదిగా మింగడం వల్ల శరీరం లోపల చల్లగా ఉంటుంది. ఇది ఎండ వేడి వల్ల కలిగే అసౌకర్యాన్ని తక్షణమే తగ్గిస్తుంది. చాలామంది కడుపులో వేడి లేదా జీర్ణ సమస్యల వల్ల నోటి పూతలతో బాధపడుతుంటారు. యాలకులలో ఉండే యాంటీ బాక్టీరియల్ గుణాలు ఈ సమస్యను త్వరగా తగ్గిస్తాయి. యాలకుల పొడిని కొద్దిగా తేనెతో కలిపి పూత ఉన్న చోట రాస్తే తక్షణ ఉపశమనం లభిస్తుంది. వాతావరణ మార్పుల వల్ల వచ్చే దగ్గు, గొంతు నొప్పికి యాలకులు మంచి పరిష్కారం. రాత్రి పడుకునే ముందు యాలకుల పొడిని వేడి నీటిలో కలుపుకుని తాగడం వల్ల గొంతు ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉన్నవారికి కూడా ఇది ఎంతో మేలు చేస్తుంది. భారీ భోజనం చేసిన తర్వాత కడుపు ఉబ్బరంగా అనిపిస్తే.. వెంటనే ఒక యాలకును నమలండి. ఇది జీర్ణ రసాల ఉత్పత్తిని పెంచి, ఆహారం త్వరగా అరిగేలా చేస్తుంది. గ్యాస్, ఎసిడిటీ సమస్యలతో బాధపడేవారికి యాలకులు ఒక సహజసిద్ధమైన మందు. నోటి దుర్వాసన సమస్యకు యాలకులు మించిన పరిష్కారం లేదు. ఇది కేవలం సువాసనను ఇవ్వడమే కాకుండా దంతాలు, చిగుళ్లలో ఉండే బ్యాక్టీరియాను తొలగించి నోటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. యాలకులు కేవలం వంటకాల్లో వాడే దినుసు మాత్రమే కాదు.. అది మన ఇంట్లోనే ఉండే ఒక మినీ హాస్పిటల్. ప్రతిరోజూ ఒక యాలకును మీ దైనందిన జీవితంలో భాగం చేసుకుంటే, ఖరీదైన మందుల అవసరం లేకుండానే అనేక ఆరోగ్య సమస్యల నుండి బయటపడవచ్చు.

## సొరకాయ ఆకులను పారేస్తున్నారా?



మనం సాధారణంగా సొరకాయతో రకరకాల వంటకాలు చేసుకుంటాం. కానీ దాని ఆకులను మాత్రం పారేస్తుంటాం. అయితే, ఆయుర్వేదం, ఆధునిక పోషకాహార శాస్త్రం ప్రకారం సొరకాయ ఆకులు ఆరోగ్యానికి ఒక గొప్ప వరమని చెబుతోంది. సొరకాయ ఆకులలో విటమిన్ ఎ, విటమిన్ సి, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ముఖ్యంగా జీర్ణక్రియను మెరుగుపరచడంలో, బరువు తగ్గడంలో కీలక పాత్ర పోషిస్తాయి. జీర్ణక్రియ మెరుగుపడుతుంది: సొరకాయ ఆకులలో విటమిన్ ఎ, విటమిన్ సి, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ముఖ్యంగా జీర్ణక్రియను మెరుగుపరచడంలో, బరువు తగ్గడంలో కీలక పాత్ర పోషిస్తాయి. సొరకాయ ఆకులలో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది. గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. బరువు తగ్గడానికి సహకరిస్తుంది: బరువు తగ్గాలనుకునే వారికి ఇవి ఉత్తమ ఆహారం. ఇందులో కేలరీలు తక్కువగా, నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తాయి, తద్వారా అధికంగా తినడాన్ని అరికడతాయి. ఈ ఆకులలో ఉండే పీచు పదార్థం (ఈతిఎవతీ) మలబద్ధకం సమస్యను దూరం చేస్తుంది. రక్తహీనత నివారణ: ఐరన్ లోపంతో బాధపడే మహిళలు, పిల్లలకు సొరకాయ ఆకులు మేలు చేస్తాయి. ఇవి రక్తంలో ఎర్ర రక్త కణాల సంఖ్యను పెంచడంలో సహాయపడతాయి. రక్తహీనతతో బాధపడేవారు ఈ ఆకులను ఆహారంలో చేర్చుకోవడం వల్ల హిమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి. మెరిసే చర్మం: విటమిన్ సి, ఇ అధికంగా ఉండటం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. ఇది వృద్ధాప్య ఛాయలను తగ్గించి చర్మాన్ని యవ్వనంగా ఉంచుతుంది. సొరకాయ ఆకులను శుభ్రంగా కడిగి పప్పులో వేసుకోవచ్చు లేదా కూరగా వండుకోవచ్చు. వీటిని ఇతర కూరగాయలతో కలిపి జ్యూస్ లాగా కూడా తీసుకోవచ్చు. సొరకాయ ఆకులు కేవలం పల్లెటూళ్లలో దొరికే సాధారణ ఆకులు మాత్రమే కాదు, ఇవి పోషకాల గని. మీ రోజువారీ ఆహారంలో వీటిని చేర్చుకోవడం ద్వారా ఖర్చు లేకుండా ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు.

# ఎండాకాలంలో నాన్‌వెజ్ తింటే బాడీలో ఇంత జరుగుతుందా!



సాధారణంగా చాలామందికి ముక్క లేనిదే ముద్ద దిగదు. అయితే ఎండలు మండిపోతున్న ఈ వేసవి కాలంలో మాంసాహారం విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రుచి కోసం అధికంగా మాంసం తింటే అది మీ జీర్ణవ్యవస్థపైనే కాకుండా మొత్తం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఎండలు మండిపోతున్నాయి.. ఉదయం పది దాటితేనే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఇలాంటి ఉక్కపోత సమయంలో మన శరీరాన్ని చల్లగా ఉంచుకోవడం ఎంతో ముఖ్యం. అయితే చాలామందికి ముక్క లేనిదే ముద్ద దిగదు. వేడిని తట్టుకోవడానికి ఒకవైపు మజ్జిగ, కొబ్బరి నీళ్లు తాగుతూనే, మరోవైపు మసాలాలు దట్టించిన చికెన్, మటన్ వంటి మాంసాహారాలను లాగించేస్తుంటారు. కానీ వేసవిలో మాంసాహారం అతిగా తినడం వల్ల మీరు తెలియకుండానే అనేక ఆరోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటున్నారని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మాంసంలో ఉండే అధిక ప్రోటీన్లు మన శరీర జీవక్రియపై అదనపు భారాన్ని పెంచుతాయి. దీనివల్ల శరీర అంతర్గత ఉష్ణోగ్రత పెరిగి, గుండెపోటు నుండి జీర్ణకోశ వ్యాధుల వరకు అనేక ముప్పులు పొంచి ఉన్నాయి. మాంసాహారంలో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. వీటిని జీర్ణం చేయడానికి శరీరం ఎక్కువ శక్తిని ఖర్చు చేయాల్సి ఉంటుంది. దీనివల్ల శరీర అంతర్గత ఉష్ణోగ్రత పెరుగుతుంది. వేసవిలో ఇప్పటికే బయట వేడి ఎక్కువగా ఉండటం వల్ల మాంసం తింటే శరీరం మరింత వేడెక్కి తీవ్ర అసౌకర్యానికి గురిచేస్తుంది. మాంసంలోని అధిక ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడానికి శరీరానికి ఎక్కువ నీరు అవసరమవుతుంది. దీనివల్ల శరీరంలోని నీటి నిల్వలు త్వరగా ఖర్చయిపోయి, మీరు నిర్జలీకరణానికి గురయ్యే ప్రమాదం ఉంది. వేసవిలో మన శరీర జీవక్రియ సహజంగానే నెమ్మదిస్తుంది. ఇటువంటి సమయంలో భారీ మాంసాహార భోజనాన్ని జీర్ణం చేసుకోవడం కడుపుకు పెద్ద భారమవుతుంది. ఫలితంగా ఎసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు తలెత్తుతాయి. అధిక ఉష్ణోగ్రతల వల్ల మాంసం చాలా త్వరగా బ్యాక్టీరియా బారిన పడి పాడవుతుంది. సరిగ్గా నిల్వ చేయని లేదా సరిగ్గా ఉడకని మాంసం తినడం వల్ల ఫుడ్ పాయిజనింగ్, వాంతులు, విరేచనాలు వంటి ఆహార సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. ఎర్ర మాంసం, ప్రాసెస్ చేసిన మాంసంలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. ఇది ధమనుల్లో పేరుకుపోయి రక్తపోటును పెంచుతుంది. అలాగే, వీటిని అధికంగా తీసుకోవడం వల్ల పెద్దప్రేగు, ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి. వేసవి నెలల్లో మాంసాహారాన్ని వీలైనంత మితంగా తీసుకోవడం ఉత్తమం. దానికి బదులుగా ఈ కాలంలో లభించే తాజా పండ్లు, కూరగాయలు, మజ్జిగ, పండ్ల రసాలను తీసుకోవడం వల్ల శరీరం తేమగా తేలికగా ఉంటుంది.

# ప్యాషన్ ఫ్రూట్ హెల్త్ బెనిఫిట్స్



ప్రకృతి ప్రసాదించిన అద్భుతమైన పండ్లలో ప్యాషన్ ఫ్రూట్ ఒకటి, ఇది చూడటానికి ఆకర్షణీయంగా ఉండటమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది. పులుపు, తీపి కలయికతో ఉండే ఈ పండులో శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా లభిస్తాయి. ప్రకృతి ప్రసాదించిన అద్భుతమైన పండ్లలో ప్యాషన్ ఫ్రూట్ ఒకటి, ఇది చూడటానికి ఆకర్షణీయంగా ఉండటమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది. పులుపు, తీపి కలయికతో ఉండే ఈ పండులో శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా లభిస్తాయి. ఆధునిక జీవనశైలిలో ఎదురయ్యే ఒత్తిడి, అనారోగ్య సమస్యల నుండి ఉపశమనం పొందడానికి ఈ పండు ఒక అద్భుతమైన సహజ సిద్ధమైన ఔషధంగా పనిచేస్తుంది. ప్యాషన్ ఫ్రూట్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది శరీరంలోని వ్యాధి నిరోధక శక్తిని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండటం వల్ల శరీరంలోని ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి దీర్ఘకాలిక వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తుంది. ముఖ్యంగా ఇందులో ఉండే పీచు పదార్థం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, మలబద్ధకం వంటి సమస్యలను నివారించి ప్రేగుల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. జీర్ణవ్యవస్థ సక్రమంగా పని చేయాలనుకునే వారికి ఇది ఒక మంచి ఆహారం. గుండె పదిలం.. గుండె ఆరోగ్యానికి కూడా ప్యాషన్ ఫ్రూట్ ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి, తద్వారా గుండె సంబంధిత సమస్యల ప్రమాదం తగ్గుతుంది. చర్మ సౌందర్యం పట్ల ఆసక్తి ఉన్నవారికి ఈ పండు ఒక వరం లాంటిది. ఇందులో ఉండే విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు చర్మంపై ముడతలను తగ్గించి, వృద్ధాప్య ఛాయలు రాకుండా అడ్డుకుంటాయి. సహజంగా మెరిసే చర్మాన్ని సొంతం చేసుకోవడానికి ఇది తోడ్పడుతుంది. బరువు తగ్గడానికి.. నిద్రలేమి సమస్యతో బాధపడేవారికి ప్యాషన్ ఫ్రూట్ ఒక సహజ సిద్ధమైన నిద్ర మాత్రలా పనిచేస్తుంది. ఇందులో ఉండే సెడేటివ్ గుణాలు నరాలను శాంతింపజేసి ప్రశాంతమైన నిద్ర పట్టేలా చేస్తాయి.

బరువు తగ్గాలనుకునే వారు దీనిని ఒక ఆరోగ్యకరమైన స్నాక్‌గా తీసుకోవచ్చు. తక్కువ క్యాలరీలు, ఎక్కువ పీచు పదార్థం ఉండటం వల్ల ఇది తిన్నప్పుడు కడుపు నిండుగా ఉన్నట్లు అనిపిస్తుంది, తద్వారా ఆకలిని నియంత్రించి బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అలాగే శరీరంలో వాపులు, కీళ్ల నొప్పులు ఉన్నవారికి ప్యాషన్ ఫ్రూట్ లోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఎంతో ఊరటనిస్తాయి. కీళ్ల వాత లక్షణాలను తగ్గించి ఉపశమనం కలిగిస్తాయి. కాబట్టి ఇన్ని ప్రయోజనాలు ఉన్న ప్యాషన్ ఫ్రూట్‌ను మీ రోజువారీ ఆహారంలో భాగం చేసుకోండి. తరచూ ఈ పండును తీసుకోవడం వల్ల కేవలం శారీరక ఆరోగ్యమే కాకుండా మానసిక ప్రశాంతత కూడా లభిస్తుంది. ప్రకృతి అందించిన ఈ అమూల్యమైన పండును అస్సలు మిస్ అవ్వకండి. ఆరోగ్యకరమైన జీవనం కోసం ఇప్పుడే ప్రారంభించండి. మీ కుటుంబ సభ్యులకు కూడా దీని గురించి వివరించండి. సంతోషంగా, ఆరోగ్యంగా ఉండండి.

# యాక్టివ్‌గా ఉండాలంటే ఈ అల్పాహారం తినాల్సిందే



ఉదయం నిద్రలేవగానే చాలామంది చేసే మొదటి పని వేడివేడి టీ తాగడం. రాత్రి భోజనం తర్వాత సుదీర్ఘ విరామం ఉండటంతో ఉదయాన్నే విపరీతమైన ఆకలి వేయడం వల్ల ఈ అలవాటును వదులుకోవడం చాలామందికి అసాధ్యంగా అనిపిస్తుంది. కానీ ఖాళీ కడుపుతో టీ తాగడం వల్ల గుండెల్లో మంట, అసిడిటీ వంటి సమస్యలు తలెత్తుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రోజంతా ఉత్సాహంగా, చైతన్యవంతంగా ఉండటంతో పాటు మెరిసే చర్మాన్ని సొంతం చేసుకోవడానికి ఉదయం పూట ఎటువంటి ఆహార నియమాలు పాటించాలో తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. చాలామంది ఉదయం లేవగానే టీ లేదా కాఫీ తాగడానికి ఇష్టపడతారు, కానీ వీటిలో ఉండే కెఫీన్ వల్ల చర్మం పొడిబారిపోయే అవకాశం ఉంది. అందుకే నిద్రలేవగానే మొదట ఒక గ్లాసు మంచినీళ్లు తాగడం అలవాటు చేసుకోవాలి. దీనివల్ల శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. అలాగే గోరువెచ్చని నీటిలో ఒకటి నుండి రెండు టీస్పూన్ల ఆపిల్ సైడర్ వెనిగర్ కలుపుకుని తాగడం వల్ల చర్మం, జుట్టు ఆరోగ్యంగా ఉంటాయి. ముఖ్యంగా కడుపు ఉబ్బరం సమస్యతో బాధపడేవారికి ఇది అద్భుతమైన ఫలితాలను ఇస్తుంది. ఉదయం పూట బిస్కెట్లు, కేకులు వంటి గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉండే పదార్థాలకు దూరంగా ఉండాలి. వీటిలో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండటం వల్ల శరీరంలో ఇన్సులిన్ హార్మోన్ ఉత్పత్తిలో మార్పులు వస్తాయి. దీనివల్ల మధుమేహం వచ్చే ప్రమాదం ఉండటమే కాకుండా నీరసం, అలసట, చర్మంపై ముడతలు వంటి సమస్యలు తలెత్తుతాయి. వీటికి బదులుగా అల్పాహారంలో జింక్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను చేర్చుకోవాలి. జింక్ చర్మం పొడిబారకుండా కాపాడటమే కాకుండా మొటిమలు వంటి సమస్యలను నివారిస్తుంది. చాక్లెట్లు, చీజ్, బర్గర్లు వంటి ఫాస్ట్ ఫుడ్స్ అల్పాహారానికి ముందు అస్సలు తీసుకోకూడదు. ఇవి శరీరానికి శక్తిని ఇవ్వకపోగా కొవ్వు పేరుకుపోయేలా చేస్తాయి. ఇక చాలామంది పండ్ల రసాలు తాగడం ఆరోగ్యకరం అని భావిస్తారు, కానీ పండ్లను నేరుగా తింటేనే పూర్తి పోషకాలు అందుతాయి. పండ్ల రసాల్లో చక్కెర కలపడం వల్ల అవి డీహైడ్రేషన్‌కు దారితీస్తాయి, ఇన్సులిన్ సమస్యలను ప్రేరేపించి రోజంతా మిమ్మల్ని అలసిపోయేలా చేస్తాయి. కాబట్టి ఉదయం పూట సరైన ఆహార ఎంపికలతో మీ ఆరోగ్యాన్ని, చర్మ సౌందర్యాన్ని కాపాడుకోండి.

# ఆర్సీబీ ఆల్ రౌండ్ షో.. చెన్నైపై 43 పరుగుల తేడాతో గ్రాండ్ విక్టరీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026లో భాగంగా బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుతో జరిగిన పోరులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు 43 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 250 పరుగులు చేసింది. టిమ్ డేవిడ్ (70), దేవదత్ పడిక్కల్ (50), రజత్ పాటిదార్(48), ఫిల్ సాల్ట్ ( 46), విరాట్ కోహ్లీ (28) అద్భుతమైన బ్యాటింగ్ చేయడంలో భారీ స్కోర్ చేసింది.

ఇక 251 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టు కేవలం 19. 4 ఓవర్లలోనే ఆలౌట్ అయింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన సీఎస్కే జట్టు టాపార్డర్ మరోసారి ఘోరంగా విఫలమైంది. సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (7) మొదటి ఓవర్లోనే జాకబ్ డఫీ పెవిలియన్ కి పంపించగా, అనంతరం క్రీజులోకి వచ్చిన ఆయూష్ మాత్రే(1)ని రెండో ఓవర్లో భువనేశ్వర్ కుమార్ ఔట్ చేశాడు. మూడో ఓవర్లో స్టార్ బ్యాటర్ సంజు శాంసన్ (9)ని డఫీ ఔట్ చేయడంతో డగౌట్ కి వెళ్లిపోయాడు. దీంతో 30 పరుగులకే కీలకమైన 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అనంతరం బ్యాటింగ్ కి వచ్చిన లిసర్ఫరాజ్ ఖాన్ (50) మెరుపు హాఫ్ సెంచరీతో సీఎస్కే స్కోర్ బోర్డుని ముందుకు నడిపించేందుకు ప్రయత్నించాడు. కానీ కృనాల్ పాండ్యా బౌలింగ్ లో భారీ షాట్ ఆడబోయి స్టంప్ ఔట్ కాగా, ఆ తర్వాత ఓవర్లలోనే ఇంపాక్ట్ ప్లేయర్ గా వచ్చిన కార్తిక్ శర్మ (6) ఏమాత్రం ప్రభావం చూపించకుండానే కృనాల్ బౌలింగ్ లోనే అభినందన్ సింగ్ కి క్యాచ్ ఇచ్చి మైదానం వీడాడు. దీంతో 84 పరుగులకే ఏకంగా 5 వికెట్లని నష్టపోయింది సీఎస్కే. ఇక తర్వాత క్రీజులోకి వచ్చిన శివమ్ దూబే వచ్చి రావడంతోనే ఫస్ట్ బంతిని మైదానం స్టాండ్స్ లోకి కొట్టి మంచి ఊపు మీద కనిపించినప్పటికీ, కేవలం 18 పరుగులు చేసి అభినందన్ సింగ్ బౌలింగ్ లో జితేష్ శర్మకి క్యాచ్ ఇచ్చి క్రీజు వదిలి పెట్టి వెళ్లిపోయాడు దూబే. చివర్లో బ్యాటింగ్ కి వచ్చిన ప్రశాంంత్ వీర్, జేమీ ఓవర్టిన్ మధ్య 57 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు.

చివర్లో ప్రశాంత్ వీర్ దూకుడైన బ్యాటింగ్ తో ఆర్సీబీ బౌలర్లపై విరుచుకు పడ్డాడు. హాఫ్ సెంచరీ దిశగా కొనసాగుతున్న అతడ్ని భువనేశ్వర్ కుమార్ ఔట్ చేశాడు. ఇక జేమీ ఓవర్టిన్ సైతం 37 పరుగులు చేసిన తర్వాత సుయాష్ శర్మ బౌలింగ్ లో పెవిలియన్ కి వెళ్లిపోయాడు. ఆ తర్వాత బ్యాటింగ్ కి వచ్చిన నూర్ అహ్మద్ 8 పరుగులు చేసిన డగౌట్ కి వెళ్లిపోయాడు. లాస్ట్ ఓవర్లో అన్షల్ కాంబోజ్ బ్యాట్ ఝులిపించినప్పటికీ 207 పరుగులకే ఆలౌట్ అయింది. ఇక రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బౌలర్లలో భువనేశ్వర్ కుమార్ 3వికెట్లు తీసుకోగా, జాకబ్ డఫీ, కృనాల్ పాండ్యా, అభినందన్ సింగ్ తలో రెండు వికెట్లు పడగొట్టగా, సుయాష్ శర్మ ఒకటి తీసుకున్నాడు.

# హైదరాబాద్ కోటలో లక్నో జయభేరి.. కెప్టెన్ ఇన్నింగ్స్‌తో అదరగొట్టిన పంత్





**హైదరాబాద్ పెన్ పవర్:** సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ఉప్పల్ స్టేడియంలో జరిగిన హోరాహోరీ పోరులో లక్నో సూపర్ జెయింట్స్ విజయం సాధించింది. చివరి ఓవర్ వరకు అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో, కెప్టెన్ రిషబ్ పంత్ తనదైన శైలిలో బ్యాటింగ్‌తో జట్టును గెలిపించి, సొంత ప్రేక్షకుల మధ్య హైదరాబాద్‌ను ఓడించి లక్నోకు కీలకమైన విజయాన్ని అందించారు. 157 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నో సూపర్ జెయింట్స్, ఒక దశలో ఒత్తిడిలో పడినా కెప్టెన్ రిషబ్ పంత్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశారు. మైదానం నలుమూలలా షాట్లతో విరుచుకుపడిన పంత్, ఒత్తిడిని అధిగమించి జట్టును విజయతీరాలకు చేర్చారు. మరోవైపు, మార్కరమ్ కూడా అద్భుతమైన పోరాట పటిమను కనబరిచారు.

**సొంత గడ్డపై హైదరాబాద్‌కు నిరాశ...**

సొంత ప్రేక్షకుల మద్దతు ఉన్నప్పటికీ, సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈ మ్యాచ్‌లో విజయాన్ని అందుకోలేకపోయింది. క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డి తొలి ఇన్నింగ్స్‌లో జట్టును ఆదుకున్నా, లక్నో బ్యాటర్లను కట్టడి చేయడంలో హైదరాబాద్ బౌలర్లు విఫలమయ్యారు. ఈ విజయంతో లక్నో పాయింట్ల పట్టికలో తన స్థానాన్ని మరింత మెరుగుపరుచు



# 19వ ఓవర్.. అదంతా ధ్రువ్ జురెల్ ప్లాన్: రియాన్ పరాగ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 సీజన్‌లో కాస్త ఉత్కంఠభరితంగా సాగిన పోరుల్లో రాజస్థాన్ రాయల్స్-గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ ముందుంటుంది. 211 పరుగు లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్ 204/8 స్కోరు వద్దే ఆగిపోయింది. ఆఖరి రెండు ఓవర్లలో కేవలం 15 పరుగులు మాత్రమే చేయాల్సిన తరుణంలో గుజరాత్ తడబడటం గమనార్హం. ఇక ఆ రెండు ఓవర్లను వేసిన రాజస్థాన్ బౌలర్లపై ప్రశంసల వర్షం కురుస్తోంది. మరీ ముఖ్యంగా 19వ ఓవర్‌లో జోఫ్రా ఆర్చర్ కేవలం నాలుగు పరుగులే ఇచ్చాడు. అతడిని బౌలింగ్‌కు తీసుకురావడం వెనుక ధ్రువ్ జురెల్ ఉన్నాడని రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ వెల్లడించాడు. అలాగే చివరి ఓవర్‌ను దేశ్‌పాండేకు ఇవ్వడం కూడా రాజస్థాన్ తీసుకున్న కఠిన నిర్ణయం. నాంద్రీ బర్గర్, సందీప్ శర్మకు అప్పటికి ఇంకా ఒక్కో ఓవర్ మిగిలే ఉన్నాయి. అయినా దేశ్‌పాండేకు బంతి ఇచ్చిన కెప్టెన్ ఫలితం అనుకూలంగా రాబట్టాడు. ఆర్ఆర్‌ను ఆరు పరుగుల తేడాతో దేశ్ పాండే గెలిపించాడు."ఈ మ్యాచ్‌లో నేను చాలా అవకాశాలను తీసుకున్నా. ఏదైతే అది జరుగుతుందనే ఉద్దేశంతో ముందడుగు వేశా. మా కుర్రాళ్లు అద్భుతం చేశారు. అరిచి అరిచి నా గొంతు కూడా బొంగురుపోయింది. మా బౌలర్లు ప్రణాళికలను పక్కాగా అమలు చేసి చూపించారు. ఓ దశలో విపరీతమైన టెన్షన్ వచ్చేసింది. 19, 20వ ఓవర్లు వేసేందుకు మా దగ్గర ఆప్షన్లు ఉన్నాయి. 19వ ఓవర్‌ను జోఫ్రా ఆర్చర్‌కు ఇచ్చాం. దీనికి ధ్రువ్ జురెల్ కారణం. కేవలం 12 బంతుల్లో 15 పరుగులు మాత్రమే గుజరాత్‌కు అవసరం. ధ్రువ్ చెప్పడంతో నేనూ ఓ ఛాన్స్ తీసుకున్నా. జోఫ్రా చేతికి బంతినిచ్చాం. దూకుడుగానే ఉండాలని నిర్ణయించుకున్నాం. ఆఖరికి మాకు సానుకూలంగా ఫలితం వచ్చింది. ఇప్పుడు కానీ, అనుకున్నట్లు రాకపోతే.. కచ్చితంగా కాసేపు బాధపడేవాడిని. అయితే, మళ్లీ వచ్చే మ్యాచ్‌లోనూ ఇలాగే ప్రయత్నించేవాడినే.ధ్రువ్ జురెల్ అద్భుతంగా ఆడాడు. అతడి టాలెంట్‌కు తగ్గట్టుగా న్యాయం జరగలేదేమో అనిపిస్తుంటుంది. సాధారణంగా ఆరు లేదా ఏడో స్థానంలో వచ్చే ధ్రువ్ (75) వన్‌డౌన్‌లో ఆడాడు. అతడికి మూడో స్థానంలో బ్యాటింగ్ ఇవ్వాలని తొలుత నేను చెప్పా. ఇది కేవలం ఆరంభం మాత్రమే. ఇలాగే కొనసాగితే కచ్చితంగా 700కిపైగా పరుగులు చేయగలడు. మేం విజేతగా నిలవడం పెద్ద కష్టం కాదు. వరుసగా రెండు మ్యాచుల్లో గెలిచాం. సంబరాలు చేసుకుంటాం. మళ్లీ గువాహటి మ్యాచ్‌పై దృష్టిపెట్టి.. ముంబయిపై గెలిచేందుకు ప్రయత్నిస్తాం" అని రియాన్ పరాగ్ వెల్లడించాడు.

# తనకంటే ఐశ్వర్యారాయ్ గ్రేట్ అనేసిన అభిషేక్!

బాలీవుడ్ స్టార్ కపుల్ అభిషేక్ బచ్చన్ - ఐశ్వర్యరాయ్ వివాహ బంధం పై ఏదో వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూనే ఉంటుంది. ఈనేపథ్యంలో తాజాగా ఓ మీట్ లో అభిషేక్ బచ్చన్ వైవాహిక జీవితంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తమ ఇద్దరి మధ్య బంధం అనేది కేవలం భార్యాభర్తల సంబంధం మాత్రమే కాదని అదోక పరిపూర్ణమైన భాగస్వామ్యం అని అభిప్రాయపడ్డారు. -తన తల్లి జయా బచ్చన్ పెళ్లి సమయానికి తండ్రి అమితాబ్ కంటే పెద్ద స్టార్ అని గుర్తు చేసుకున్నారు. అందుకే ఇంట్లో పురుషుడే ఆధిపత్యం చలాయించాలనే ధోరణిలో తాను పెరగలేదని చెప్పారు. ఐశ్వర్యతో తన ప్రయాణం గురించి మాట్లాడుతూ, -కెరీర్ ప్రారంభం నుండే ఆమె తనకు మంచి స్నేహితురాలని, ఆ స్నేహమే తమ మధ్య గౌరవాన్ని, అవగాహనను పెంచిందన్నారు. ఇద్దరి మధ్య కెరీర్ పరంగా ఎప్పుడూ పోటీ లేదని అభిషేక్ వెల్లడించారు. తనకంటే ఐశ్వర్య ఎక్కువ సక్సెస్ సాధించినా తాను ఎప్పుడూ అసూయ పడలేదన్నారు. అది తమ మధ్య ఉన్న ఆరోగ్యకరమైన అవగాహనకు నిదర్శనమన్నారు. ఒకరి గెలుపును మరొకరు సెలబ్రేట్ చేసుకోవడమే తమ బంధంలోని గొప్పతనమని వివరించారు. ఈ విషయంలో తమ మధ్య ఎప్పుడూ చర్చలు కూడా జరగవని అదంతా చాలా సహజంగా సాగిపోతుందన్నారు. అయినా నా కంటే ఐశ్వర్యా రాయ్ గొప్పదనే చెబుతానన్నారు. వైవాహిక జీవితంలో పనులు పంచుకోవడం గురించి కూడా అభిషేక్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. -నేను ఆహారం తీసుకువస్తాను. నువ్వు ఇల్లు చూసుకో- అనే నిబంధనలు తమ మధ్య లేవన్నారు. ఏదైనా పనిని ఇద్దరం కలిసి ఆలోచించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఒకరినొకరు గౌరవించుకుంటూ ముందుకు సాగడమే తమ విజయ రహస్యంగా తెలిపారు. తన తండ్రి అమితాబ్ బచ్చన్ తనను లాంచ్ చేయలేదని, తన సొంత కష్టంతోనే ఈ స్థాయికి చేరానని, అదే ఆత్మవిశ్వాసం తన వ్యక్తిగత జీవితంలో కూడా ఉంటుందని పేర్కొన్నారు. దీంతో గత కొన్నాళ్లుగా వీరిద్దరూ విడిపోతున్నారంటూ వస్తోన్న పుకార్లకు అభిషేక్ మాటలు పరోక్షంగా చెక్ పెట్టినట్లు అయ్యింది. తమ వ్యక్తిగత జీవితాన్ని రహస్యంగా ఉంచడానికే ప్రాధాన్యత ఇస్తామని అవసరమైనప్పుడు మాత్రమే స్పందిస్తామని స్పష్టం చేశారు. ఐశ్వర్యరాయ్ - అభిషేక్ 2007లో వివాహం చేసుకోగా వీరికి ఆరాధ్య అనే కుమార్తె ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం అభిషేక్ బచ్చన్ తన తదుపరి చిత్రం -కింగ్- షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఇందులో ఆయన షారుక్ ఖాన్‌తో కలిసి నటిస్తున్నారు. అలాగే కొత్త ప్రాజెక్ట్ లు కొన్ని లాక్ చేసారు. అయితే వాటి వివరాలు మాత్రం గోప్యంగా ఉంచారు.







Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965